గత వారంరోజుల్లో విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 151 పేజీలు : 10+4 వెల : 6.50

కేంద్రం 27వ విడత ఎన్నికల బాండ్ల జారీ 5లో

వివేకా హత్యకేసు దర్యాప్తు: ముగిసిన 'సుప్రీం' గడువు 7లో


శుక్రవారం ఢిల్లీ మెట్రోలో విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రయాణించిన ప్రధాని మోడీ

## మెట్రోలో ప్రధాని మోడీ

### ఢిల్లీ వర్సిటీ శతాబ్ది వేడుకలకు రైల్లో ప్రయాణించి వెళ్లిన ప్రధాని

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మెట్రో రైలులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికులతో ముచ్చటించి సందడి చేశారు. ఢిల్లీ యూనివర్సిటీలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ప్రధాని మోడీ శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెళ్లేందుకు ప్రధాని ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఓ సామాన్యుడిలా ఆయన మిగిలిన ప్రయాణికులతోపాటు మెట్రో రైలులో కూర్చుని ప్రయాణించారు. విద్యార్థులు, తోటి ప్రయాణికులతో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ప్రధాని మోడీ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. బిజెపి కూడా మోడీ మెట్రో రైలులో ఉన్న ఫోటోలు, విడియోలను ≫2

# 'పోడు' కేసులు ఇక రద్దు

### ప్రగతి నివేదన సభలో సిఎం కెసిఆర్
### 47 వేల ఎకరాలకు పట్టాలు పంపిణీ
### పోడు భూములకూ రైతుబంధు



ఆసిఫాబాద్‌జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రగతి నివేదన సభలో సిఎం కెసిఆర్, అశేష జనసందోహం

● గిరిజన తాండాల్లో త్రీఫేజ్ విద్యుత్ ● సిఎం ప్రత్యేక నిధి నుంచి రెండు నియోజకవర్గాలకు 25 కోట్ల చొప్పున మంజూరు ● జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీకి 10 లక్షలు ● జిల్లాకు ఐటిఐ కళాశాల మంజూరు ● సాయిచంద్‌కు ఘన నివాళులు ● పలువురు బిఆర్‌ఎస్‌లో చేరిక

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణయే తమ ప్రభుత్వ లక్ష్యమని, దేశానికే తలమానికంగా తెలంగాణ రాష్ట్రమని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక సభలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని కొమరభీం చౌరస్తాలో ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి పార్టీ జిల్లా అధ్యక్షుడు ≫2


పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తున్న సిఎం కెసిఆర్



## ఈటలకు వై-ప్లస్ భద్రత

### ప్రభుత్వం ఆదేశాలు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్30:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి తన హత్యకు కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఆయన సతీమణి జమున ఆరోపణలు చేసిన నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈటల రాజేందర్‌కు వై-ప్లస్ భద్రత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం నుంచి ఈటలకు వై-ప్లస్ కేటగిరీ భద్రత ఉంటుంది. ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ముప్పు ఉన్నట్లు తెలంగాణ ప్రభుత్వం నిర్ధారించిన విషయం తెలిసిందే. హుజురాబాద్‌తో పాటు జిల్లాల పర్యటనల్లో అనుమానాస్పద కార్లు తిరుగుతున్నాయని ఈటల వెల్లడించారు. ఈటల మీడియాకు వెల్లడించిన వెంటనే మంత్రి కెటిఆర్ స్పందించారు. స్వయంగా చొరవ తీసుకొని డిజిపికి ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని ≫2

## నేడు గ్రూప్-4 పరీక్ష

### పకడ్బందీగా ఏర్పాట్లు

### ఉదయం పేపర్-1, మధ్యాహ్నం-2

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నేడు(శనివారం) గ్రూప్-4 పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షకు సంబంధించి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సీ) పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. గతంలో జరిగిన పేపర్ లీకేజీల కారణంగా ఈ నెలలో నిర్వహించిన గ్రూప్-1ప్రిలిమ్స్ మాదిరిగానే పటిష్ట ఏర్పాట్లను చేసినట్టు కమిషన్ ప్రకటించింది. పరీక్ష రాసే మహిళా అభ్యర్థులు తాళి తీయాల్సిన అవసరం లేదని.. క్షుణ్ణంగా తనిఖీలు చేసి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించనున్నట్లు టిఎస్‌పిఎస్‌సి ప్రకటించింది. అనవసరమైన ప్రచారాలను నమ్మవద్దని.. భారత సాంప్రదాయాలను అవమానించే పద్ధతులు అవలంభించాల్సిన అవసరం లేదని కమిషన్ స్పష్టం చేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-4 పరీక్షకు 2878 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 8106 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-4 పరీక్షను నిర్వహిస్తున్నారు. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 9.51 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40వేల గదుల్లో పరీక్షను నిర్వహిస్తున్నట్టు కమిషన్ పేర్కొంది. పరీక్ష పారదర్శకంగా.. సజావుగా జరగడం కోసంఇప్పటికే టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్, ≫2


ప్రమాదంలో దగ్ధమైన కంటైనర్లు

## ఘోర ప్రమాదంలో ఇద్దరు సజీవదహనం

### మెదక్ జిల్లా నార్సింగిలో దుర్ఘటన
### కంటైనర్‌ను ఢీకొన్న మరో కంటైనర్

2లో



## మణిపూర్ హింసలో బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ

### పునరావాస శిబిరాలలోని బాలల దురవస్థలను చూసి చలించిన కాంగ్రెస్ అగ్రనేత

5లో

రాష్ట్రంలో తిరిగి శాంతియుత పరిస్థితి రప్పించాలని గవర్నర్‌కు వినతి


శుక్రవారం మహబూబాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్ తదితరులు

## గిరిజనుల స్వప్నం సాకారం

### ప్రతి ఆదివాసి కుటుంబానికి తాగు నీరు
### వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన సిఎం కెసిఆర్ : మంత్రి కెటిఆర్

**మహబూబాబాద్, జులై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రారంభించిన పోడురైతులకు పట్టాల పంపిణీ ద్వారా ఆదివాసి గిరిజనుల చిరకాల స్వప్నం నేటితో నెరవేరిందని రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటగా తహశీల్దారు కార్యాలయం సమీపంలో మంత్రుల సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యానాయక్‌లతో కలసి పైలాన్ ప్రారంభించారు. అదేవిధంగా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, డబుల్‌బెడ్‌రూం గృహాలను ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ శశాంక అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొత్తం 67వేల ఎకరాల పోడుభూమికి ఏకకాలంలో పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం కృషిచేస్తుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అమలు చేయడం జరిగిందన్నారు. హైద్రాబాద్‌లో ప్రజలు త్రాగు శుద్ధిచేసిన నీరు ఆదిలాబాద్ నుండి మహబూబాబాద్ వరకు ప్రతి గిరిజన ఆదివాసి కుటుంబానికి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్నామన్నారు. హరితహారం పేరుతో 5.13లక్షల ఏకరాల అటవీ విస్తరణను పెంచి కొత్త అడవు లను ఏర్పాటుచేసి జంగల్ స్ఫూర్తినినింపామన్నారు. అదేవిధంగా పోడు భూము లకు పట్టాలు ఇచ్చి ఈసీజన్‌నుండే రైతుకు పెట్టుబడి సాయంకింద రూ.68 కోట్లతో రైతుబంధు కూడా అమలుచేసినఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుంద న్నారు. గత పాలకులు గిరిజన తండాలను పట్టించుకోకుండా ఓట్ల సమయంలో మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొనివారిని గాలికొదిలేశారన్నారు.తండాలను గ్రామపంచాయతీలుగా చేసి, వారిగ్రామంలో వారేపరిపాలించుకునే విధంగా సర్పంచ్‌లను, ఎంపిటిసిలను ఏర్పాటుచేసి, నిధులు వెచ్చించి గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నామని ఈ ఘనత దేశంమొత్తం మీద ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే సాధ్యమైందన్నారు.


శుక్రవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

## బిఆర్‌ఎస్ పతనం ఖమ్మం నుంచే ఆరంభం

### రేపటి 'తెలంగాణ జనగర్జన'లో పాల్గొననున్న రాహుల్ గాంధీ
### జిల్లాలో పదికి పది సీట్లు ఖాయం
### ఖమ్మంలో రేణుక, భట్టి రెండు కళ్లు, శీనన్న మూడోకన్ను
### పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

**ఖమ్మం, జులై 30, ప్రభాతవార్త :** తెలంగాణలో చంద్రశేఖర్‌రావు పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, ఖమ్మం నుంచే బిఆర్ఎస్ పతనం ప్రారంభం అవుతుందని టిపిసిసి చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సభకు ఆటంకాలు కల్పిస్తే తొక్కేస్తాం అని హెచ్చరించారు. భట్టి విక్రమార్క 1300 కిలోమీటర్ల యాత్రతో స్ఫూర్తి నింపారన్నారు. గతంలోనే ఖమ్మం ప్రజలు పది సీట్లకు ఒక్క సీటే బిఆర్ఎస్‌కు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడున్న ఒంటికన్నుశివరాసన్ కూడా గెలవడని, ఇంటికి పోవడం ఖాయమని ≫2

## వాణిజ్య పన్నుల్లో భారీ దోపిడీ

### తెలంగాణలో రూ.1,120 కోట్లు హాంఫట్
### ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పేరుతో స్వాహా
### రాష్ట్రంలో 3 వేల అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు
### దేశ వ్యాప్తంగా లక్షకు పైగా నకిలీలు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** వాణిజ్య పన్నుల శాఖలో అక్రమార్కులదే ఇష్టారాజ్యమైంది. నకిలీ రిజిస్ట్రేషన్ల ద్వారా దాదాపు 1,120 కోట్ల రూపాయల మేర ఇన్‌పుట్ పన్ను స్వాహా చేయడం కలకలాన్ని రేకెత్తిస్తోంది. నకిలీరిజిస్ట్రేషన్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జీఎస్టీకిసంబంధించిన సొమ్మును కొందరు స్వాహాచేశారు. ఒక్కతెలంగాణలో వాణిజ్య పన్నుల శాఖలో దాదాపు 3 వేల అనుమానాస్పద నకిలీ రిజిస్ట్రేషన్లు ఉన్నట్లు ఆ శాఖ అధికారవర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. వీటిని పరిశీలిస్తుండగా ఇప్పటి వరకూ 700 నకిలీ రిజిస్ట్రేషన్లు ఉన్నట్లు తేల్చాయి. ఫేక్ జీఎస్టీ రిజిస్ట్రేషన్ల ద్వారా రిటర్న్‌లు వేసి ఐటీసీ తీసుకోవడం లాంటివి ఇందులో ఉన్నట్లు నిర్ధారణకు వచ్చాయి.

ఇదే సమయంలో దేశ వ్యాప్తంగా దాదాపు లక్ష వరకూ అనుమానాదాస్పద నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్లు ఉన్నట్లు ప్రాధమికంగా ఒక నిర్ణయానికి వచ్చాయి. తద్వారా వేల కోట్ల రూపాయల మేర ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాన్ని పక్కదారి ≫2



## కిషన్ రెడ్డికి అరుదైన ఆహ్వానం

### ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ హైలెవెల్ పొలిటికల్ ఫోరం వేదికగా ప్రసంగించనున్న కేంద్రమంత్రి
### జి 20 దేశాల టూరిజం గ్రూప్ చైర్ హోదాలో హాజరు

**హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త:** కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అరుదైన ఆహ్వానం అందింది. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వేదికగా జరగనున్న అంతర్జాతీయ సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానవక్తగా ప్రసంగించే అవకాశం కిషన్‌రెడ్డికి లభించింది. ఇప్పటి వరకు ఈ అవకాశం లభించిన తొలి భారత పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి కావడం గమనార్హం. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ (యున్‌డబ్ల్యుటిఒ) ఆధ్వర్యంలో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం వేదికగా జరగనున్న ప్రపంచ హైలెవల్ పొలిటికల్ ఫోరం (హెచ్‌ఎల్‌పిఎఫ్) సమావేశాల్లో కిషన్‌రెడ్డి ప్రపంచంలోని వివిధ దేశాల ప్రజా ప్రతినిధులు, అంతర్జాతీయ ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతదేశం జి 20 సమావేశాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో కేంద్ర పర్యాటక మంత్రిగా, జి 20 దేశాల టూరిజం చైర్ హోదాలతో కిషన్‌రెడ్డి ఈ అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గొనున్నారు. ఇటీవలే గోవాలో జరిగిన జి 20 దేశాల పర్యాటక మంత్రులు, తొమ్మిది ప్రత్యేక ఆహ్వానిత దేశాల మంత్రుల సమావేశాలు విజయవంతంగా జరగడం, ఈ సందర్భంగా భారతదేశ చేసిన ప్రతిపాదనలను సభ్యదేశాల ఆతిథ్య దేశాల మంత్రులు, ఏకగ్రీవంగా ఆమోదించిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో పర్యాటక రంగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేసుకోవడం, అత్యవసర కార్యాచరణ కోసం ప్రపంచ దేశాలను, వివిధ భాగస్వామ్య పక్షాలను ఏకం చేయాల్సిన ఆవశ్యకత ఇతీ వృత్తంతో జూలై 13,14 తేదీలలో ఈ సమావేశాలు జరగనున్నాయి. వివిధ దేశాల ఆర్థికాభివృద్ధిలో పర్యాటక రంగం కీలక పాత్ర పోషిస్తుంది. కరోనా కారణంగా అత్యంత నష్టపోయిన రంగాల్లో ఈ పర్యాటక రంగం ఒకటి. ఈ నేపథ్యంలో పర్యాటక రంగ సామర్థ్యాన్ని గుర్తిస్తూ వివిధ దేశాల నాయకులను, పారిశ్రామిక వేత్తలు, ≫2



శుక్రవారం ఉద్యమగాయకుడు సాయిచంద్‌కు నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్

# 'పోడు' కేసులు ఇక రద్దు

>> కోనేరు కోనప్పను కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం చిల్డ్రన్స్ పార్కులో ఏర్పాటు చేసిన కొమ్రాక భీమ్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలో 25 కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించి ఎస్.పి.సురేష్ కుమార్‌ను చాంబర్‌లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సిఎంఒ కార్యదర్శి స్మితా సబర్వాల్, డి.జి.పి అంజన్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన నూతన కలెక్టరేట్ భవనంలో నిర్వహించిన సర్వమత పూజలు, ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలెక్టర్ చాంబర్‌లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాల విభజనతో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేసుకొని ఎంతో అభివృద్ధి సాధించామని అనేక సంస్కరణలతో ప్రజా సంక్షేమంలో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలన్ని సమీకృత కలెక్టరేట్ భవనం ద్వారా ఒకే చోట అందిస్తున్నామని, 52.2 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లాలో నిర్మించుకున్న సమీకృత కలెక్టరేట్‌ను రాష్ట్రంలో 22వ సమీకృత కలెక్టరేట్ భవనంగా ప్రారంభించుకున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను జిల్లాలోని ప్రతి లబ్దిదారుడికి అందించడంలో అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు చేసిన కృషి అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా చేపట్టిన సకల జనుల సమ్మెలో అప్పటి ప్రభుత్వ బెదిరింపులను పట్టించుకోకుండా ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకోవడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అనంతరం ప్రగతి నివేదన సభలో సిఎం కెసిఆర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు మనకు కొత్త జిల్లాలు ఏర్పాడ్డయని దీనిలో భాగంగానే కొమురం భీం జిల్లా ఏర్పాటు జరిగిందని పరిపాలన సౌలభ్యం కోసమే కొత్త జిల్లాల ఏర్పాటు జరిగిందని గుర్తు చేశారు.

ప్రస్తుతం జిల్లాలోని మారుమూల గ్రామలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు జరిగిందని, ఇంటింటికి తాగునీరు అందడంతో పాటు వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించిందని తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు కొనసాగుతూన్నయని, కాగజ్‌నగర్ పట్టణంలో ఐటిఐ కళాశాలను, సిర్పూర్ నియోజకవర్గంలో నాగమ్మ చెరువును అభివృద్ధి చేసి ఆ ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని, కౌటాల నుంచి వార్ధా వంతెన నిర్మాణంకు 75 కోట్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధినుంచి జిల్లాలోని రెండు నియోజకవర్గాల అభివృద్ధికి 25 కోట్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 335 గ్రామపంచాయతీల వృద్ధికి 10 లక్షల చొప్పున ప్రత్యేక నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడిన గడ్డపైనే గిరిజనులకు 47 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు పొందిన గిరిజనులకు రైతుబంధును అందించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా గిరిజన తండాల్లో వ్యవసాయ అభివృద్ధి కోసం వారి పోలాల్లో త్రీఫెస్ కరెంటును అందించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో పోడు భూముల పై ఉన్న కేసులను ఎత్తివేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ధరణిని తొలగించాలంటూ ఆందోళన చేస్తున్నారని, ఒకవేళ ధరణిని తొలగిస్తే మళ్లీ గతంలో ఉన్న సమస్యలు తలెత్తుతాయని, అధికారులకు లంచాలు ఇవ్వాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సమస్యను అధిగమించి ఇస్తున్నట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రైతులు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నామని, రైతు బంధు రైతుల ఖాతాలో పడితే టీం అని మెసేజ్ వస్తుందన్నారు. వచ్చిన డబ్బులతో రైతులు యూరియా, విత్తనాలను కొనుగోలు చూసు కుంటున్నాం ‌న్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని కోరుతూన్నట్లు వెల్లడించారు. వరద నది వద్ద ఉన్న బ్యారేజ్ కింద ఉన్న 85 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అంతకు ముందు ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు సాయి చంద్ పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన పలువురు నాయకులకు కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, ఇంద్రకరణ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, జెడ్పీ చైర్మన్ కోవలక్ష్మీ, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు కోనేరు కోనప్ప, జోగు రామన్న, రేఖ శ్యామ్ నాయక్, చిన్నయ్య, దివాకర్ రావు, రాథోడ్ బాబు రావు, విట్టల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు పురాణం సతీష్, లక్ష్మణ రావు, భీమ్ మనవడు సోనే రావు, మాజీ ఎంపీ నాగేష్, జిల్లాలోని జెట్పిటీసిలు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గుజరాత్‌లో భారీ వర్షాల కారణంగా జునాగఢ్ ప్రాంతం వరద ముంపునకు గురైన దృశ్యం

# మెట్రోలో ప్రధాని మోడీ

>> సోషల్ మీడియాలో పోస్టు చేసింది. దీంతో ఆ ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా 1922లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ చట్టం ప్రకారం ఢిల్లీ యూనివర్సిటీని స్థాపించారు. దీన్ని యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్‌గా గుర్తించింది. 2022 నాటికి ఈ విశ్వవిద్యాలయానికి వందేళ్లు పూర్తవడంతో గత యేడాది మే 1వ తేదీన శతాబ్దిఉత్సవాలను ప్రారంభించారు. యేడాది పాటుజరిగిన ఈ వేడుకలు శుక్రవారంతో ముగిసాయి. ఈ ముగింపు ఉత్సవాలకు ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాగా మోడీ తనట్విట్టర్ ప్రొఫైల్‌లో తన ప్రయాణ ఫోటోలను కూడా పంచుకున్నారు. యువత తన తోటి ప్రయాణికులుగా ఉన్నందుకు తన ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈవెంట్‌లో సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ అనుభవం గురించి చెప్పాడు. డీయూలో జరిగిన కార్యక్ర మంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, మెట్రోలో ప్రయాణించిన అనుభవాన్ని పంచుకున్నారు.

'మీరు సహోద్యోగులతో కలిసి ప్రయాణిస్తున్నప్పుడు క్యాంపస్‌కి రావడం మరింత ఆనందంగా ఉంటుంది. ఇద్దరు స్నేహితులు కలిసి సూర్యుని కిందఉన్న ప్రతిదాని గురించి, ఇజ్రాయెల్ నుంచి చంద్రుని వరకు కబుర్లు చెప్పుకుంటున్నారు. కౌన్సి ఫిల్మ్ దేఖీ? (మీరు ఏ సినిమా చూశారు) ఒటిటి పర్ వో సిరీస్ అచీ హై? (ఇది ఒటిటిలో చూడదగ్గ సిరీస్) వో వాలీ రీల్ దేఖీ యా నహీ దేఖీ? '(ఇన్‌స్టాగ్రామ్ రీల్ ట్రెండ్‌ని మీరు చూశారా) కాబట్టి ఈ రోజు నేను నా యువ స్నేహితులతో చాట్ చేయడానికి ఢిల్లీ మెట్రోను ఆశ్రయించాను' అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

# భారీ దోపిడీ

>> పట్టించినట్లు అంచనా వేస్తున్నాయి. మరోపక్క ఈ నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్ల వ్యవహారంపై కేంద్ర వాణిజ్య పన్నుల మంత్రిత్వ శాఖ సీరియస్‌గా తీసుకుంది. నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్లతో వేల కోట్ల రూపాయలను మళ్లించిన అక్రమార్కుల భరతం పట్టేందుకు ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని కేంద్ర ప్రభుత్వం ఇటీవల నియమించింది. అంతేకాకుండా రాష్ట్రాల్లో కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ అధికారులను స్వమన్వయం చేసేందుకు రెండు ప్రభుత్వాలు చెరో డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించాయి. ఈ నోడల్ అధికారులు నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేన్లను గుర్తించడం, ఇదే సమయంలో అందుకు బాధ్యులైన సంస్థలపై చర్యలు తీసుకునే దిశగా కసరత్తు చేస్తున్నారు. నకిలీల నిగ్గు తేల్చి అందుకు బాధ్యుల నుండి స్వాహా చేసిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ మొత్తాన్ని వసూలు చేయడానికి అవసరమైన కార్యాచరణను అమలుచేస్తున్నారు.

ఈసందర్భంలో కొన్ని సంస్థలు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉండటంతో అందుకు వీలు లేకుండా న్యాయ సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలియవచ్చింది. దేశ వ్యాప్తంగా నకిలీ రిజిస్ట్రేషన్ల ద్వారా వేలకోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడిన సంస్థలు, వ్యక్తులపై క్రిమినల్‌చర్యలు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# దోస్త్ రెండో విడతలో 49,267 సీట్ల కేటాయింపు

## 14 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

## నేటి నుంచి 14 వరకు ఫేజ్-3 రిజిస్ట్రేషన్లు

## ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 రెండో విడతలో 49,267 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేపట్టారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 14 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్-2023లో మూడో విడతలో రూ. 400తో నేటి (శనివారం) నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియను తిరిగి ప్రారంభించనున్నారు. 14 వరకు అవకాశం కల్పించారు.

దోస్త్ రెండో విడత సీట్ల కేటాయింపును శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ మహమూద్ కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, దోస్త్ అధికారులు విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెండో విడతలో 53,184 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 49,267 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 3917 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు.

మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 35,195 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 14,072 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. రెండో విడతలో 35,112 మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్టు తెలిపారు. రెండోవిడతలో సీట్ల కేటాయింపులో సీటు పొందిన వారు రూ. 500 ..రూ.1000 ఫీజు చెల్లించి ఈ నెల 14లోగాసీటు రిజర్వుచేసుకోవాల్సి ఉంటుంది. మూడో విడతలో రిజిస్ట్రేషన్లు నేటి(శనివారం) నుంచి 14 వరకు కొనసాగనున్నాయి.

దరఖాస్తు చేసుకున్నవారు జులై 1 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వరికి ఈ నెల 20 సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు జులై 21 నుంచి 24 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఫేజ్-1, 2, 3 లలో సీట్లు పొందిన విద్యార్థులందరూ కూడా 21 నుంచి 24 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. కాలేజీల్లో చేరకపోతే సీటు రద్దు అవుతుందని స్పష్టం చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:30/06/23

| DAY - SINGAM SERIES Dr No:193 | DAY - KUIL SERIES Dr No:193 |
|---|---|
| 1st Prize Rs.100000/- 825824 | 1st Prize Rs.100000/- 615556 |
| 2nd Prize Rs.7000/- 35275 | 2nd Prize Rs.7000/- 69861 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21961 23768 28531 42456 45575 | 06817 07643 10879 33823 40061 |
| 47606 56621 73700 87023 98767 | 45025 49049 61909 65029 72228 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1237 2867 4897 6848 7125 7350 8173 | 0826 1157 1435 3944 4671 8533 8597 |
| 8395 9492 9673 | 8609 8614 9253 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0118 0795 0961 4309 7503 7515 7825 | 0546 1287 2008 2613 4798 5679 6244 |
| 8493 9503 9805 | 7817 9328 9615 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0160 1518 2880 5004 6148 7246 8835 | 0160 1565 3057 4767 6210 8207 9116 |
| 0307 1620 3229 5037 6179 7286 9018 | 0168 1734 3142 4809 6257 8211 9133 |
| 0383 1637 3268 5083 6434 7303 9086 | 0180 1761 3771 4969 6264 8224 9151 |
| 0444 1645 3272 5115 6533 7516 9253 | 0401 1835 3864 5086 6269 8238 9176 |
| 0445 1700 3324 5188 6576 7705 9298 | 0448 1921 3979 5111 6345 8271 9390 |
| 0450 1851 3330 5254 6735 7839 9572 | 0553 1958 4101 5167 6666 8493 9497 |
| 0466 2073 3472 5457 6811 7902 9666 | 0555 2132 4241 5205 6803 8494 9571 |
| 0482 2224 3739 5513 6957 7984 9712 | 0674 2163 4321 5227 6892 8598 9632 |
| 0531 2325 3836 5529 7044 8068 9749 | 0842 2231 4337 5242 7309 8628 9670 |
| 0553 2413 4181 5739 7139 8221 9946 | 0965 2241 4418 5765 7515 8662 9965 |
| 0582 2695 4353 5963 7147 8224 | 1220 2344 4456 5939 7918 8668 |
| 0820 2762 4529 6039 7213 8322 | 1231 2478 4486 5950 8029 8710 |
| 1195 2812 4694 6100 7228 8365 | 1280 2945 4515 5963 8073 8716 |
| 1213 2813 4767 6128 7233 8697 | 1408 2978 4711 5995 8138 8780 |
| 1388 2820 4868 6137 7240 8806 | 1474 2998 4737 6109 8198 9040 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:30/06/23

| DAY - ROSA SERIES Dr No:193 | DAY - DEAR SERIES Dr No:193 |
|---|---|
| 1st Prize Rs.100000/- 248749 | 1st Prize Rs.100000/- 172936 |
| 2nd Prize Rs.7000/- 77585 | 2nd Prize Rs.7000/- 88329 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03181 08070 09993 12220 18070 | 02737 43530 46832 60988 74138 |
| 51529 61197 73334 95022 98765 | 86616 89618 91622 92559 96927 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0295 0737 2318 2644 3266 4753 7336 | 1118 1617 1808 3184 3456 3890 4499 |
| 7996 9440 9567 | 5340 6782 7458 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0658 1788 3647 5840 5858 5971 5993 | 0159 0177 0837 2200 2756 3299 4078 |
| 7355 7520 8058 | 6143 6551 8580 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1251 3131 4310 5883 7134 8743 | 0151 0744 2567 4348 5652 7131 8555 |
| 0230 1273 3259 4326 5910 7149 8784 | 0182 0842 2597 4363 5793 7208 8640 |
| 0236 1278 3477 4594 6006 7274 8787 | 0185 0983 2680 4482 5917 7212 8813 |
| 0354 1373 3493 4615 6100 7326 8801 | 0205 1030 2681 4708 5946 7302 8847 |
| 0465 1392 3566 4772 6202 7707 8834 | 0228 1049 2810 4754 5980 7336 9029 |
| 0625 1551 3813 4996 6207 7711 9192 | 0249 1116 3002 4790 6035 7473 9398 |
| 0713 1651 3835 5260 6252 7744 9331 | 0274 1157 3311 4921 6041 7709 9697 |
| 0771 1892 3919 5375 6330 7891 9602 | 0284 1393 3420 5077 6074 7751 9876 |
| 0838 2388 3987 5426 6496 7898 9700 | 0348 1422 3533 5152 6234 7995 9894 |
| 0876 2481 4104 5474 6530 7946 9909 | 0366 1438 3668 5353 6268 8001 9918 |
| 0991 2664 4118 5560 6803 8047 | 0437 1994 3709 5409 6528 8181 |
| 1031 2859 4201 5574 6894 8523 | 0440 2045 3714 5503 6692 8288 |
| 1186 2863 4214 5594 6967 8572 | 0459 2176 3878 5522 6705 8336 |
| 1212 2868 4247 5653 7106 8684 | 0556 2242 4308 5560 6889 8394 |
| 1232 2877 4260 5776 7126 8738 | 0589 2377 4335 5616 7096 8400 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:30/06/23

| DAY - THANGAM SERIES Dr No:193 | DAY - VAIRAM SERIES Dr No:52 |
|---|---|
| 1st Prize Rs.100000/- 591867 | 1st Prize Rs.50000/- 457132 |
| 2nd Prize Rs.7000/- 87270 | 2nd Prize Rs.7000/- 60006 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18741 27312 36916 40084 41516 | 05522 16954 41808 43278 43921 |
| 58825 63794 83242 87783 92192 | 46062 67261 72432 78418 87272 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0594 1256 1295 2921 4784 6185 6394 | 0375 1620 1925 2466 3736 4206 6236 |
| 6686 7549 8859 | 6423 6533 8730 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0039 3398 3678 6490 6754 6900 7705 | 0854 1432 2673 3382 3535 4349 5542 |
| 7989 8120 9079 | 6119 6742 8542 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0327 1694 3462 4971 6160 7710 9234 | 0047 1606 2618 4158 5547 7851 8918 |
| 0515 1707 3537 5028 6403 7809 9257 | 0141 1659 2619 4204 5808 8144 9155 |
| 0572 1855 3605 5178 6456 7814 9347 | 0718 1687 2731 4631 5896 8258 9232 |
| 0588 2122 3703 5256 6513 7973 9396 | 0950 1695 2887 4672 6028 8310 9350 |
| 0639 2241 3763 5402 6592 8100 9424 | 1001 1898 2939 4701 6263 8327 9536 |
| 0692 2413 3947 5570 6629 8157 9713 | 1069 1904 2992 4721 6395 8412 9684 |
| 0822 2495 3982 5629 6832 8221 9741 | 1111 2068 3027 4774 6416 8421 9699 |
| 0979 2632 4192 5772 6892 8240 9798 | 1141 2123 3071 4791 6587 8459 9855 |
| 1292 2641 4310 5896 6928 8246 9824 | 1152 2161 3460 4838 6701 8478 9862 |
| 1370 2649 4336 5901 6950 8298 9908 | 1286 2198 3568 4859 6720 8479 9960 |
| 1568 2992 4731 5917 7266 8301 | 1298 2314 3723 4934 6882 8526 |
| 1621 3026 4734 5918 7301 8595 | 1319 2356 3855 5075 7003 8574 |
| 1637 3039 4751 5988 7321 8676 | 1363 2383 3985 5159 7051 8604 |
| 1638 3196 4787 6108 7389 8800 | 1430 2442 4090 5380 7478 8799 |
| 1673 3391 4935 6149 7515 8921 | 1477 2487 4111 5415 7840 8878 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:30/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:193 | DAY - MANI SERIES Dr No:52 |
|---|---|
| 1st Prize Rs.50000/- 189107 | 1st Prize Rs.50000/- 588558 |
| 2nd Prize Rs.7000/- 95803 | 2nd Prize Rs.7000/- 19465 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08994 20432 29696 39914 49711 | 12070 13094 20095 56084 68608 |
| 55566 60497 66148 77953 98615 | 77852 78528 90067 92902 94559 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1179 2070 2807 4546 4563 5217 5220 | 0045 1693 3638 3961 3966 4521 4998 |
| 5619 7439 9581 | 5905 6246 9372 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2277 2369 2831 2952 3612 5017 6481 | 3259 4015 4154 5078 5202 6601 7048 |
| 7915 9293 9986 | 7416 8922 9742 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 1011 3313 5041 6283 7701 9335 | 0026 1394 2973 4927 6310 7301 8871 |
| 0068 1234 3426 5140 6321 7742 9342 | 0041 1423 3083 5175 6414 7329 9164 |
| 0083 1269 3496 5181 6432 7762 9412 | 0088 1608 3203 5330 6445 7377 9183 |
| 0231 1617 3499 5232 6810 7778 9444 | 0445 1655 3297 5443 6448 7579 9335 |
| 0275 1839 3525 5245 6996 8055 9456 | 0556 1934 3362 5449 6534 7652 9474 |
| 0371 1920 3583 5284 7073 8161 9494 | 0558 2120 3729 5463 6544 7750 9546 |
| 0457 2113 3714 5389 7108 8190 9576 | 0644 2175 4052 5519 6600 7817 9594 |
| 0579 2227 4124 5473 7113 8269 9608 | 0646 2204 4106 5688 6758 8007 9785 |
| 0655 2476 4212 5542 7157 8555 9670 | 0768 2212 4129 5781 6763 8178 9807 |
| 0712 2494 4313 5738 7314 8709 9998 | 0837 2474 4341 5807 6785 8239 9850 |
| 0799 2740 4389 5907 7325 8732 | 1106 2625 4471 5956 6907 8304 |
| 0872 2741 4711 5917 7408 8879 | 1117 2634 4609 5981 7071 8386 |
| 0877 2830 4758 6035 7482 8956 | 1148 2909 4683 6048 7102 8440 |
| 0887 3065 4922 6114 7668 9194 | 1234 2929 4874 6167 7178 8521 |
| 0976 3186 5021 6281 7685 9245 | 1340 2964 4880 6227 7185 8662 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:30/06/23

| DAY - KUMARAN SERIES Dr No:193 | DAY - VISHNU SERIES Dr No:193 |
|---|---|
| 1st Prize Rs.50000/- 472802 | 1st Prize Rs.50000/- 743603 |
| 2nd Prize Rs.7000/- 63610 | 2nd Prize Rs.7000/- 52397 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01687 38066 42300 60678 62196 | 00464 09092 11690 29837 37695 |
| 64282 69605 81831 84980 95280 | 54513 63363 74104 75796 83711 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0308 1505 2959 3653 4417 4962 5415 | 0609 1137 1273 3174 5420 6623 7597 |
| 5903 8686 8789 | 8625 8986 9152 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1359 3639 3975 4879 5093 5292 6272 | 0374 0424 1453 4048 4531 6081 6538 |
| 8175 9230 9687 | 6724 7024 8683 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1843 3191 5317 7138 7743 8886 | 0206 1941 2958 5088 6588 8102 9178 |
| 0083 1970 3235 5353 7170 7807 9011 | 0287 2142 3020 5098 6650 8139 9386 |
| 0258 2045 3293 5398 7238 7812 9084 | 0333 2267 3453 5230 6897 8156 9455 |
| 0557 2078 3306 5426 7248 7838 9115 | 0422 2367 3477 5239 7044 8203 9589 |
| 0661 2202 3435 5475 7295 7958 9194 | 0534 2381 3487 5429 7164 8244 9660 |
| 0905 2302 3645 5564 7320 8012 9284 | 0633 2420 3511 5563 7172 8283 9736 |
| 0969 2345 3657 5859 7323 8025 9364 | 0652 2459 3678 5568 7209 8360 9777 |
| 0984 2600 3824 5951 7340 8028 9609 | 0696 2515 3982 5570 7248 8429 9842 |
| 1232 2671 3874 6032 7383 8141 9834 | 0880 2525 4012 5753 7383 8461 9851 |
| 1260 2855 4107 6160 7477 8188 9978 | 0907 2536 4450 5912 7473 8559 9966 |
| 1317 2862 4170 6350 7490 8405 | 1020 2552 4501 5914 7523 8591 |
| 1350 2934 4493 6398 7538 8546 | 1052 2633 4505 6158 7627 8874 |
| 1409 2935 4628 6559 7550 8547 | 1286 2682 4693 6411 7646 8945 |
| 1669 2946 4683 6594 7604 8573 | 1519 2720 4762 6493 7770 9144 |
| 1761 3080 4836 6709 7721 8754 | 1549 2778 5035 6509 7985 9154 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:30/06/23

| SWARNALAXMI SERIES Dr No:193 | DAY - LION SERIES Dr No:52 |
|---|---|
| 1st Prize Rs.50000/- 449986 | 1st Prize Rs.50000/- 859991 |
| 2nd Prize Rs.7000/- 84413 | 2nd Prize Rs.7000/- 26105 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16710 27351 38236 49440 51506 | 15492 26723 37470 48354 48726 |
| 62339 62958 73557 84994 95462 | 59496 61445 72561 83295 94571 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0039 0815 4390 4419 4942 7655 7973 | 0261 1513 3518 4312 5697 5962 6072 |
| 8635 8639 8697 | 6699 7269 9613 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0140 1602 2977 3538 6016 6614 7228 | 2389 3704 4097 4953 5198 6880 7380 |
| 7299 8895 9138 | 7412 8386 8443 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 2098 3455 4779 6252 7822 9045 | 0011 1429 2951 4434 5155 6779 8652 |
| 0070 2263 3458 4880 6307 7893 9108 | 0035 1702 2969 4545 5289 6951 8800 |
| 0146 2431 3519 5081 6321 7949 9168 | 0057 1715 3102 4547 5410 7194 8868 |
| 0262 2503 3585 5097 6330 7976 9335 | 0070 1812 3385 4641 5534 7468 8918 |
| 0505 2571 3938 5235 6368 8141 9449 | 0092 1853 3507 4648 5682 7502 9186 |
| 0941 2597 3960 5244 6587 8440 9590 | 0213 1899 3523 4762 5722 7626 9251 |
| 1098 2679 4036 5303 6623 8523 9718 | 0230 1992 3586 4781 5729 7770 9301 |
| 1342 2734 4066 5414 6628 8705 9747 | 0300 2070 3607 4817 5738 7817 9409 |
| 1423 2944 4235 5447 6858 8715 9763 | 0522 2108 3794 4835 5948 7896 9858 |
| 1524 2951 4297 5515 6975 8761 9922 | 0735 2201 3827 4854 6001 8152 9918 |
| 1576 3151 4422 5627 7169 8807 | 0755 2295 3869 4866 6259 8209 |
| 1578 3237 4427 5683 7370 8894 | 0803 2395 3909 4912 6283 8234 |
| 1821 3332 4544 5785 7499 8941 | 0882 2413 4240 4943 6456 8333 |
| 1958 3358 4641 5866 7502 8952 | 1119 2845 4393 5100 6614 8344 |
| 1978 3398 4746 5942 7808 8968 | 1391 2913 4431 5104 6724 8492 |

# అరుదైన ఆహ్వానం

>> వ్యాపారవర్గాలను ఒకే తాటిపైకి తీసుకొస్తూ, పర్యాటక వేత్తలు, వ్యాపారవర్గాలను ఒకే తాటిపైకి తీసుకోస్తూ, పర్యాటక రంగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే లక్ష్యంతో అవసరమైన అన్ని ప్రయత్నాలు చేసేందుకు ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఈ కార్యక్రమాన్ని అంత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది.

పర్యాటకం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల మధ్య అనుసంధానత కోసం ఈ కార్యక్రమం చాలా అత్యంవసరమైనది. విధానపర నిర్ణయాలను అమలులోకి తీసుకోస్తూ, ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన ఫలితాలను తీసుకొచ్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక కోసం ఈ వేదిక కృషి చేస్తుంది. జి 20 సమావేశాలకు ఇండియన్ ప్రెసిడెన్సీ ద్వారా అందిన అత్యున్నత స్థాయి మార్గదర్శనం, ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలతో పాటు క్షేత్రస్థాయి వాస్తవాలకు అనుగుణంగా విధానపరమైన నిర్ణయాలను డేటా రూపంలో తీసుకొస్తూ, పర్యాటక రంగ అభివృద్ధికి ఈ సమావేశం ఓ వేదిక కానుంది. దీంతో పాటుగా ప్రజల శ్రేయస్సు, భూ మండలంపై పర్యాటక రంగం ప్రభావాన్ని కూడా ట్రాక్ చేయాల్సి కీలక తరుణంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది.

అత్యంత ప్రాధాన్యతతో కూడి అంతర్జాతీయ వేదికలో ప్రధాన వక్తగా భారత పర్యాటక మంత్రి హోదాలో కిషన్‌రెడ్డి అవకాశం రావడం సంతోషకరం అన్నారు.

# నేడు గ్రూప్-4 పరీక్ష

>> కార్యదర్శి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, డిజిపితో సమావేశాలు నిర్వహించారు. గ్రూప్-4 పరీక్షను ఓఎంఆర్ విధానంలో అబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు పేపర్-1ను, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2 పరీక్షను మొత్తం రెండు సెషన్‌లలో గ్రూప్-4 పరీక్షను నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటించింది. ఓఎంఆర్‌లో డబుల్ బబ్లింగ్ చేయకుండా అభ్యర్థులకు కమిషన్ ఎస్ఎంఎస్‌లను పంపించి అలర్ట్ చేసింది. అభ్యర్థులు చేస్తున్న బబ్లింగ్ లోపాలను చూపుతూ వివరాలను కమిషన్ తమ వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రత్యేకంగా ఐడెంటిఫికేషన్ అధికారిని కమిషన్ నియమించింది. ఆ అధికారి పర్యవేక్షణలో అభ్యర్థి పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశించే ముందు హాల్‌టికెట్, అందులోని పేరు, ఇతర వివరాలు, ఫోటో గుర్తింపుకార్డును పరిశీలించిన తరువాతనే అనుమతిస్తారు. పోలీసులు అభ్యర్థులను తనిఖీ చేస్తున్న సమయంలో తాము ధరించిన బెల్ట్‌ను తీయాల్సి ఉంటుందని.. తరువాత పెట్టుకోవాలని తెలిపింది.

# ఖమ్మం నుంచే ఆరంభం

>> జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనపై రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. జులై 2న ఖమ్మంలో జరుగనున్న రాహుల్ గాంధీ పాల్గొననున్న జనగర్జన సభ ఏర్పాట్లును పరిశీలించిన అనంతరం సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు అధికార పార్టీ ఆటంకాలు కలిగించడంపై విమర్శలు గుప్పించారు. 15వందల ఆర్టీసీ బస్సులు కోసం రూ.2కోట్లు చెల్లించి తీసుకుంటామంటే ముందు సరే అన్న అధికారులు తర్వాత ప్రభుత్వ పెద్దల ఆదేశాలమేరకు ప్రధానంగా రవాణా శాఖ మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్‌కుమార్ ఇవ్వొద్దన్నారని అధికారులు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఇదేనా ఆర్టీసీకి లాభం చేసే పద్దతి అన్నారు. తాము ఉచితంగా బస్సులు తీసుకోవడం లేదని, నష్టాల్లో ఉన్న సంస్థను ఆదుకుందామని, సిబ్బందికి మేలు చేద్దామని అనుకుంటే వారు నిరాకరించడం విడ్డూరంగా ఉందన్నారు.

**జిల్లాకు పొంగులేటి మూడో కన్ను**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో ఒక కన్ను రేణుకా చౌదరి అయితే మరో కన్ను సిఎల్పీ నేత భట్టి అని మూడో కన్ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడో కన్ను పవర్ ఎలా ఉంటుందో తెలుసుగా అని చమత్కరించారు. జిల్లాలో ఎలాంటి విభేదాలూ లేకుండా అందరూ ఒక్కటై పని చేయాలని అందుకు ఎఐసిసి కూడా పరిశీలకులను పంపుతుందన్నారు. సభ నిర్వహణ కోసం పొంగులేటి తోడుగా ఇక్కడ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు కాకుండా ఎఐసిసి బృందం ఒకటి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి పరిశీలకులు రోహిత్ చౌదరి, రాష్ట్ర నాయకులు మధు యాష్కి, వి హనుమంతురావు, సితక్క, బలరాం నాయక్, పొదెం వీరయ్య, మహేష్ కుమార్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘోర ప్రమాదంలో ఇద్దరు సజీవదహనం

**రామాయంపేట మున్సిపాలిటీ (నార్సింగి), జూన్ 30, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రం సమీపంలోని కాస్లాపూర్ 44వ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెంగుళూరునుండి నాగ్‌పూర్ వెళ్తున్న టైర్ల కంటైనర్ పంచర్ కావడంతో కాస్లాపూర్ వద్ద ఆపగా, అదే క్రమంలో వెనుక నుండి అతివేగంగా వస్తున్న మరో కంటైనర్ లారీ ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొట్టింది. దీంతో క్షణాల్లో భారీగా మంటలు చెలరేగాయి. విషయాన్ని తెలుసుకున్న రామాయంపేట సీఐ లక్ష్మిబాబు, తూప్రాన్ సీఐ శ్రీధర్, నార్సింగి ఎస్ఐ నర్సింలు ఘటనా స్థలానికి చేరుకొని, ఫైర్‌ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పివేశారు.

ఈ ప్రమాదంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు, డ్రైవర్ నాగరాజ్, వెనుక సీట్లో కూర్చున్న బస్వరాజ్‌లు చెలరేగిన మంటలలలో సజీవ దహనమయ్యారు. ప్రమాదానికి గల కారణలపై ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వై-ప్లస్ భద్రత

>> సూచించారు. ఈటలను కలిసి వివరాలను సేకరించినట్లు మేడ్చల్ డిసిపి సందీప్‌రావు తెలిపారు. ఈ నివే దిక ఆధారంగా ప్రభుత్వం వై-ప్లస్ భద్రత కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐదుగురు అంగరక్షకులు ఎప్పుడూ ఈటల రాజేందర్ వెంట ఉంటారు. మరో ఆరుగురు అంతర్గత భద్రతా సిబ్బందిలో షిఫ్టుకు ఇద్దరు చొప్పున... మూడు షిఫ్టుల్లో విధుల్లో ఉంటారు.

## వారం - వర్జ్యం

**1-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర
త్రయోదశి రా.08-46; అనూరాధ మ.01-08
వర్జ్యం సా.06-35 ల 08-08
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా వుండడం సముచితం. సమస్యలు పరిష్కారం.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** ప్రయాణ సూచనలున్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. పనివత్తిడి అధికంగా ఉంటుంది.

**కన్య:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా వుంటుంది.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించండి. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**ధనుస్సు:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** వృత్తి వ్యాపారులకు పోటీ. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. ధన వృద్ధి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

# బట్టలు మార్చినంత సులువు కాదు పార్టీ మారడం

### జితేందర్‌రెడ్డి ట్వీట్‌పై సంచలన వ్యాఖ్యలు

### గజ్వేల్‌తో సత్సంబంధాలు ఉన్నాయి

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**గజ్వేల్, జూన్ 30, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ట్వీట్ విషయంలో తనకు ఏమీ సంబంధం లేదని, అవగాహన లేకుండా ట్వీట్ చేయడం సరైందికాదని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ వద్ద సొసైటీ ఫర్ ఎర్త్ జస్టిస్ ఆధ్వర్యంలో మూసీనదిని కాపాడి భూగర్భ జలాలను వృద్ధి చేయాలని ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. హైద్రాబాద్ నుండి సిద్ధిపేట వైపు వెళ్తున్న ఈటల రాజేందర్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మూసీనది, ట్యాంక్‌బండ్ ప్రక్షాళన చేస్తానని చెప్పి తొమ్మిది సంవత్సరాలు గడిచినా పట్టించుకోవడం లేదన్నారు. హైదరాబాద్ ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించని కెసిఆర్ రాష్ట్రాన్ని ఏమి ఉద్ధరిస్తారని విమర్శించారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ట్వీట్ చేయడం అవగాహనరాహిత్యమని, ఉన్నత హోదాలో ఉండి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడడం సరైంది కాదన్నారు. బిజెపిలో అంతర్గత కోల్డ్‌వార్‌లు ఏమీలేవని, బిజెపి పార్టీలోనే కొనసాగుతానన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే గజ్వేల్ నుండి పోటీ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని, గజ్వేల్ ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. పార్టీ మారడం అంటే బట్టలు మార్చినంత సులువుకాదని, బిజెపి పార్టీ మారే ప్రసక్తిలేదని, అనవసరంగా నాపై అసత్య ప్రచారం చేస్తున్నారని, సిఎం కెసిఆర్‌ను గద్దె దించేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

# పెరగనున్న ఉల్లి ధరలు!

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మళ్లీ ఉల్లి ధరలు పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ రిటైల్ మార్కెట్‌లో 100 రూపాయలకు 6 కిలోల ఉల్లిపాయలు ఇస్తున్నారు. కొన్ని చోట్ల 100 రూపాయలకు 10 కిలోలు కూడా అమ్ముతున్నారు. ఇదంతా పాత స్టాక్ కావడమే కాకుండా వీటి నిల్వలు నెల రోజులకు సరిపోతాయని అంచనా. కొత్త ఉల్లి మార్కెట్‌లోకి వచ్చే సమయానికి డిమాండ్‌కు సరఫరాకు మధ్య తేడా వస్తుందని, దీంతో ఉల్లి ధరలు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. కాగా ఉల్లి పండించే రాష్ట్రాల్లో వర్షాలు కురియడంతో ఆ సాగు దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో ప్రస్తుతం ఉన్న ఉల్లి నిల్వలు వేగంగా తగ్గిపోతుండటంతో డిమాండ్‌కు సరిపడా దిగుబడి లేక వాటి రేటున సెంచరీకి చేరినా ఆశ్చర్యపోనవసరం లేదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. దేశంలోనే అత్యధికంగా మధ్యప్రదేశ్, గుజరాత్, కర్నాటక, మహారాష్ట్రలలో ఉల్లి సాగు చేస్తున్నారు. 2021-22లో ఉల్లి ఉత్పత్తి 31.69 మిలియన్ టన్నులు అంచనా కాగా, సవరించిన అంచనాలతో 31 మిలియన్ టన్నులు దిగుబడి వచ్చింది.

# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ● కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

**గజ్వేల్, జూన్ 30, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్ర మత్స్య శాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి లోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది బండారు రాంమోహన్‌రావు, రాం ఫణీందర్‌రావుల ఇంటికి వచ్చి అల్పాహారం చేశారు. అనంతరం సంపర్క్ సే సమ ర్థన్‌లో భాగంగా ఇంటింటికి తిరిగి నరేంద్రమోడి తొమ్మిదేళ్ల పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల మోడి పాలన, కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి తెలిసేవిధంగా సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమం ద్వారా ప్రముఖులను కలుస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ప్రతి గ్రామానికి పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసిందని, నిరుపేదలకు ఉచి తంగా వైద్యం అందించడమే లక్ష్యంగా నరేంద్రమోడి పాలన ఉందన్నారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని బార్ అసోసియేషన్ నాయకులు, సీనియర్ న్యాయవాది వివి. రమణ ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, సీనియర్ నాయకులు ఎల్లు రాంరెడ్డి, గండ్ర నరేందర్, కృష్ణప్రసాద్, సిద్దాల రవి, శ్రీకాంత్‌చారి, చంద్రశేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.



ప్రజ్ఞాపూర్‌లో పల్లె దవాఖానను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

# హైకోర్టుకు వెళ్లిన మంత్రి కొప్పుల ఈశ్వర్

### ధర్మపురి ఎన్నికల కౌంటింగ్ కేసు విచారణ

### అడ్వొకేట్ కమిషన్ ముందు హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం హైకోర్టులో విచారణకు హాజరయ్యారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో 2018 అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో అవకతవకలకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేత అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హైకోర్టులో పిటీసన్ దాఖలు చేశారు. కాగా విచారణ కోసం శుక్రవారంనాడు మంత్రి హైకోర్టులో హాజరయ్యారు. అడ్వకేట్ కమిషన్ రిటైర్డ్ జడ్జీ గౌనాతి రెడ్డి, సీనియర్ కౌన్సిల్ చంద్రమొగిలిలు ధర్మాసనం ముందు మంత్రి హాజరయ్యారు. అడ్వకేట్ ధర్మేష్ జైస్వాల్ మంత్రిని విచారించారు. కాగా, కౌంటింగ్ రోజున ఇచ్చిన ఫాం 22 ప్రకారం పోలైన ఓట్ల శాతం 79.1శాతం ఉండగా ఆర్టీఐ ద్వారా అడిగితే 80.01 శాతంగా ఇచ్చారని తాను కేవలం 400 ఓట్ల తేడాతోనే ఓటమి పాలయ్యానని లక్ష్మణ్‌కుమార్ కమిషన్‌కు వివరించారు. దీనిపై తాను ఎలక్షన్ కమిషన్‌కు పిటీషన్ దాఖలు చేసినట్లు లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

రీకౌంటింగ్ జరపాలని కోరగా మంత్రి ఈశ్వర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. రీకౌంటింగ్ అవసరం లేదని, కేసును డిస్మిస్ చేయాలని ఆయన కోరారని లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. సుప్రీం కోర్టు ఈ కేసును డిస్మిస్ చేయడంతో పాటు హైకోర్టుకు పంపిందన్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు స్ట్రాంగ్ రూం తెరిచి కీలక పత్రాలను పరిశీలించేందుకు వెళ్లగా తాళాలే మిస్సయ్యాయని చెప్పారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి పరిశీలించగా ఫాం 17ఏ, ఫాం 17 సీ లేవని, ఈ విషయాన్ని కోర్టుకు తెలిపామని చెప్పారు. ఈ విచారణ సందర్భంగా కమిషన్ తనను నష్టం ఎక్కడ జరిగిందో తెలుపాలని ప్రశ్నించిందన్నారు. కౌంటింగ్ హాల్‌లో అబ్జక్షన్ చేశావా? అని అడగగా,.. జిల్లా ఎనన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్లు చెప్పానన్నారు. ఇందుకు సంబంధించిన మూడు వీడియో రికార్డులు కూడా అందజేశామని తెలిపారు కానీ, ప్రస్తుతం ఆ మూడు వీడియోలు లేవని ప్రభుత్వం చెబుతోందని లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ, కీలక పత్రాలు లేక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని తాను కమిషన్‌కు విన్నవించినట్లు లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

# రాబోయే ఎన్నికల్లో వామపక్షాలు కలిసి పోటీ

### బిఆర్ఎస్‌తో స్నేహం కొనసాగుతుంది

### పొత్తుల కోసం వెంపర్లాడం

### సిపిఎం నాయకుల సమావేశంలో తీర్మానం

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేస్తాయని రెండు పార్టీల రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో స్నేహం కొనసాగుతుందని చెప్పిన నేతలు.. పొత్తుల కోసం వెంపర్లాడేది లేదన్నారు. తాము కాంగ్రెస్‌తో వెళ్తామనేది నిరాధార ఆరోపణ అన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం చేయడమే లక్ష్యంగా పనిచేయనున్నట్టు తెలిపారు. సీపీఐ, సీపీఎం నాయకులు సమావేశం శుక్రవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నాయకులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, జాన్‌వెస్లీ, పోతినేని సుదర్శన్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోపాటు నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, కలవేణి శంకర్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పొత్తులపై రకరకాల వార్తలు మీడియాలో వచ్చాయని.. బీఆర్ఎస్‌కు కమ్యూనిస్టులు దూరం అయ్యారని కాంగ్రెస్‌తో జతకడతారని తప్పుడు ప్రచారం సాగుతోందని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఎన్నికల్లో పొత్తులు రాజకీయ విధానాల ప్రాతిపదికన ఉంటాయి తప్ప ఓట్లు, సీట్ల ప్రాతిపదికన కాదన్నారు. అఃిల భారత స్థాయిలో బీజేపీని ఓడించడమే తమ రాజకీయ విధానమని తమ్మినేని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగానే రాష్ట్రంలోనూ విధానం ఉంటుందన్నారు. ఇప్పటికీ బీఆర్ఎస్ స్నేహం కొనసాగుతుందన్నారు. బీజేపీని కేంద్రంలో గద్దె దించేదాకా విశ్రమించేది లేదని కేసీఆర్ అన్న మాటలను ఆయన గుర్తు చేశారు. బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం చేయడమే లక్ష్యంగా తమ పని ఉంటుందని తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌పై యూటర్న్ తీసుకోలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకున్న తరువాత కార్యదర్శి ఏది పడితే అది మాట్లాడటానికి ఉండదన్నారు. పేదల కోసం పోరాడే కమ్యూనిస్టులు అసెంబ్లీ, పార్లమెంటులో ఉండాలన్నారు. అనేక సమస్యలపై పోరాడుతున్నామన్నారు. పోరాటం అంటే తుపాకీ పట్టుకోవడమే కాదన్నారు. మునుగోడు ఎన్నికల అనంతరం తనపై ప్రభుత్వం 3 కేసులు నమోదు చేసిందని కూనంనేని తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-44

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 44 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,188కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,750 మంది కోలుకోగా 1533 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,905కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,821కి చేరగా, 80,21,167మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,981కి చేరింది. అందులో 68,33,984 మంది కోలుకున్నారు. 71,941 మంది మరణించారు.

# 'రైతు బంధు' నాల్గవ రోజు రూ.1,131 కోట్లు జమ

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలంగాణలో నాల్గవ రోజు రైతు బంధు కింద 1,131 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగింది. ఈ విషయాన్ని వ్యవసాయ మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. నాల్గవ రోజు శుక్రవారం రాష్ట్రంలోని 6,64,717 మంది రైతులకు ఈ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ప్రస్తుత వానాకాలం సీజనులో పెట్టుబడి సాయం పంపిణీ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకూ 4,377.42 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు వివరించింది.


సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
6-1-50, కార్పొరేట్ కార్యాలయం, మింట్ కాంపౌండ్, హైదరాబాద్-500063
సంక్షిప్త టెండర్ ప్రకటన
టెండర్ ప్రకటన నం: 04/2023-24 of SE/సివిల్/కార్పొరేట్ కార్యాలయం/మింట్ కాంపౌండ్/హైదరాబాద్. తేది: 30.06.2023,
... www.tssouthernpower.com ... 10.07.2023 ... 11.07.2023 ... 9440813854 ... 23431006.
DIPR.No.3745-PP/CL/Advt/1/2022-23, తేది: 30.06.2023 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్/సివిల్/TSSPDCL

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ప్రకటన
... APCS ... (Conduct) ... 1964 ...
G.O.Ms. No.260, GA (Ser.C) Deptt. తేది 04.09.2003 ... FR-18 ...
... (G.O.Ms.No.8, Fin(Fr.I) Dept., తేది 09.01.2004 ...
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్
DIPR.No.864-DP/CL/Advt/1/2023-24, తేది: 30.06.2023





వార్త

తక్కువగా మాట్లాడటమే ఎక్కువగా తెలిసిందనడానికి ఆధారం.

-సత్యసాయి బాబా

# మద్యనిషేధం ఎన్నికల నినాదమేనా?


'కరంచంద్ నేదుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అన్నాడోకవి. రాజకీయాలకు అతీతంగా మహాత్మాగాంధీని అందరూ గౌరవించేవారే, ఆదరించేవారే, ఆరాధించేవారే. ఆయన జయంతులు, వర్ధంతులు క్రమం తప్పకుండా చేసుకుంటూనే ఉన్నాం. ఆయన ఇచ్చిన సందేశాలను పదేపదే వల్లిస్తూనే ఉంటారు నేతలు. కానీ మహాత్ముడు జాతికి ఇచ్చిన అమృత సందేశం మద్యనిషేధాన్ని మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఆదాయం ఆశలో పడి మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. మద్యనిషేధం అనేది అధికార పార్టీలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ఒక నినాదంగా ఉపయోగించుకుంటున్నారు. ఇలా మద్యనిషేధంపై ప్రజలను కూడగట్టి ఉద్యమం చేసిన వారు కూడా అధికారంలోకిరాగానే ఏరుదాటాక తెడ్డుతగలేసినట్లుగా వ్యవహరిస్తున్నారు. మద్యం అనేది ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయాల్లో ఒకటిగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో సంపూర్ణ మద్యనిషేధం విధించడం అనేది సాధ్యం కాదనేది ఆర్థిక నిపుణుల వాదన. అది నిజమే కావొచ్చు. ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను పణంగాపెట్టడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. మద్యంవల్ల జరుగుతున్న కష్టనష్టాలను పరిశీలిస్తే ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను మనసుపెట్టిచూస్తే ఎంతటి హృదయ విదారక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారో తెలుస్తుంది. దేశంలో అధికశాతం నేరాలు ఈ మద్యంమత్తులోనే జరుగుతున్నాయి. మానవ సంబంధాలు, మమతానురాగాలను కూడా మద్యం తుంచి వేస్తున్నది. తాగుడుకు బానిసలైన వారు ఆ మత్తులో ఎంతటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారో పరిశీలిస్తే ఆవేదన కాదు ఆందోళన కలుగుతుంది. తాగినమత్తులో మొన్న కన్నతండ్రే రెండేళ్ల కుమారుడిని నేలకేసి కొట్టిచంపాడు. తాగుడుకు డబ్బులివ్వలేదని కట్టుకున్న ఇల్లాలినే మట్టుపెట్టాడు ఒక కిరాతకుడు. ఒకటి, రెండుకాదు. దేశవ్యాప్తంగా ఎన్నో నేరాలకు మద్యం మత్తే కారణమవుతున్నది. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కూడా నిందితులు మద్యంమత్తులో ఉన్నవారే. ఇక ప్రమాదాలకు అంతేలేకుండాపోతున్నది. ఎనభైశాతంపైగా ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయనేది కాదనలేని వాస్తవం. రోడ్డు ప్రమాదాల్లో దేశంలోనే తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. యేటా పదిహేను, ఇరవై వేల మందికిపైగా ప్రమాదాల్లో మరణిస్తున్నారు. ఇలా క్షతగాత్రులైనవారిలో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారమై మంచానికి పరిమితమై జీవచ్ఛవంలా జీవనం సాగిస్తున్నారు. ఇక ఆసంగతి అలా ఉంచితే మద్యంవల్ల మామూలు వ్యాధులే కాదు. ఊపిరితిత్తులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో లక్షలాది మంది అల్లాడుతున్నారు. మరెందరో అసువులు బాస్తున్నారు. మద్యం అనేది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. మద్యానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే మద్యానికి బానిసలై అనారోగ్యం పాలై కుటుంబాలకు కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతంలో ఆనాడే దీన్ని విజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారు చేసే వారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటి పాలకులు సమర్థవంతంగా వ్యవహరించారు. రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటే ప్రజల్లో ఒక హేయ భావం కల్పించారు. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు కొంతమేరకు విజయం సాధించారు. తాగుబోతు యువకులకు పెళ్లిళ్లుకావడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలి పెట్టక తప్పదనే పరిస్థితులు దాదాపు నెలకొన్నాయనే చెప్పొచ్చు. కానీ 1960లో రాజకీయ జోక్యం పెరగడంతో మద్యం తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆదాయం కోల్పోతుందని కొత్త వాదన లేవదీశారు. అనేక తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తి పలికారు. ఆ తర్వాత కాలక్రమేణ ఎన్నో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటూ మద్యనిషేధం ఎన్నికల నినాదంగా మారిపోయింది. ఎన్నికల ముందు సంపూర్ణ మద్య నిషేధమనో, లేక దశలవారీగా మద్యాన్ని పారద్రోలుతామని హామీలిస్తూ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆ హామీలను విస్మరిస్తున్నారు. సారాను నిషేధించి మద్యం అమ్మకాలకు తెరలేపారు. ఒకదశలో సారాను అడ్డుకోవడం కష్టతరం కావడంతో దాన్ని నియంత్రించేందుకు చీప్ లిక్కర్ ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యాన్ని కబళిస్తున్నది, వ్యాపారులకు ఆదాయాన్ని పెంచేది ఈ చీప్ లిక్కరే. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. మద్యంతో చితికిపోతున్న లక్షలాది కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోవాలి.

చేతిలో పెద్దకర్ర ఉంచుకో, కాని మృదువుగా మాట్లాడు. అలా చేసినప్పుడు ఎంతదూరమైన వెళ్లగలవు.



జాన్ రస్కిన్

మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపునకు తీసుకురావడానికి ప్రయత్నించే వారే మంచి మిత్రులు.



హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు

### కొత్త వారికి అవకాశం ఇవ్వాలి

**ఇటీవల** కాలంలో కొంత మంది రాజకీయ నాయకులు ఎప్పుడూ తామె గెలిచి దేశాన్ని , రాష్ట్రాలని పాలించాలనుకోవడం అవివేకం. ఎందుకంటే పూర్వకాలంలో మనదేశాన్ని చక్రవర్తులు, రాజులు పాలించారు. శ్రీరామచంద్రుడు రామరాజ్యాన్ని స్థాపించాడు. కానీ ఆయన శాశ్వతంగా ఏలలేదే! అలాగే ధర్మరాజు పాలించాడు ఆయన శాశ్వతంగా పాలించలేదు. ఎంతో మంది రాజులు పాలించారు. ఆ తరువాత ముస్లింరాజులు పాలించారు. వారు శాశ్వతంగా లేరు. ఆ తరువాత బ్రిటిష్ వారి పరిపాలన వచ్చింది. స్వాతంత్ర్యపోరాటం నడిపి మన వాళ్ల ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి ఎంతో మంది ప్రధానులు మనదేశాన్ని పాలించారు. కొత్తనీరు వచ్చి పాతనీరుపోతుంది. అలాగే దేశంలో, రాష్ట్రంలో నాయకత్వ మార్పు సహజమే. రాజకీయ నాయకులు ఆలోచించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### పెట్రోల్ బంకుల మోసాలు

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసం చేస్తున్నాయి. పెట్రోల్‌లో నాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్ చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపులద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగిన కొలత పాత్రలను అందుబాటులో ఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటి చర్యలతో వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇలా చేయడం వలన వాహనాల ఇంజన్ దెబ్బతినడమేకాక వాహనదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ఫిర్యాదు పుస్తకాన్ని ఇవ్వడానికి కూడా బంకు యజమాన్యాలు నిరాకరిస్తున్నారు.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

**వన్యప్రాణులు** ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులనుకూడా కలిగిఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైనపర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవులవలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈ భూమిపై ఉన్న ప్రతి జీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### విస్తరిస్తున్న వ్యాధులు

సికిల్ సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం. సదరు వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్‌సెల్ డిసిజ్‌పై ప్రపంచ దేశాలన్నీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలను ఆదేశించింది. అయినా మన దేశంలో నియంత్రణా చర్యలుశూన్యం. సికిల్‌సెల్ అనీమియా అనే జన్యుపరమైన వ్యాధిని కలిగిన వారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018లో కేంద్ర ప్రభుత్వం అనీమియా ముక్త్‌భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2023నాటికి కూడా చేరుకోలేదు. రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు అమలునురాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### పెండింగ్ డిఎలను ప్రకటించాలి

**తెలంగాణ** రాష్ట్రంలో జులై 2021 నుంచి చెల్లించాల్సిన ఒక విడత కరవు భత్యం 2.73 శాతాని ్న ఈ ఏడాది జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదే చివరిసారిగా మంజూరు చేసిన కరవు భత్యం. కానీ ప్రభుత్వం జనవరి 2022లో 2.73శాతం, జులై2022లో 3.64శాతం, జనవరి 2,023లో 3.64 శాతంతో మొత్తం 10.01 శాతం డిఏను మంజూరు చేయాల్సి ఉండగా, పెండింగులో పెట్టారు. కేంద్రం మంజూరు చేసి నెలలు గడుస్తున్నా మూడు డిఏలు పెండింగ్‌లో పెట్టడం వల్ల ఉద్యోగవర్గాలు తీవ్రఆవేదనలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే ప్రకటించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

**ప్రభుత్వ** ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు, రవాణాఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగాచెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యో గులు అప్పుల పాలైఅవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరిగిన ధరలు కూడా ఇబ్బంది పెడుతున్నాయి.

-ఎం. ధర్మరాజు, ధవళేశ్వరం

# హైకోర్టు తీర్పుతోనైనా కనువిప్పు కలగాలి!

*భారతదేశంలో పనిచేసే సివిల్ సర్వీసు ఉద్యోగులకు విధిగా రెండు భారతీయ భాషలను మూడేళ్ల కాలవ్యవధిలో నేర్చుకోవాలని నిబంధనలు విధించింది. ఆ నిబంధనల మేరకు బ్రౌన్ తెలుగు నేర్చుకోవడమేకాదు నిఘంటువును కూడా తయారు చేసి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. తాజాగా తెలంగాణ హైకోర్టు తెలుగులో వెలువరించిన తీర్పు తర్వాత అయినా పాలకులకు కనువిప్పు కలగాలి. ఆంగ్లమే కాదు మరోభాష నేర్చుకోవడంలో తప్పులేదు కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు కృషి జరగాలి. అంతేకాని సదస్సులు, ప్రపంచ మహాసభలంటూ కాలం వెళ్లబుచ్చితే చరిత్ర క్షమించదు.*

దామెర్ల సాయిబాబ

కుమారుని గుణం పెళ్లి తర్వాత, భర్త గుణం భార్య అనారోగ్యంలో, భార్యగుణం భర్త పేదరికంలో, పిల్లల గుణం వృద్ధాప్యంలో, అలాగే రాజకీయ నాయకుల గుణం అధికారంలో తెలుస్తుందంటారు. తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపుచించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగురాష్ట్రాల్లోనే తెలుగు భాషకు, జరిగిన, జరుగుతున్న అన్యాయం, అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. తెలుగు ప్రజల ప్రతినిధులమని ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్న నేతలు మరోకపక్క తెలుగుభాష నిరాధరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. మొన్న ఆ మధ్య ఎక్కడో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తెలుగుభాషకు గుర్తింపు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. తెలుగువారిని బెంగాల్‌లో భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ 2020లోనే ప్రకటించారు. ఇలా ప్రకటించడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలున్నా తెలుగుభాషకు బెంగాల్‌లో గుర్తింపు ఇవ్వడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామం. తాజాగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మొట్టమొదటిసారిగా తెలుగు లోనే తీర్పు వెలువరించి చరిత్ర సృష్టించింది. తల్లి ఆస్తిలో వాటాకు సంబంధించి దాఖలైన అప్పీలుపై న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ నగేష్‌లతో కూడిన ధర్మాసనం నలభై నాలుగు పేజీల తీర్పును తెలుగులో వెలువరించింది. స్థానిక భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు తర్జుమా చేయిస్తున్నది. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు తెలుగులో తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ పరిణామం. ఈ యేడాది ఫిబ్రవరిలో కేరళ హైకోర్టు దేశంలోనే మొదటిసారిగా స్థానిక భాష అయిన మలయాళంలో తీర్పు వెలువరించింది. తెలుగు రాష్ట్రాల్లో కింది కోర్టుల్లో ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో తప్ప తెలుగులో తీర్పు వెలువరించిన దాఖలాలు లేవు. కక్షిదారులు ప్రజల సౌలభ్యం కోసం తెలుగులో తీర్పును వెలువరించామని, తీర్పు చివరిలో ధర్మాసనం వ్యక్తం చేసింది. ఏదిఏమైనా తీర్పు తెలుగులో వెలువడడంపై భాషాభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా పాలకులు వ్యవహరిస్తున్న తీరుతో తెలుగుభాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాలి. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలి మాట్లాడుతుండగా 2011 నాటికి 8.30 శాతానికి చేరి దేశంలోనే రెండోస్థానాన్ని సుస్థిరం చేసుకున్నది. అప్పట్లో 7.19శాతం ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడోస్థానంలో ఉండేది. 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి తగ్గిపోవడంతో నాలుగోస్థానానికి చేరుకొన్నది. 2001లో 6.99 శాతంతో మరాఠీభాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగి మూడోస్థానానికి ఎగబాకింది. ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు తగ్గుతున్నదేమోననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లు అయిన తెలుగురాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రంఅమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులిడవచ్చు. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్య భాషలను ద్వేషించమని చెప్పడం లేదు. మాతృభాషగా విశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్నది ఇదే. మమ్మీడాడీ చదువులు ప్రారంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తంచేసే పరిజ్ఞానంలేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే దురదృష్టపురోజులు దాపురించాయి.

ఒక్క మాట

తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలను విధించారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా తెలుగుకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. అలాని ఏమీచేయడం లేదని చెప్పడం లేదు. తెలుగుభాషా భివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే ఉన్నారు. సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇక్కట్లకు గురవుతున్నారో పరిశీలిస్తే అర్థం అవుతుంది. అటు అభివృద్ధివైపు, ఇటు శాంతిభద్రతలపైన ప్రభావం పడుతున్నదంటే ఆశ్చర్యం కలగకతప్పదు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు అకాడమీ చేసిన సర్వేలోవిస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. ఉమ్మడిరాష్ట్రంలో జరిగే ప్రతి వంద హత్యానేరాల్లో అప్పట్లో కేవలం ఏడెనిమిది శాతంకేసుల్లో శిక్షలుపడేవి. మిగిలిన తొంభై శాతానికిపైగా కేసుల్లో నేరస్తులు శిక్షలనుంచి తప్పించుకుంటున్నారు. అందుకు ప్రధాన కారణం అభియోగపత్రం (చార్జ్‌షీట్). దాన్ని పకడ్బందీగా దాఖలు చేయకపోవడమే కారణమనేది వెలుగుచూసింది. ఆ చార్జ్‌షీట్‌లో జరుగు తున్న పొరపాట్లకు కారణాల గూర్చి ఆంధ్రప్రదేశ్ పోలీసుఅకాడమీ అప్పట్లో సర్వే జరిపింది. దాదాపు నాలుగువేల ఐదువందలకు పైగా కిందిస్థాయి పోలీసు ఉద్యోగుల ను కలుసుకొని సమాచారాన్ని సేకరించింది. రాష్ట్రంలో అప్పట్లో యేటా లక్షాయాభైవేల ఎఫ్ఐఆర్‌లు నమోదవుతున్నాయి. ఆంగ్లభాష అంతగారాని టైపిస్టులతో ఈ అభియోగపత్రాలు తయారు చేయించేవారు. దీంతో కక్షిదారులు చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా చెప్పలేకపోయేవారు. బాధితులు చెప్పిన్న విషయాలను ఆంగ్లంలోకి తర్జుమాచేయడంలో ముఖ్యాంశాలను ప్రస్తావించలేకపోతున్నారు. బాధితులు కూడా చాలావరకు ఆంగ్లభాష పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులపై ఆధారపడక తప్పలేదు. ఇక దర్యాప్తుచేస్తున్న పోలీసు అధికారులు ఆధారపడుతున్న టైపిస్టులు కూడా హత్యకేసులకు ఒక నమూనా, అత్యాచారాలకుమరొక నమూనా, దొంగతనాలకు, దోపిడీలకు ఇంకోనమూనా ఇలా ఒక్కోతరహా నేరాలకు ఒక్కోనమూనా తయారు చేసుకొని కేసులు వచ్చినప్పుడు పేర్లుమార్చి మరికొన్ని మార్పులతో చార్జ్‌షీట్ తయారు చేసేవారే తప్పకేసులకు సంబంధించిన అన్నివాస్తవాలను పొందుపర్చలేకపోతున్నారు. కోర్టుముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగినదానికి చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడాఉండడంతో బాధితులు, సాక్షులు తడబడుతున్నారు. ఫలితంగా ఎన్నోకేసులు వీగిపోతున్నాయి. ఇప్పుడు కంప్యూటర్లు రావడంతో మరింత సులువైంది. ఇదిఒక్క పోలీసుశాఖకు సంబంధించిన ఉదాహరణమాత్రమే. ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఇలాంటి వైఫల్యాలు కోకొల్లలు. ఇక నిత్యంప్రజలతో కలిసిమెలిసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిన జిల్లాకలెక్టర్లు, జిల్లాపోలీసు సూపరింటెండెంట్‌లాంటి కీలకపోస్టుల్లో తెలుగురాని వారితో భర్తీచేయడంకూడా కొత్త ఇబ్బందులు తెచ్చిపెడుతున్నది. ఫిర్యాదుదారులకు ఆంగ్లంరాదు. వారు తమ బాధను ఎలా వ్యక్తంచేస్తారు? తెలుగురాని అధికారులకు ఏం అర్థమవుతుంది? ఎలా పరిష్కరిస్తారు? అందుకే స్థానిక భాషకొంతవరకైనా వచ్చి ఉండాలనే నిబంధనను ఎంతో ఆలోచించి చట్టంలో రూపొందించారు. 1816 ఆగస్టు నాలుగున చార్లెస్‌ఫిలిప్ బ్రౌన్ మద్రాసులో అడుగిడినప్పుడు తెలుగుభాష అంటూ ఒకటి ఉందని ఆయనకు తెలియదు. స్థానిక సమస్యలు తెలుసుకొని వారితో మమేకం కావాలనుకుంటే వారిభాష నేర్చుకుంటేతప్ప అదిసాధ్యంకాదని ఆనాటి బ్రిటిష్‌ప్రభుత్వం గుర్తించింది. అందుకే భారతదేశంలో పనిచేసే సివిల్ సర్వీసు ఉద్యోగులకు విధిగా రెండు భారతీయ భాషలను మూడేళ్ల కాలవ్యవధిలో నేర్చుకోవాలని నిబంధనలు విధించింది. ఆ నిబంధనల మేరకుబ్రౌన్ తెలుగు నేర్చుకోవడమే కాదు నిఘంటువును కూడా తయారుచేసి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. తాజాగా తెలంగాణ హైకోర్టుతెలుగులో వెలువరించిన తీర్పుతర్వాత అయినా పాలకులకు కనువిప్పు కలగాలి. ఆంగ్లమేకాదు మరోభాష నేర్చుకోవడంలో తప్పులేదు కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు కృషిజరగాలి. అంతే కాని సదస్సులు, ప్రపంచ మహాసభలంటూ కాలంవెళ్లబుచ్చితే చరిత్ర క్షమించదు. ●

# కులాలవారీగా భూ కేటాయింపులెందుకు?

పూసాల సత్యనారాయణ

శ్రీఈ రోజుల్లో కులాలను బట్టి ఆర్థిక పరిస్థితిని అంచనా వేయలేం. ఆ రోజులకు కాలం చెల్లిపోయింది. అక్షరాస్యత పెరిగింది. ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయి. కులాల్లో చిచ్చుపెట్టే కులగణ విభజన ఎందుకు? మతాలలో నిప్పు రగిలించే దేవుని ప్రార్థనామందిరాలు, దేవాలయాలెందుకు? మనిషిలో మానవత్వం చూడాలి. కులమతాలు కాదు. సమాజంలో మానవీయ విలువలు చిగురించాలి. అప్పుడే సమసమాజస్థాపన అవుతుంది. అంబేద్కర్ ఆశయాలు, బుద్ధుడి బోధనలు, జ్యోతిరావు పూలే కన్న కలలు సఫలీకృతం అవుతాయి. మతాల కులాల ఆధారంగా రాజకీయాలు చేసి అధికార పగ్గాలు తమ చేతిలోకి తీసుకున్నప్పటికిని అవి కూలిపోయే పేకమేడలే అని గ్రహించాలి. కులాలవారీగా భూ కేటాయింపులు చేసిన ప్రభుత్వ వైఖరిని హైకోర్టు తప్పుపట్టడం విశేషం. కమ్మ, వెలమ, సంఘాలకు భూముల కేటాయించడంపై హైకోర్టు స్టే ఇచ్చింది. అంతేకాకుండా ఈ కేటాయింపులను కబ్జాగా పేర్కొనడం గమనించదగ్గ విషయం. అణగారిన వర్గాలకు భూములు కేటాయిస్తే ఎవరు కాదనలేరు కాని బలమైన కుల సంఘాలకు కేటాయింపులెందుకని హైకోర్టు ప్రశ్నించడం తెలంగాణ ప్రభుత్వ ఆగడాలకు కళ్లెం వేసినట్లే మరి. ఇంతకుముందు కేటాయించిన భూముల్లో కూడా ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని ధర్మాసనం స్పష్టంచేసి మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇది ప్రభుత్వానికి చెంప దెబ్బ. చరిత్రాత్మకమైన నిర్ణయం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేది న్యాయవ్యవస్థ మాత్రమే. దళిత బంధు కుటుంబాలకు ఎలాంటి షరతులు లేకుండా ఏకంగా పది లక్షలు నగదు వారి బ్యాంకు ఖాతాల్లోకిపోవడం సమంజసమే అయినా ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తుందేమో అన్న సందేహానికి చోటు ఇస్తుంది. ఒక్కసారి ప్రభుత్వం దృష్టి పెట్టి పునరాలోచించాలి. ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ గ్రీన్‌సిటీ అవార్డు దక్కించుకున్నది. భవన నిర్మాణ డిజైన్‌లో అత్యున్నత ప్రమాణాలు పాటించి బ్రిటన్‌కు చెందిన గ్రీన్ ఆపిల్ సంస్థ అవార్డుకు అర్హత సంపాదించింది. ఇంతటి ఘనత పొందిన తెలంగాణ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల హృదయాల్లో శాశ్వత ముద్ర వేయాలి అంటే పాలకులు శాస్త్రీయ దృక్పథంతో పరిపాలన సాగించాలి. వైజ్ఞానిక పరిశోధనలకు నిధులు మంజూరు చేసి శాస్త్రవేత్తలను వెన్నుతట్టి ప్రోత్సహించాలి. అమెరికా, చైనా దేశాలకు దీటుగా అన్ని కోణాల్లో అభివృద్ధి చెందాలి. సంస్కృతి, సంప్రదాయాల పేరిట పండుగ పబ్బాల వేడుకలకు ప్రజాధనం కోట్లు కుమ్మరించి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి మూఢనమ్మకాలను పెంచి పోషించుతుందని ఆర్థికసంక్షోభం సృష్టించుకుని మానవతావాదులు వాపోతున్నారు. ఈ విషయం సులభంగా కొట్టి పారేయలేం. వైజ్ఞానిక స్పృహతో విద్యాధికులు మేధావులు తార్కిక దృష్టితో ఆలోచించి వాస్తవం తెలుసుకొని అంధకారం నుండి బయట పడాలి. మేధస్సును పూర్తి స్థాయిలో ఉపయోగించాలి. కాని గుడ్డిగా దేనిని నమ్మవద్దు. మతం మన కంటి మసక కావొద్దు. మారణహోమం సృష్టించి మానవీయ విలువలు నాశనం చేయవద్దు. అక్షరాస్యత ఉన్నవారు నిజాయితీగల సమర్థులైన నాయకుడికే ఓటు వేయాలి. నోటుకు మాత్రం అమ్ముడుపోవద్దు లేకుంటే గొర్రెల మందకు తోడేలు కావాలి అన్నట్లే పాలకులు ఉంటారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కులమతాల ప్రాతిపదికన కాకుండా ఆర్థిక స్థితిగతులను ఆధారంగా విధి విధానాలు తయారుచేయాలి. అక్షరాస్యత పెంచి ఉద్యోగావకాశాలు కల్పించి వారి కాళ్లపై వాళ్లే నిలబడేలా చేయాలి. కాని కూర్చోబెట్టి డబ్బులు ఇవ్వడం అనేది వారి సోమరిపోతు తనాన్ని పెంచి పోషించినట్లే అవుతుంది. ఇది నిర్మాణాత్మకమైన సంక్షేమ పథకం కానేకాదు ఘంటాపథంగా చెప్పవచ్చు. ఇది పాలకులు గమనించాలి. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ప్రజల వద్ద నుండి వసూలు చేసినప్పుడు అది ప్రజల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలి. అది అందరికీ చెందాలి. పాలకులు వారి సొంత జేబు నుండి ఖర్చుపెట్టడం లేదుకదా! ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం గమనించి కులాలమతాల వారీగా సంక్షేమ పథకాలు చేపట్టరాదు. ఓట్ల కొరకు తాయిలాలు ప్రకటించి బేష్ అనిపించుకుంటే అది రాజకీయమే అవుతుంది. ●

# ప్రభుత్వ వైద్యం మెరుగుపడేదెప్పుడు?

డి.జె.మోహనరావు

వైద్యో నారాయణ ఈ ఒక్కమాట చాలు వైద్యుని గొప్పతనం గురించి చెప్పడానికి. కార్ల్ జంగ్ చెప్పినట్లు మందులు రోగాలను నయం చేస్తాయి. కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేస్తారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన వైద్యులెందరినో అందించిన గడ్డ మనదేశం. దేశాన్ని రక్షించేవారు సైనికులైతే దేహాన్ని రక్షించేవారు వైద్యులు. వారి వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకొని, వారికి ఎన్ని బాధలు ఉన్నా బయటకు మాత్రం నవ్వుతూ రోగుల బాధలు విని వారి జబ్బుల నుండి ఉపశమనం కలిగించే వారు వైద్యులు. వారి ప్రాణాలను పణంగాపెట్టి వైద్యం చేస్తారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ కొవిడ్‌లో రోగి రక్తసంబంధీకులు కూడా దరిచేరని పరిస్థితుల్లో ప్రాణాలను పణంగాపెట్టి కొన్ని లక్షల మంది జీవితాలను కాపాడారు. ఈ క్రమంలో చాలా మంది వైద్యులు అసువులు బాశారు. ఇటువంటి వైద్యులను గౌరవించి కృతజ్ఞతను తెలిపే రోజే జాతీయ వైద్యుల దినోత్సవం. దీనిని 1991 నుండి ప్రతి సంవత్సరం జులై 1వ తేదీనాడు జరుపుకుంటారు. దీనికి కారణం ప్రసిద్ధ వైద్యుడు బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్‌చంద్రరాయ్ జన్మదినం జులై 1. ఆయన మరణం కూడా జులై కావడం గమనార్హం. 1882లో పాట్నాలో జులై 1న జన్మించారు. కోల్‌కతాలో వైద్యవిద్యను అభ్యసించి ఉన్నత చదువుల కోసం ఇంగ్లాండ్ వెళ్లారు. మనదేశం వచ్చిన తర్వాత వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్ర్యపోరాట సమయంలో గాంధీకి వ్యక్తిగత వైద్యుడిగా ఈయనే ఉన్నారు. మంచి వైద్యునిగా లాభాపేక్ష లేకుండా వైద్యాన్ని అందించారు. చిత్తరంజన్ కేన్సర్ ఆస్పత్రి, కమలానెహ్రూ మెమోరియల్ ఆసుపత్రి, జాదవ్‌పూర్‌లో టి.బి ఆస్పత్రి, అలాగే 1926లో మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ నెలకొల్పడంలో కీలకపాత్ర వహించారు. ఈయన సేవలకిగాను దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో గౌరవింపబడ్డారు. మానవ అభివృద్ధి సూచిక 2021-22 నివేదిక ప్రకారం 191 దేశాలలో 132వ స్థానంలో ఉంది. 2022 ఆర్థిక సర్వేలో ఆరోగ్య సంరక్షణపై భారతదేశ ప్రభుత్వ వ్యయం 2020-21లో 1.8శాతం, 2019-20లో 1.3 శాతం నుండి 2021-22లో జిడిపిలో 2.1 శాతంగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక డాక్టర్ అవసరమని తెలుపగా, మనదేశంలో 834 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉన్నారు. వీళ్లలో 5.65 లక్షల ఆయుష్ వైద్యులు, 13.809 లక్షల అల్లోపతి వైద్యులు ఉన్నారని జాతీయ వైద్య కమిషన్ నివేదించారు. అంతేకాక 34 లక్షల నర్సింగ్ సిబ్బంది, 13 లక్షల అనుబంధ, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఉన్నారని



తెలిపింది. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మనదేశంలోనే ఉన్నారు. ఇందులో 2019-21 మధ్య నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదవ రౌండ్ ప్రకారం 15-49 సంవత్సరాల వయస్సు స్త్రీలలో 6.4 శాతం, పురుషులు 4.0 శాతం ఊబకాయంతో ఉన్నారు. దేశంలో కేన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6 లక్షల నుంచి 2025 నాటికి 15.7లక్షలకు పెరుగుతుందని అంచనా. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 2045 నాటికి ఈ సంఖ్య 135 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మనదేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు కారణంగా సంభవించే 17.9 మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశం. ఇంకా అదనంగా రక్తపోటు, అవయవాల జబ్బులు, మొదలైనవి అదనం. వీటికి కారణం క్రమరహిత ఆహారపు అలవాట్లు, మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, జంక్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వ్యాయామం లేకపోవడం, రాత్రులు ఆలస్యంగా నిద్రపోవడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేయడం వంటివి ఉన్నాయి. ముఖ్యంగా యువతలో నిత్యంపొగాకు, మద్యం సేవించే వారి సంఖ్యపెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతాయి. అంతేకాక వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశంఉంది. ఇంకా నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య కారణంగా గాలికాలుష్యం వలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యం వలన, శుద్ధి చేయని నీరు తాగడం వలన పొట్టకు సంబంధించిన వ్యాధులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంభించింది. కేరళలోని తిరువనంతపురంలో జరుగుతున్న జి-20 ఆరోగ్య రంగంపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ మొదటి సమావేశంలో అనేక విధాలుగా ప్రపంచ దేశాలు ఒకదానితో ఒకటి కలిసి పనిచేస్తున్న సమయంలో ఆరోగ్యసంక్షోభం ఏర్పడితే ఆర్థిక సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన విధానం తప్పనిసరిగా ఆరోగ్య విధానంలో అంతర్భాగంగా ఉండాల్సిన అవసరం ఉంది అని, ఇంకా ఏదైనా ఆరోగ్యసంక్షోభం ఎదురైనప్పుడు సమష్టిగా, మనల్నిమనం కాపాడుకునేందుకు సిద్ధంగా ఉండాలి అని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సహాయ మంత్రి అన్నారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మోడీని మెచ్చుకున్న పుతిన్

## గ్రేట్ ఫ్రెండ్ అంటూ ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు



**మాస్కో, జూన్30:** భారత ప్రధాని నరేంద్రమోడీ విధానాలను రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మేకిన్ ఇండియా విధానాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్‌లో ఈ ఇనిషియేటివ్ సత్ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. భారత్‌లోని మన స్నేహితులు, రష్యాకు గొప్ప స్నేహితుడు అయిన ప్రధాని మోడీ కొన్ని సంవత్సరాల క్రితం మేకిన్ ఇండియాను తీసుకువచ్చారు. భారత ఆర్థిక వ్యవస్థలో ఇప్పుడు దీని ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మనం కాకపోయినా మన స్నేహితుడు చేసిందైనా సత్ఫలితాలిస్తుంటే అనుకరించడం తప్పేమీకాదు అని పుతిన్ ప్రశంసించారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ మాట అన్నారు. దేశీయ ఉత్పత్తులు, బ్రాండ్లను ప్రోత్సహించేందుకు ఏర్పాట్లు చేసిన కార్యక్రమంలో ఆయన భారత్‌ను ఉదహరించారు. గతంలో భారత్‌లో రష్యా అంబాసిడర్ డెనిస్ అలిపోవ్ ఇరుదేశాల సంబంధాల గురించి మాట్లాడారు. రష్యా, భారత్ మధ్య ఉన్న వ్యూహాత్మకభాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని వెల్లడించారు. ప్రతిరోజు రష్యా గురించి అంతర్జాతీయ స్థాయిలో అవాస్తవాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు దేశాల మధ్య బంధాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ నిజం ఏమిటంటే రెండు దేశాల మధ్య బంధం మరింత బలోపేతం అవుతూనే ఉంది అని వ్యాఖ్యానించారు.

# వారి వేదన చూసి హృదయం చలించింది

## మణిపూర్ బిష్ణుపుర్‌లో బాధితులను పరామర్శించిన రాహుల్‌గాంధీ



**ఇంఫాల్, జూన్30:** హింసాత్మక ఘటనలతో ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్థానికంగా పర్యటిస్తోన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం బిష్ణుపుర్‌లోని రెండు పునరావాస శిబిరాలను సందర్శించారు. అక్కడ తలదాచుకుంటోన్న బాధితులను పరామర్శించారు. వారి ఆవేదనతో తన హృదయం చలించిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిస్థాపన అత్యవసరమని పేర్కొంటూ ఈ దిశగా అందరి ప్రయత్నాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. మణిపుర్ హింసాకాండ కారణంగా ఆత్మీయులను, ఆస్తులను కోల్పోయిన వారి వేదన హృదయవిదారకంగా ఉంది. ప్రతి ఒక్కరి ముఖం సాయం కోసం అర్థిస్తున్నట్లు కనిపిస్తోంది. శాంతిస్థాపనే ఇప్పుడు రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన విషయం. ప్రజల జీవితాలు, జీవనోపాధికిభద్రత కల్పించడం అత్యవసరం. ఈ దిశగా మన ప్రయత్నాలన్నీ ఏకం కావాలి అని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మణిపుర్‌సమగ్రత సమన్వయ కమిటీ యునైటెడ్ నాగా కౌన్సిల, ఎస్టీ డిమాండ్ కమిటీ తదితర పౌర సంఘాల సభ్యులతో భేటీ అయ్యారు.

ఇదిలా ఉండగా రాహుల్‌గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు మార్గమధ్యలో అడ్డుకున్న విషయం తెలిసిందే. ఘర్షణలకు కేంద్ర బిందువైన చురాచంద్‌పుర జిల్లాకు బయల్దేరిన ఆయన్ను మార్గమధ్యంలో పోలీసులు నిలువరించారు. దీంతో ఆయన రోడ్డు మార్గంలో కాకుండా హెలికాప్టర్‌లో చురాచంద్‌పురకు చేరుకున్నారు. అక్కడి పునారావాస శిబిరంలో తలదాచుకుంటున్న వారిని పరామర్శించారు. నేడు బిష్ణుపుర్‌లో పర్యటిస్తున్నారు. మరోవైపు రాహుల్ మణిపుర్ పర్యటనపై బిజెపి నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదిలా ఉంటే రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్‌నేతలు రాష్ట్ర గవర్నర్ అనసూయ ఉయికీని కలిసి చర్చలుజరిపారు. రాష్ట్రంలో శాంతిభద్రలపరిస్థితిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, శాంతిసామరస్య వాతావరణం నెలకొల్పేందుకు రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపుర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటించడంపై అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మ విమర్శలు గుప్పించారు. విలేకరులతో మాట్లాడిన ఆయన రాహుల్‌గాంధీ మీడియా ద్వారా ప్రచారం పొందే ఉద్దేశంతోనే రాష్ట్రపర్యటనకు సిద్ధమయ్యారని ఆరోపించారు. రాష్ట్రానికి కావాల్సింది శాంతియుతమైన వాతావరణమే తప్ప రాజకీయ నాయకుల ప్రచారం కాదని దుయ్యబట్టారు. మణిపుర్‌లో శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ నేత రాష్ట్రానికి వెళ్లి ఆందోళనలకు ఆజ్యం పోస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితులను పార్టీకి అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్న రాహుల్ ప్రయత్నాలు ఫలించవని అన్నారు. రాజకీయ నాయకులెవరూ పర్యటన పేరుతో పరిస్థితులను తీవ్రతరం చేయకూడదని ఇలాంటివి దేశ భద్రతకు భంగం కలిగిస్తాయన్నారు. చుర్‌చంద్‌పుర్‌లోని సహాయ శిబిరాల్లో ఉన్న బాధితులను పరామర్శించేందుకు బయలుదేరిన రాహుల్‌కాన్వాయ్‌ని పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఆందోళనలు జరుగుతున్న సమయంలో రోడ్డుపై కాన్వాయ్‌లో వెళ్లడం కాంగ్రెస్ నేత భద్రతకు మంచిదికాదని హెలికాప్టర్ ద్వారా చుర్‌చంద్‌పర్‌కు చేరుకోవాలని సూచించారు. అయినా రాహుల్ మొండిగా రోడ్డుమార్గంలోనే ప్రయాణించారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

### నేటి నుంచి వారం పాటు

## యోగీ సర్కార్ 'వన్ ట్యాప్-వన్ ట్రీ క్యాంపెయిన్'



**లక్నో, జూన్ 30:** ఉత్తరప్రదేశ్‌లో అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం యోగీ ఆదిత్యనాథ్ సర్కార్ చర్యలు చేపడుతోంది. భారీ ఎత్తున సాగుతున్న అభివృద్ధి కారణంగా పర్యావరణానికి ఎలాంటి నష్టం లేకుండా అంతే భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతోంది. నేటి నుంచి వారం రోజుల పాటు రాష్ట్రంలో కోట్లాది మొక్కలు నాటే వన్ ట్యాప్-వన్ ట్రీ ప్రచారాన్ని యోగీ ఆదిత్యనాథ్ ప్రారంభించబోతున్నారు. ఉత్తర ప్రదేశ్ లోని యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం జులై 1 నుంచి రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 'ఒక కుళాయి-ఒక చెట్టు' ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఈ ద్విముఖ ప్రచారం గ్రీన్ కవర్‌ను విస్తరించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఏకకాలంలో కుళాయి నీటిని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. జులై మొదటివారంలో గ్రామీణ ప్రాంతాల్లో ఐదు లక్షలకుపైగా మొక్కలు నాటాలని, సురక్షిత మంచినీటిని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జులై 1 నుంచి 7వ తేదీల మధ్య జలసమితులు, ఇతర సంస్థలచే భారీస్థాయిలో ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించాలని యుపి ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా, బ్లాక్, గ్రామ పంచాయతీ స్థాయిలలో ప్లాంటేషన్ డ్రైవ్‌లను నిర్వహించే పనిని జల సమితులకు, ఇతర సంస్థలకు అప్పగించారు. సంస్థల సభ్యులు పర్యావరణ ఆధారిత కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే పర్యావరణం, నీటిని పొదుపు చేయడం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తారు. జలసమితులు కలుసిత నీటి వల్ల వచ్చే వ్యాధులు, నివారణ పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాయని, అలాగే వర్షపునీటిని సంరక్షించే పద్ధతులపై అవగాహన కల్పిస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. జల్-శక్తి మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం వర్త మానంపై శ్రద్ధ చూపుతుందన్నారు.

### 30 గంటల్లో 200 మిల్లీమీటర్ల వర్షపాతం

# భారీ వర్షాలకు తొమ్మిది మంది మృతి

## ఎనిమిది జిల్లాల్లో విధ్వంసం, తొమ్మిది జిల్లాలకు మళ్లీ హెచ్చరిక



**అహ్మదాబాద్,జూన్ 30:** భారీ వర్షాలు గుజరాత్‌లోనిఅనేక ప్రాంతాలను జలమయం చేసాయి. 200 మిల్లీమీటర్లమేర కురిసిన వర్షాలు గడచిన 30 గంటల్లో ఆ ప్రాంతాలప్రజలను అతలాకుతలంచేసాయి. వర్షాలకారణంగా వివిధ ప్రాంతాల్లో గడచిన రెండురోజుల్లో తొమ్మిది మంది చనిపోయారు. భారత వాతావరణశాఖ భవిష్యత్తు అంచనాలను పేర్కొంటూ శని, ఆది,సోమవారాల్లోకూడా వర్షాలుంటాయని ప్రకటించింది. జునాగధ్, జామ్‌నగర్, మోర్బి, కచ్, సూరత్, తాపి జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా సాధారణ జనజీవితం దుర్భరం అయింది. అనేక నగరాలు,పట్టణాల్లోకూడా లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి. గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం అనేక ప్రాంతాల్లో రోడ్లు కట్ అయ్యాయి. భారీ వర్షాలతో రోడ్లు కోతకు గురయ్యాయి. రాకపోకలకు వీలులేనివిధంగా మారాయి. మొత్తం 37 తాలుకాలు 100 మిల్లీమీటర్లకుపైబడిన వర్షపాతం నమోదయింది. తాపి జిల్లాలోని వ్యారా తాలూకాలో 299 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. వ్యారా తర్వాత జునాగధ్ సిటీలో 298, తాపిజిల్లాలోని వాలద్ తాలూకాలో 288, మహువా సూరత్‌లో 256, జామ్‌నగర్‌సిటీలో 236, సూరత్‌లోని బార్డోలిలో 223 మిల్లీమీటర్లు, జునాగధ్‌లోని మేందర్దాలో 207 మిల్లీమీటర్లు, తాపిజిల్లాలోని దోల్వాన్ ప్రాంతంలో 206 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రాష్ట్రంలో 15 తాలూకాల్లో 40 మిల్లీమీటర్లకుపైబడిన వర్షం నమోదుఅయింది.ఒక్క శుక్రవారం రోజే ఉదయం ఆరునుంచి రాత్రి 12 గంటల్లోపు భారీ వర్షం ప్రజలను కుదిపేసింది. జామ్‌నగర్‌జిల్లాలోని జామ్‌నగర తాలూకాలో 177 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. దీనితో జామన్‌నగర్ సిటీలో పెద్ద ఎత్తున వర్షపునీరు నిలిచిపోయింది. గాంధీనగర్, ఖేడా, అహ్మదాబాద్, ఆనంద్, వదోదర, భారుచ్, సూరత్, నవ్‌సారి, వసల్డ్ జిల్లాలో శనివారంనుంచి భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. అదే తీరు ఆది,సోమవారాల్లోకూడా ఉంటుందని తెల్పింది. గడచిన రెండుఒజుల్లో తొమ్మిది మందిచనిపోయారు. పంచమహాల్ జిల్లాలో నలుగురుచిన్నారులు మృతిచెందారు. ఆనంద్‌ప్రాంతంలో ఇద్దరుచనిపోయారు. వీరితోపాటు జామ్‌నగర్, అర్వాల్లి జిల్లాల్లో ఇద్దరు వర్షపునీటిలో కొట్టుకునిపోయారు. అమ్రేలిజిల్లాలోని లాఠి తాలూకాలో మరో మహిళ వర్షపునీటిలో కొట్టుకొనిపోయింది.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే ఉమ్మడి పౌరస్మృతి బిల్లు



**న్యూఢిల్లీ,జూన్ 30:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనేఉమ్మడి పౌరస్మృతి బిల్లును ప్రవేశపెట్టేందుకు ఎన్‌డిఎప్రభుత్వం సిద్ధంచేస్తోంది. ఇందుకోసం ఏర్పాటయిన పార్లమెంటరీ స్థాయీ ఒసఘం వచ్చేనెల మూడు గంటలకు సమావేశం అవుతోంది. లాకమిషన్ ప్రతినిదులు, న్యాయశాఖ ప్రతినిధులను హాజరయి తమ సిఫారసులను వెల్లడించాలనికోరింది. అలాగే స్థాయీ సంఘంలోని లీగల్‌ప్యానెల్ వారి అభిప్రాయాలను తీసుకుంటుంది. వివిధ వర్గాలకు చెందిన నిపుణులు అందించిన అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటుంది. ఇప్పటికిప్పుడు లాకమిషన్ తన నివేదికను అందచేసింది. ఈనెల 14వ తేదీనే లాకమిషన్ ఇందుకు సంబంధించి 56వేలకుపైగా వివిధ సిఫారసులు, అభిప్రాయాలు అందినట్లు కమిషన్ ఛైర్మన్ తెలిపారు. అయితే అనేక ముస్లిం సంఘాలు, అఃలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు కూడా ఉమ్మడిపౌరస్మృతిని వ్యతిరేకిస్తూ ముసాయిదాలను రూపొందించాయి. ఈ ముసాయిదాలను కూడా లాకమిషన్, స్థాయీ సంఘాలకు రెండుమూడురోజుల్లోనే అందచేస్తుంది. అఃలభారతీయ సంత్ సమితి కూడా తన ముసాయిదాను అందచేస్తోంది. ఈ సంఘం ఉమ్మడి పౌరస్మృతికి సానుకూలంగా స్పందించింది. ఈ బిల్లు అమలు ప్రాధాన్యత ఎంతో అవసరమని, తక్షణమే అమలుకావాల్సిన అవసరం ఉందని స్పష్టంచేసింది. ముస్లిం పర్సనల్ లాబోర్డు ప్రతినిధి నియాజ్ ఫరూఖీ మాట్లాడుతూ ఉమ్మడిపౌరస్మృతిని ఎంతమాత్రం అమలుచేయకూడదని, అంతకుముందు 21వ లాకమిషన్ నివేదికను కూడా పరిగణన లోనికి తీసుకోవాలని స్థాయీ సంఘానికి నివేదించారు. 140 కోట్ల జనాభాలో అందరినీ కవర్‌చేయలేదని, తగినంత వ్యవధిని కూడా ఇవ్వలేదని అన్నారు. ఎఐఎంపిఎల్‌బి వివిధ సంస్థలతో సుదీర్ఘంగా చర్చించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వివి ప్రతిపక్ష పార్టీలను కూడా సంప్రదించామని, మా డిమాండ్లను వారివద్దప్రస్తావించామన్నారు. పార్లమెంటులోప్రవేశపెడితే తీవ్రంగా వ్యతిరేకిస్తామని చెప్పారు.ప్రజాఫిర్యాదులు, న్యాయశాఖ,న్యాయం విభాగాలపై నియమించిన పార్లమెంటరీ స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా బీహార్ మాజీ డిప్యూటి సిఎం సుశీల్‌మోడీ వ్యవహరిస్తున్నారు. 30 మందిఎంపిలు ఈ కమిటీలో విభిన్నపార్టీలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. యుసిసిపై చర్చకు వీరందరికీ ఆహ్వానాలు పంపించి విధిగా హాజరుకావాలనికూడా స్థాయీ సంఘం ఛైర్మన్‌హోదాలో లేఖలురాసారు. బిఎస్‌పి ఎంపి మాలూక్‌నాగర్ తాను హాజరవుతానని చెప్పారు. బిఎస్‌పి వ్యతిరేకించడంలేదని స్పష్టంచేసారు. కమిటీ చీఫ్ సుశీల్‌మోడీ మాట్లాడుతూ సమావేశానికి ముందు మాట్లాడటం సహేతుకం కాదని అన్నారు.

మూడునాలుగురోజుల్లోనే

ఈ బిల్లుపై వివిధ వర్గాల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని ఒక తుది అభిప్రాయానికి రాగలమని అన్నారు. అన్నింటినీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లోనే పొందుపరుస్తామని మోడీ చెప్పారు.

# సిఎం రాజీనామాపై మణిపూర్‌లో హైడ్రామా

## రాజీనామాకు సిద్ధమై, వెనక్కి తగ్గిన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్



**ఇంఫాల్, జూన్30:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉద్రిక్త పరిస్థితులకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్ రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ నిర్ణయాన్ని మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకించడంతో చివరి నిమిషంలో ఆయన మనసు మార్చుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాను రాజీనామా చేయడంలేదని బీరేన్‌సింగ్ ట్విటర్‌లో వెల్లడించారు. ఈ క్రమంలోనే చించేసిన రాజీనామా పత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ రాజీనామా చేయనున్నట్లు ఈ ఉదయం నుంచి వార్తలు వచ్చాయి. మధ్యాహ్నం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ అనసూయ ఉకియ్‌తో భేటీ కానున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చాయి. ఈ వార్తలు బయటకు రాగానే సిఎం నివాసానికి మహిళా మద్దతుదారులు పోటెత్తారు. ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని నినాదాలు చేశారు. తాము సిఎంను వెళ్లనివ్వబోమంటూ మానవహారంలా ఏర్పడ్డారు. ఈ క్రమంలోనే మధ్యాహ్నం ఇంఫాల్‌లోని తన నివాసం నుంచి కాన్వాయ్‌లో బయటకు వచ్చిన సిఎం బీరేన్‌సింగ్ మద్దతుదారులకు అభివాదం చేశారు. అయితే కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా మహిళలు ఆయనను అడ్డుకున్నారు. దీంతో ఆయన తిరిగి తన నివాసం లోపలికి వెళ్లిపోయారు. ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఆయన తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఈ క్రమంలోనే చించేసిన రాజీనామా పత్రాలు కనిపించడం గమనార్హం. వీటిని మహిళా మద్దతుదారులు చించినట్లు కొన్ని వీడియోలు బయటికొచ్చాయి. సిఎం చేతుల్లోని రాజీనామా లేఖను లాక్కుని వారు చించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇంఫాల్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. రిజర్వేషన్ల విషయంలో మైతేయ్, కుకీల మధ్య వైరం మొదలైంది. ఈక్రమంలోనే మే 3వ తేదీన జరిగిన గిరిజన సంఘాభావ ర్యాలీ హింసాత్మకంగా మారడం ఘర్షణలకు బీజం వేసింది. అప్పటి నుంచి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. నేతల ఇళ్లకు నిప్పంటించడం, మూకదాడులకు పాల్పడటం వంటివి జరుగుతున్నాయి. దాదాపు 50 రోజులకు పైగా కొనసాగుతున్న అల్లర్లలో దాదాపు 120 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వేల మంది సైన్యం, ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు. పరిస్థితులు అదుపులోకి తెచ్చేందుకు ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధించారు. అయినా ఇప్పటికీ పలు చోట్ల అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన కేంద్రం ఉద్రిక్తతలను చల్లార్చేందుకు పలు కమిటీలు ఏర్పాటు చేసింది. మరోవైపు రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు ప్రభుత్వ వైఫల్యమే కారణమనే విమర్శలు వ్యక్తమవుతూన్నాయి. దీంతో బీరేన్‌సింగ్ రాజీనామా చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో అధిష్ఠానం ఆయనను వైదొలగాలని సూచించినట్లు వార్తలు వచ్చాయి.

# కేంద్రం 27వ విడత ఎన్నికల బాండ్ల జారీ

## ఎస్‌బిఐ శాఖల్లో జులై 3నుంచి 12వరకూ ఇష్యూ

**న్యూఢిల్లీ,జూన్ 30:** కేంద్ర ప్రభుత్వం శుక్రవారం 27వ విడత ఎన్నికల బాండ్ల జారీకి ఆమోదం తెలిపింది. వచ్చేనెల 3వ తేదీనుంచి ఈ బాండ్లు జారీ అవుతాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, తెలంగాణ, మిజోరమ్‌లలో ఎన్నికలు జరగనున్నందున అందుకు అనుగుణంగానే ఈ ఎన్నికల బాండ్లు జారీచేసేందుకునిర్ణయించింది. రాజకీయ పార్టీలకు నగదురూపంలో కాకుండా బాండ్లరూపంలో విరాళాలు ఇచ్చేందుకు వీలుగా ప్రత్యామ్నాయ మార్గం కింద ఎలక్టోరల్ బాండ్లను ఎన్‌డిఎప్రభుత్వం అమలుకు తెచ్చినసంగతి తెలిసిందే. భారతీయ స్టేట్‌బ్యాంకు ఇందుకు సంబంధించి బాండ్లను జారీచేస్తుంది. జులై 3నుంచి 12వ తేదీవరకూ 29 అధీకృత శాఖల్లో ఈ ఎన్నికల బాండ్లు అమలులో ఉంటాయి. మొదటిసారిగా 2018 మార్చి 1నుంచి 10వరకూ జారీ అయ్యాయి. బెంగళూరు, లక్నో, సిమ్లా, డెహ్రాడూన్, కోల్‌కత్తా, గువాహతి, చెన్నై, పాట్నా, న్యూఢిల్లీ, చండీఘర్, శ్రీనగర్, గాంధీనగర్, భోపాల్, రాయ్‌పూర్, ముంబయి ఎస్‌బిఐ శాఖల్లో వీటిని జారీచేస్తారు. దేశంలో ఈ బాండ్ల జారీకి ఒకే ఒక్క బ్యాంకుగా భారతీయ స్టేట్‌బ్యాంకునిలిచింది. జారీచేసిన తేదీనుంచి 15రోజుల్లోపు వాటిని నగదురూపంలోకి మార్చుకోవాలి లేదా బ్యాంకుల్లో సంబంధిత పార్టీ ఖాతాకు జమచేసుకోవాల్సి ఉంటుంది. గడువు మగిసిన తర్వాత బాండ్లు డిపాజిట్‌చేసినా ఎలాంటి చెల్లింపులు ఉండవు.

భారతీయ పౌరులు,ల లేదా వారి సంస్థలు, భారత్‌లోస్థాపించిన వ్యవస్థలు ఈ బాండ్లను కొనుగోలుచేసేందుకు అర్హులని కేంద్రం ప్రకటించింది. రిజిస్టరు అయిన రాజకీయ పార్టీలు గడచిన లోక్‌సభ ఎన్నికలు, లేదా అసెంబ్లీ ఎన్నికల్లో ఒకటిశాతంకు తక్కువకాకుండా ఓట్లను సాధించినట్లయితే ఆ పార్టీలు మాత్రమే ఎన్నికల బాండ్లరూపంలో నిధులు స్వీకరించేందుకు అర్హత కలిగి ఉంటాయని ఎన్నికల సంఘం ప్రకటించింది.

# మంత్రి డిస్మిస్ ఉత్తర్వులు ప్రస్తుతానికి పెండింగ్

## అటార్నిజనరల్‌ను సంప్రదించిన గవర్నర్ కార్యాలయం



**చెన్నై, జూన్ 30:** తమిళనాడులో అరెస్టు అయిన అబ్కారీశాఖ మంత్రి సెంథిల్‌బాలాజీని మంత్రివర్గంనుంచి డిస్మిస్‌చేసిన ఉత్తర్వులను ప్రస్తుతానికి గవర్నర్ కార్యాలయం పెండింగ్‌లో ఉంచింది. తమిళనాట రాజకీయాల్లోనే మొదటిసారిగా ముఖ్యమంత్రిని ఎంతమాత్రం సంప్రదించకుండా గవర్నర్ ఒక మంత్రిని డిస్మిస్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని తాము సుప్రీంకోర్టుకువెళతామని తమిళనాడుముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. రాజ్యాంగంలో గవర్నర్‌కు ముఖ్యమంత్రిని సంప్రదించకుండా ఉత్తర్వులు ఏకపక్షంగా జారీచేసే అధికారాలు ఎక్కడా లేవనిగవర్నర్ ఉత్తర్వులను సవాల్‌చేస్తామని ప్రకటించారు. అలాగే సెంథిల్ బాలాజీ ప్రస్తుతంక్రిమినల్ కేసుల్లో ఉన్నారని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయనపై మనీలాండరింగ్‌కేసులు నమోదుచేసినందున మంత్రిపదవిలో కొనసాగేందు అనర్హుడని పేర్కొంటూ బాలాజీని మంత్రివర్గంనుంచి డిస్మస్‌చేస్తు గవర్నర్ ఆర్‌ఎస్ రవి ఉత్తర్వులు జారీచేసారు. అయితే భారీ ఎత్తున నిరసన ఎదుర్కొన్న గవర్నర్ తర్వాత అటార్నిజనరల్‌ను కూడా సంప్రదించడం, న్యాయకోవిదుల సలహామేరకు ప్రస్తుతం ఆ ఉత్తర్వులను అమలుకాకుండా అలాగే ఉంచుతున్నట్లు గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతానికి మంత్రివర్గంలో బాలాజీ కొనసాగుతున్నట్లే భావిస్తామని వెల్లడించింది. అయితే తమిళనాడు ప్రభుత్వం మాత్రం వాస్తవ ఉత్తర్వులను బేఖాతరుచేస్తామని, అంతేకాకుండా సుప్రీంకోర్టులో సవాల్‌చేస్తామని ప్రకటించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ గవర్నర్‌కు మంత్రిని డిస్మిస్‌చేసే అధికారాలు లేవని, తాము న్యాయపరంగా సవాల్ చేస్తామన్నారు. డిఎంకె నేత ఎ శరవణన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని తక్కువచేసి చూస్తున్నారని విమర్శిస్తూ రాష్ట్ర గవర్నర్‌కు రాజ్యాంగమే ఒక బైబిల్, గీత, ఖురాన్ వంటిదని అటువంటిది రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మంత్రిని ఎలా డిస్మిస్‌చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆయన రాజకీయ మాస్టర్లనుప్రసన్నంచేసుకునేందుకే ఉత్తర్వులు జారీచేసారని, ఆయన ఉత్తర్వులు చెత్తబుట్టలోకే వెళతాయని డిఎంకెనేత ఎద్దేవాచేసారు.

# అల్లర్లతో అట్టుడికిపోతున్న ఫ్రాన్స్

## 875 మంది అరెస్టు, 249 పోలీసులకు గాయాలు

**పారిస్,జూన్ 30:** పారిస్‌లో చెలరేగిన అల్లర్లలో ఇప్పటివరకూ 875 మందిని అరెస్టుచేసారు. నిరసనకారులు పోలీసులతో అనేక నగరాల్లో ఘర్షణలకు దిగారు. పాఠశాలలు, షాపులు, బ్యాంకులను దగ్ధంచేస్తూ భారీ విధ్వంసం సృష్టించారు. వీరిలో అత్యధికులు 14 నుంచి 18 ఏళ్లలోపువారే. రాత్రికిరాత్రే రెచ్చిపోవడంతో అందరినీ ఫ్రాన్స్‌పోలీసులు అరెస్టులుచేసారు. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకూ 249 మందిపోలీసులు కూడా గాయపడినట్లు తేలింది. అధ్యక్షుడు బ్రెస్సెల్స్ ట్రిప్‌లో ఉన్నప్పటికీ కుదించుకుని వెంటనే ఫ్రాన్స్‌కు తిరిగివచ్చారు. పోలీసులు ఒక టీనేజర్‌ను కాల్చివేసారన్న ఒక్కసంఘటనతోనే ఫ్రాన్స్ అల్లర్లతో అట్టుడికిపోయింది. అంతర్గతవ్యవహారాలమంత్రి గెరాల్డ్ డార్మనిన్ మాట్లాడుతూ 40వేల మంది అధికారులు ఎలైట్ రైడ్, జిఐజిఎన్‌యూనిట్లను రంగంలోకి దించామని, అశాంతిని కట్టడిచేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలనికోరినట్లు తెలిపారు. అయితే నిరసనకారులు మున్సిపల్ భవనాలు, టౌన్‌హాళ్లు, లైబ్రరీలు వంటి వాటిని మార్సెల్లీలో భారీ ఎత్తున దగ్ధంచేసినట్లు పోలీసులు గుర్తించారు. రానున్న రోజుల్లో పట్టణప్రాంతాల్లో ఈ హింస మరింతగా కొనసాగేటట్లు కనిపిస్తోంది. ప్రభుత్వ చిహ్నాలు, పోలీసులపైనే వీరి దమనకాండను కొనసాగించాలని ఆందోళనకారులు టార్గెట్‌గాపెట్టుకున్నారు.

17 ఏళ్ల నాహెల్ అనేయువకుడిని నాన్‌టెర్రెలో పోలీసులు కాల్చిచంపారన్న ఆరోపణలతో ఈ అల్లర్లుప్రారంభం అయ్యాయి. అప్పటికే సుదీర్ఘకాలంగా పోలీసులు హింసపై అందుతున్న ఫిర్యాదులకు తోడు ఒక్కసారిగా వర్ణవివక్ష ఆందోళనలు పెరిగిపోయాయి. పోలీస్ శాఖలోకూడా వర్ణవివక్ష ఎక్కువ ఉందన్న ఆరోపణలున్నాయి. హత్యకు గురయిన నాహెల్ తల్లి మౌనియా మాట్లాడుతూ తాను పోలీసులను నిందించలేనని, తన కుమారుడిని పొట్టనపెట్టుకున వ్యక్తినే తాను శపిస్తానని చెప్పింది. 38 ఏళ్ల అధికారి ఇందుకు బాధ్యుడని ఆమె వెల్లడించింది. అకారణంగా తన కుమారుడిని అదుపులోకి తీసుకుని హింసించారని, ఒకవిధంగా చెప్పాలంటే మానవ వధను నిర్వహించారని ఆమె ఆరోపించింది.

### టైటాన్ పేలిపోయి పదిరోజులైనా కాలేదు

## టైటానిక్ శకలాలు చూసొద్దాం రండి అంటూ యాడ్ ఇచ్చిన ఓషన్ గేట్!



**వాషింగ్టన్, జూన్ 30:** మునిగిపోయిన టైటానిక్ ఓడను చూసేందుకు వెళ్లి సముద్ర గర్భంలో టైటాన్ మినీ జలాంతర్గామి పేలిపోయిన విషయం విదితమే. ఈ ఘటన జరిగి 10 రోజులైనా కాలేదు, ఇంకా శకలాల వెలికితీత, దర్యాప్తు కొనసాగుతోంది. ఇంతలోనే మళ్లీ టైటానిక్ శకలాలు చూసొద్దాం రండి' అంటూ ఓషన్ గేట్ సంస్థ ప్రకటన ఇచ్చింది. వచ్చే యేడాది రెండు ట్రిప్‌లు నిర్వహిస్తున్నామని ఓషన్‌గేట్ తమ వెబ్‌సైట్‌లో యాడ్ ఇచ్చింది. ఓషన్ గేట్ వెబ్‌సైట్ ప్రకారం, 2024 జూన్ 12వ తేదీ నుంచి జూన్ 20 మధ్య, అలాగే జూన్ 21 నుంచి జూన్ 29 మధ్య రెండు ట్రిప్పులు ప్లాన్ చేసినట్లు ఓషన్‌గేట్ కంపెనీ ఆ ప్రకటనల్లో పేర్కొంది. టిక్కెట్ ధరను 2,50,000డాలర్లుగా ప్రకటించింది. అయితే అది టైటాన్‌లోనా? ఇంకో సబ్‌మెర్సిబుల్‌లోనా? అనేది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. పైగా సబ్ పైలట్ పొజిషన్ కోసం కూడా యాడ్ ఇచ్చింది. అమెరికాకు చెందిన టూరిజం కంపెనీ ఓషన్‌గేట్..ఇటీవల టైటానిక్ ఓడ దగ్గరికి కొందరిని తీసుకెళ్లింది. అయితే సముద్రంలో జరిగిన ప్రమాదంలో ఐదుగురు చనిపోయారు. కంపెనీ సిఇఒ స్టాక్‌టన్ రష్ కూడా దుర్మరణం పాలయ్యారు. కానీ అనూహ్యంగా కంపెనీ మళ్లీ టైటానిక్ టూర్‌ను నిర్వహించేందుకు రెడీ కావడంతో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇక టైటాన్ మినీ జలాంతర్గామి శకలాలను సముద్ర గర్భం నుంచి ఒడ్డుకు చేర్చినట్లు అమెరికా కోస్ట్‌గార్డ్ దళాలు వెల్లడించాయి.

# యుద్ధభూమిలో తాపీగా శాండ్‌విచ్‌తో యువకుడి మజా!



**పారిస్, జూన్30:** పోలీసుల కాల్పుల్లో 17 యేళ్ల యువకుడి మరణం ఫ్రాన్స్ మొత్తాన్ని కల్లోలం చేస్తోంది. దాదాపు రెండు రోజులుగా దేశం మొత్తం ఆందోళనలు మిన్నంటాయి. పారిస్ శివార్లలో డిఫెన్స్ డిస్ట్రిక్ట్ వద్ద నాంటెర్రే అనే ప్రదేశంలో నిన్న నిరసనకారుల, పోలీసుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ సమయంలో ఆందోళనకారులు అక్కడే ఉన్న సామగ్రికి నిప్పు పెట్టి భద్రతా దళాలపైకి గాజుసీసాలు, రాళ్ల వంటివి విసిరారు. అదే సమయంలో భద్రతా దళాలు కూడా ఓ భవనం వద్దకు చేరి ఆందోళనకారులను అదుపు చేసే యత్నాలు చేశాయి. ఈ గొడవ జరుగుతున్న ప్రదేశం మధ్యలో రోడ్డుపై ఉన్న ఓ గట్టుపై కూర్చొని ఓ వ్యక్తి తాపీగా శాండ్‌విచ్ ఆరగిస్తున్నాడు. ఘర్షణలో గాయపడతాననే భయం అతడిలో ఏ మాత్రం లేదు. అతడికి కొన్ని అడుగుల దూరంలోనే ఆందోళనకారులు నిప్పుపెట్టారు. ఈ తతంగం మొత్తాన్ని సమీప భవనంపై నుంచి ఓ వ్యక్తి చిత్రీకరించి ఆన్‌లైన్‌లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. పోలీసు కాల్పుల్లో నహేల్ అనే అల్జీరియా యువకుడి మరణం తర్వాత తలెత్తిన అల్లర్లుకొనసాగుతున్నాయి. ఘటన జరిగిన నాటి రాత్రి పారిస్ శివారు ప్రాంతాల్లోనే చోటుచేసుకున్న ఈ అల్లర్లు దేశమంతా పాకాయి. పలు భవనాలు, వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఆందోళనల్లో పాల్గొన్న వారిలో యువతే ఎక్కువగా ఉన్నారు. దీంతో పారిస్ శివారులోని క్లామర్ట్ పట్టణంలో కర్ఫ్యూ విధించారు. మరోవైపు యువకుడిపై కాల్పులు జరిపిన పోలీసు అధికారి ప్రాసిక్యూషన్ ప్రారంభమైంది. అతడిపై హత్యాభియోగాలు నమోదయ్యాయి. ఆందోళనకారులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో పాఠశాలలకు, పోలీస్ స్టేషన్లకు, టౌన్‌హాల్స్‌కు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెట్టారు. దాదాపు 100 ప్రభుత్వ భవనాలకు నష్టం వాటిల్లింది.

# ఇంటర్నెట్ బంద్ రూ.15,590 కోట్ల నష్టం!

**ఇంఫాల్, జూన్ 30:** ఇటీవల మణిపూర్, పంజాబ్‌లో అల్లర్ల కారణంగా కొద్దిరోజులు ఇంటర్నెట్ బంద్ చేయడం వల్ల భారత ఆర్థికవ్యవస్థకు 2023 ప్రథమార్థంలో దాదాపు రూ.15,590 కోట్లు నష్టం వాటిల్లిందని ఒక నివేదిక తెలిపింది. అలాగే దాదాపు రూ.968 కోట్ల విదేశీ పెట్టుబడులను కోల్పోవడంతో పాటు, 21వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోయారని ఇంటర్నెట్ సొసైటీ అభివృద్ధి చేసిన నెట్‌లాస్ నివేదిక పేర్కొంది. తరుచూ ఇలా ఇంటర్నెట్ బంద్ చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని సొసైటీ తెలిపింది. ఇక ప్రాంతంలో అల్లర్లు, గొడవల సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి అవుతుందని భావించి ప్రభుత్వాలు కొద్దికాలం పాటు ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తాయి. దీంతో ఇంటర్నెట్ లేని కాలంలో నిరుద్యోగిత పెరిగి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కోల్పోయి, వ్యాపారులకు, కస్టమర్లకు మధ్య కమ్యూనికేషన్ తగ్గి ఆర్థిక నష్టాలు పెరుగుతాయని నివేదిక తెలిపింది. దేశ ఆర్థిక వ్యవస్థ, పౌర సమాజం, ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలపై అవి కలిగించే నష్టాన్ని బట్టి ఇంటర్నెట్ షట్‌డౌన్‌లను అముల చేయకుండా చూడాలని సంస్థ ప్రభుత్వాలను కోరింది. ఇంటర్నెట్ సొసైటీ అనేది ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ బంద్ కారణంగా సంభవించే ఆర్థిక పరిణామాలను అంచనా వేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా భారత్ పదే పదే ఇంటర్నెట్ షట్‌డౌన్‌లను చేయడం ద్వారా తన స్వంత ఆర్థిక పురోగతిని అడ్డుకునే ప్రమాదం ఉందని సొసైటీ పేర్కొంది.

## హెచ్ఎఐ జనరల్ సెక్రటరీగా జగన్‌మోహన్‌రావు

జాతీయ హ్యాండ్‌బాల్ సంఘంలో కీలక బాధ్యతలు



జగన్మోహన్‌రావు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేటర్ అరిశనపల్లి జగన్మోహన్ రావు భారత హ్యాండ్‌బాల్ సంఘం (హెచ్ఎఐ) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జాతీయ హ్యాండ్‌బాల్ హోదాపై ఏడాదికిపైగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెరదించారు జగన్మోహన్‌రావు.. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ), భారత క్రీడా మంత్రిత్వశాఖ సహా ఆసియా హ్యాండ్‌బాల్ సమాఖ్య, అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ సమాఖ్యను ఏకతాటిపైకి తీసుకురావడానికి విశేష కృషిచేశారు. దేశంలో హ్యాండ్‌బాల్ అభివృద్ధే ఏకైక ఎజెండా వివాదాలకు ముగింపు పలికారు. ఇటీవల జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన భారత హ్యాండ్‌బాల్ సంఘం (హెచ్ఎఐ) ఎన్నికల్లో జగన్మోహన్‌రావు జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దిగ్విజయ్‌సింగ్ చౌతాలా (హర్యానా ) అధ్యక్షుడిగా, ఖుస్బూ చౌదరి (ఢిల్లీ ) సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. భారత ఒలింపిక్ సంఘం (మాజీ కోశాధికారి ఆనందీశ్వర్‌పాండే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు.

మధ్యమానేరు జలాశయంలో దూకి

## తల్లి, ముగ్గురు పిల్లల ఆత్మహత్య

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో ఓ తల్లి తన పిల్లలతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరిని కలచివేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో శుక్రవారం ముగ్గురు పిల్లలతో సహా తల్లి మృతదేహాలను పోలీసులు భయటకు తీయించారు. వేములవాడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన రజిత కరీంనగర్‌కు చెందిన మహమ్మద్ అలీని ప్రేమించి వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు మహమ్మద్ అయాన్ (7) అసరాజా బిన్ (5), 14 మాసాల ఉస్మాన్‌లున్నారు. తల్లి రజితతో పాటు ముగ్గురు పిల్లలు కలిసి మద్యమానేరు జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకోగా మృతదేహలు పైకితేలడంతో పోలీసులు వచ్చి మృతదేహాలను బయటకు తీశారు. ప్రేమించి వివాహం చేసుకున్న తల్లి రజిత ముగ్గురు పిల్లలు ఆత్మహత్య చేసుకోవడం జిల్లాలో విషాదం నింపింది. భర్త వేధింపులతోనే రజిత ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటుందని బావిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రియల్ ఎస్టేట్ స్కామ్ చేయలేదని నిరూపించే దమ్ముందా?

మంత్రి కెటిఆర్‌పై వైఎస్ షర్మిల ఆగ్రహం

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కెటిఆర్‌పై వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నదొర కెటిఆర్‌గారూ.. వైఎస్సార్ ఇమేజ్ ప్రో పూర్, ప్రో ఫార్మర్, ప్రో అగ్రికల్చర్ అయితే కెసిఆర్‌కు ఉన్న ఇమేజ్ యాంటీపూర్, కెసిఆర్ ఒక యాంటీ ఫార్మర్, కెసిఆర్ పాలన యాంటీ యూత్, కెసిఆర్ ప్రభుత్వం యాంటీ ఉమెన్, కెసిఆర్ అంటే యాంటీ మైనార్టీస్, కరప్షన్ అంటే కెసిఆర్, కెసిఆర్ అంటే కరప్షన్, నాగలోకానికి నక్కకు ఎంత తేడా ఉందో, వైఎస్సార్ పాలనకు కెసిఆర్ పాలనకు అంత తేడా ఉందన్నారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో రాష్ట్ర సమతుల్య అభివృద్ధి అని చెప్తున్న కెటిఆర్‌కు ఓ సవాల్ విసిరారు. మీ తండ్రి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల స్కాం, మీ చెల్లి కవిత లిక్కర్ స్కాం, మీరు రియల్ ఎస్టేట్ స్కాం చేయలేదని, మీరు సుద్దపూసలని నిరూపించుకునే దమ్ముందా అంటూ ప్రశ్నించారు.

## మహారాష్ట్రలో 14 అగ్రిహాబ్‌ల లైసెన్సుల రద్దు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్న 14 అగ్రి హాబ్‌ల లైసెన్సులను రద్దు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ శాఖ అధికవర్గాల వివరా ప్రకారం ఖరీఫ్ పంటల నాట్లు ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదు. వర్షం కురుస్తున్న సమయంలో రద్దీని తట్టుకునేందుకు రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను కొనుగోలు చేస్తున్నారు. అయితే కొన్ని అగ్రి హాబ్‌లలో అనుమతి లేని, నాసిరకం విత్తనాలను విక్రయిస్తున్నారు. ఈ విత్తనాల్లో మొలకెత్తే రేటు సందేహాస్పదంగా ఉండడంతో రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో వాటిలో విక్రయిస్తున్న విత్తనాలను పరీక్షలకు పంపగా అవి నాసిరకంగాను, అనుమతి లేనివిగాను తేలింది. అలాగే నాసిరకం ఎరువులు విక్రయిస్తున్న మరో తొమ్మిది అగ్రి హాబ్‌లపై వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎరువులతో పాటు, మరికొన్ని కేంద్రాల్లో నాణ్యత లేని పురుగుమందులను కూడా అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం, మొలకెత్తే రేటు తక్కువ ఉన్న విత్తనాలు, నాసిరకం ఎరువులు, పురుగుమందులను విక్రయిస్తున్న 14 అగ్రిహాబ్‌ల లైసెన్సులను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



## బిసిలకు అన్యాయం చేసే పార్టీల భరతం పడతాం

జులై 25న చలో ఢిల్లీ : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసి బిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ,కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 25న ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కాచిగూడలో గుజ్జ సత్యం, లాల్‌కృష్ణల అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ -పార్లమెంట్ ఎన్నికలల్లో బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు 50శాతం టికెట్లు ఇవ్వాలని లేకుంటే బిసిలకు అన్యాయం చేసే పార్టీలను బరతం పడతామని హెచ్చరించారు. అన్నిరాజకీయ పార్టీలు బిసిలను ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నారని రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా 75సంవత్సరాలుగా అన్యాయం చేస్తున్నారన్నారు. జెండాలు మోసుకుంటూ ,జిందాబాద్‌లు కొట్టే విధంగా బిసిలను వాడుకుంటున్నారన్నారు. రాజకీయరంగంలో బిసిల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసిందన్నారు. 56శాతం జనాభా కలిగిన బిసిల ప్రాతినిధ్యం రాజకీయాల్లో ఎలా ఉందో దీన్ని బట్టి అర్థవవుతుందన్నారు. బిసిల అభివృద్ధికి మండల్ కమిషన్ 40సిఫార్సులు చేస్తే కేవలం రెండు సిఫారసులు మాత్రమే అమలు చేశారని మిగత 38 సిఫార్సులను ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. రాజ్యాంగబద్ధమైన కమిషన్ సిఫార్సులకు విలువలేదా ? పేద కులాలు అభివృద్ధి చెందకూడదా అని, 70కోట్ల మంది ఉన్న బిసికులాలను అభివృద్ధి చేయకపోతే ఈదేశం అగ్రదేశంగా ఎలా రూపుదిద్దుకుంటుందని ప్రశ్నించారు. కేంద్రం ఇప్పటికైనా స్పందించి బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జనగణనలో కులగణన చేపట్టాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నివాస్, నీలం వెంకటేష్, రాజేందర్, చౌటుపల్లి సురేష్, కిరణ్, అనంతయ్య, సతీష్, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలు

తెలంగాణ గిరిజన సంఘం

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సుదీర్ఘకాలం గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితంగానే నేడు ప్రభుత్వం 4 లక్షల ఎకరాలపై హక్కు పత్రాలను ఇస్తోందని తెలంగాణ గిరిజన సంఘం స్పష్టం చేసింది. పోడు పోరాటంలో గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులపై పెట్టిన కేసులను అన్నింటిని ఎత్తివేయాలని ఆదిఫాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించడాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధర్మానాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గిరిజనులు ఇతర పేదలు 13 లక్షల ఎకరాల్లో పోడు భూములను సాగు చేస్తున్నారని.. అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 ప్రకారం వారందరికీ హక్కులు కల్పించాలని గత 9 సంవత్సరాలుగా గిరిజనులు, గిరిజన సంఘాలు విరోధంగా పోరాటం నిర్వహించాయని గుర్తు చేశారు. పోరాటాల అనంతరం రాష్ట్రంలో 11.50 లక్షల ఎకరాలపై హక్కు పత్రాలు కల్పిస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారని.. కానీ నేడుకేవలం 4 లక్షల ఎకరాలపై 1.51 లక్షల మంది గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం అన్యాయమన్నారు. మరో 7.50 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# భద్రాద్రి జిల్లాలో పోడు సంబురం

శతాబ్ద సమస్యను దశాబ్దంలోనే పరిష్కరించిన ఘనుడు కెసిఆర్

పోడు పట్టాల పంపిణీలో మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ సుగుణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అర్హులైన పోడు రైతులకు భూమి హక్కు పట్టాలను వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ... పోడు పట్టాలు పొందిన రైతులు నేడు అన్న దాతలు అయ్యారని అన్నారు. ఎన్నోయేళ్ల నాటి సమస్య పరిష్కారంతో పోడు రైతులు రైతులయ్యారని, పోడు గోడుకు నేటి నుంచి వీడ్కోలని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 4లక్షల 6 వేల పట్టాలు ఇస్తుంటే ఒక్క భద్రాద్రి జిల్లాలోనే 1,51,195 ఎకరాలకు హక్కు పత్రాలు ఇస్తున్నట్లు చెప్పారు. పట్టాతో నేటి ప్రభుత్వం ద్వారా పదిరకాల సేవలు పొందడానికి అర్హులయ్యారని అన్నారు. కొత్తగూడెంలో 4,541 మందికి 15,311.27 ఎకరాలు, భద్రాచలంలో 6,515 మందికి 16,211.02 ఎకరాలు, ఇల్లెందులో 12,347 మందికి 36,588.37 ఎకరాలు, పినపాకలో 9,418 మందికి 52,438.39 ఎకరాలు, అశ్వారావుపేటలో 9,418 మందికి 28.817.15 ఎకరాలు, వైరాలో 1,812 మందికి 4826.40 ఎకరాలు, జిల్లాలో మొత్తం 50,595 మందికి పోడు రైతులకు 1,51,195 ఎకరాలు పంపిణీ చేశారు. కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం అని, పోడు భూముల పట్టాలు పంపిణీ ప్రక్రియ నేడు పండుగ వాతావరణంలో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టాలు అందుకోవడం వల్ల మీకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ధరణిలో మీ పేరు ఎక్కడం, మీకు పాస్‌బుక్ రావడం, ఎకరాకు రూ.10 వేలు రైతులబంధు డబ్బులు పడటం, ఉచిత విద్యుత్, ఏ కారణంతోనైనా రైతు చనిపోయినా రైతుబీమా కింద రూ.5 లక్షలు, అటవీ అధికారుల వేధింపులు ఉండవన్నారు. గిరిజనుల సంక్షేమం హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో 50 కోట్లతో గిరిజన, బంజారా భవనాలను నిర్మించడం జరిగిందని అన్నారు. 22 మహిళా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలకు నేడు పోడు పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గిరిజనులకు ఎంతో విలువైన భూములు పట్టాలు ఇచ్చి యజమానులను చేస్తున్నామన్నారు. గిరిజన ప్రజలతో తనకు సన్నిహితం ఉందని, నేను ఈ ప్రాంత వాసినేనని చెప్పారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ... పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. యేళ్లనాటి సమస్యను పరిష్కారం చేసిన మంచిరోజని సమస్యను పరిష్కరించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్, జిల్లాకలెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.




రైతులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్

## కుటుంబాన్ని వదులుకునే వారే బిజెపికి ఓటు వేయండి

టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** కుటుంబాన్ని వదులకునే వారే బిజెపికి ఓటు వేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బండి సంజయ్ మాటలు వింటుంటే ఆయన మైండ్ బ్లాంక్ అయినట్లు అనిపిస్తుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఫెవికాల్ బంధం, కాంగ్రెస్ కిరాణ దుకాణం అంటున్నారన్నారు. ఆసలు ఆయన మెదడు పనిచేయడం లేదన్నారు. కాంగ్రెస్ కిరాణ దుకానం అయితే కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేర్చుకున్న బిజెపికి వారికి ఏమి చెల్లించిందని ప్రశ్నించారు. మీరు చేరికల గురించి చిల్లర మాటలను మాట్లాడవద్దన్నారు. మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి చేసిన ట్వీట్ బిజెపి పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. మోడి కూడా మతి స్థిమితం తప్పి మాట్లాడుతున్నారు. కుటుంబాన్ని వదులుకునే వారే బిజెపికి ఓటు వేయండని నేను పిలుపు ఇస్తున్నా అన్నారు.

## దళిత నేతలపై ఎందుకు వివక్ష?

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** నిన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న, నేడు ఉద్యమకారుడు సాయిచంద్ దళిత నేతలపై అదే కక్ష, అదే వివక్ష చూపుతున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దళిత నేతలపై అదేవివక్ష చూపుతున్నారని, అధికార లాంచనాలతో అంత్యక్రియలకు ఈ బిడ్డలు అర్హులు కాదా అంటూ ప్రశ్నించారు. ఏపి ప్రముఖులకు, ఆఖరికి నిజాం వారసుడి అంత్యక్రియలకు ఇచ్చిన గౌరవం తెలంగాణ కోసం బతుకులను ధారపోసిన ఈ దళితనేతలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.




సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు, నానిరాజు తదితరులు

## 4న అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు వేడుకలు

హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గతేడాది జులై 4న ప్రారంభమైన అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలను జులై 4న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు దిక్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు పేరిచర్ల నాగరాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతేడాది భీమవరంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహ ఆవిష్కరణతో సంవత్సరంపాటు ఉత్సవాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈవేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గవర్నర్ భీష్మ భూషణ్ హరిచందర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి హాజరై అల్లూరికి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగిందన్నారు.

తర్వాత దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించామని ఈనెల 4న ముగింపు వేడులకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈవేడుకలకు ముఖ్యఅతిధిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ,తెలంగాణ సిఎం కెసిఆర్, గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని క్షత్రియులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నడిపెల్లి నానిరాజు, కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్‌కు మిల్లర్లు రూ.2 వేల కోట్లు బకాయి

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి మిల్లర్లు 2,072 కోట్ల రూపాయల మేర బకాయిలు చెల్లించాల్సి ఉంది. 2019 యాసంగి నుండి 2022 యాసంగి వరకూ సిఎమ్మార్ కింద ఇవ్వాల్సిన బియ్యానికి సంబంధించి ఈ బకాయిలు ఉన్నాయి. 2019-20 నుండి 2021-22 సంవత్సరాల వరకూ సిఎమ్మార్ కింద తెలంగాణ ప్రభుత్వానికి 2,072 కోట్ల రూపాయల విలువైన 5.83 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో డిఫాల్ట్ అయిన మిల్లర్ల నుండి పూర్తిగా రికవరీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా బకాయిలను 25 శాతం జరిమానాతో చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మొత్తం బియ్యాన్ని లేదా దానికి విలువైన నగదును 25 శాతం జరిమానాతో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లుల నుండి వసూలు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది.

# నేటి నుంచి టి-డయాగ్నొస్టిక్ కేంద్రాల్లో 134 టెస్టులు

- కొత్తగా 8 జిల్లాల్లో పాథాలజీ.. 16 జిల్లాల్లో రేడియాలజీ హబ్‌ల ఏర్పాటు
- నేడు రంగారెడ్డి జిల్లాలో ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీ- డయాగ్నస్టిక్స్ సేవలు మరింత విస్తరించనున్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ- డయాగ్నస్టిక్స్ ద్వారా ఉచితంగా 57 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పరీక్షల సంఖ్యను 134కు పెంచారు. దీంతోపాటు కొత్తగా 8 జిల్లాల్లో పథాలజీ ల్యాబ్‌లు, 16 జిల్లాల్లో రేడియాలజీ ల్యాబులు సిద్ధమయ్యాయి. వీటిని నేడు(శనివారం) వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లోని జిల్లా దవఖానా నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. కొత్తగా అందుబాటులోకి రానున్న టెస్టుల్లో ప్రైవేటు ల్యాబ్‌ల్లో రూ. 500 నుంచి రూ. 10వేల వరకు ఖరీదు చేసే పరీక్షలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ దవఖానాలపై నమ్మకంతో వచ్చే రోగులకు ఒక్క రూపాయి ఖర్చు కాకుండా పరీక్షలు జరగాలన్నా సీఎం కేసీఆర్ రూపకల్పన చేసిన సంగతి తెలిసిందే. 2018 జనవరి నుంచి ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పీహెచ్‌సీ నుంచి అన్ని స్థాయిల దవఖానాల్లో ఉచిత పరీక్షలు ప్రారంభం అయ్యాయి. 57 రకాల పథాలజీ(రక్త, మూత్ర) పరీక్షలతోపాటు ఎక్స్‌రే, యూసీజీ, ఈసీజీ, 2డీ, ఈకో, మామోగ్రామ్ వంటి రేడియోలజీ పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి.

# సంస్కృతీ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

- త్రిదండి దేవనాథ రామానుజ జీయర్‌స్వామి

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జూన్ 30, ప్రభాతవార్త :** ఆచార నియమాలు, విలువలతో పాటు సంస్కృత సాంప్రదాయాలను నేటి తరంతోపాటు భవిష్యత్ తరాల వారికి అందించే విదంగ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆకాంక్షించారు. శ్రీ వైష్ణవ సేవా సంఘం, సత్సంప్రాధాయ పరిరక్షణ సభ ట్రస్ట్, ఉభయ వేదాంత పండిత పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్‌బినగర్‌లో శుక్రవారం సాయంత్రం ఉభయ వేదాంత పండిత సభలు శ్రీ వైష్ణవ సేవా సదనంలో ప్రారంభమయ్యాయి. ఈ సభలకు జీయర్‌స్వామి హాజరై మాట్లాడుతూ ప్రతి మానవుడు తన జీవిత కాలంలో మూడు రుణాలను తప్పక తీర్చుకోవాలని, అందులో దైవ రుణం, పితృ ఋణం, గురువు రుణం ఉండాలని అన్నారు. నేటి ఆధునిక యుగంలో చిన్న నాటి నుండే మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాల్సిన భాధ్యత అందరిపైన ఉందన్నారు. మహనీయులను స్మరించుకుంటూ ఇలాంటి పండిత సభలు ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పండితులను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ. కార్యక్రమంలో డాక్టర్ కందాడై రామానుజచార్యస్వామి, సముద్రాల శటకోపాచార్య స్వామి, డాక్టర్ టికే చూడామణి, జగన్మోహనచార్యస్వామి, దాస శేషు, శ్రీ వైష్ణవ సేవ సంఘం ఆద్యక్షులు ఎస్‌టి.చారి, ప్రధాన కార్యదర్శి మోహన్, యాదగిరిచార్యులు, ఇంఛార్జి భాష్యం యదుమోహన్ తదితరులు పాల్గొన్నారు.



పండితులను సన్మానిస్తున్న జీయర్‌స్వామి

# ఖమ్మం సభ కోసం కోఆర్డినేషన్ కమిటీ నియామకం

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూలై 2వ తేదిన తెలంగాణ జన జర్జన పేరుతో ఖమ్మంలో భారీ ఎత్తున బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ రానున్నారు. ఈ నేపథ్యంలో కో ఆర్డినేషన్ చేసుకునేందుకు కమిటీని నియమించినట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా మహేష్‌కుమార్‌గౌడ్, కో కోఆర్డినేటర్‌లుగా పోదెం వీరయ్య, దుర్గాప్రసాద్, మొబిలైజేషన్ కో ఆర్డినేటర్లుగా సురేష్‌కుమార్ షట్కార్, మల్లురవి, కొత్వాల్, అదేవిధంగా 15 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సభ్యులను నియమించారు. సత్తుపల్లి- సీతక్క, ఖమ్మం టౌన్- సిరిసిల్ల రాజయ్య, రావి శ్రీనివాస్, మధిర డా.సిహెచ్.వంశీకృష్ణ, ఇల్లందు విజయరామారావు, పాలకుర్తి బండారు శోభారాని, సూర్యాపేట రాజేందర్‌రెడ్డి, వైరా నదికంటి శ్రీధర్, మహబుబాబాద్ శ్రీహరి ముదిరాజ్, భద్రాచలం గంద్ర సత్యనారాయణరావు, పాలేరు సుభాష్‌రెడ్డి, కొత్తగూడెం శ్రీనివాస్, అశ్వారావుపేట రాంరెడ్డి, పినపాక శంకర్, డోర్నకల్ అభిలాష్‌రావు, ములుగు రఘువీర్‌రెడ్డిలను నియమించారు.

# లగ్జరీ కార్ల దొంగతనమే లక్ష్యం

- నిందితుడి అరెస్టు.. రూ 1.70 కోట్ల విలువైన రెండు బిఎండబ్ల్యు కార్లు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 30, ప్రభాతవార్త:** చదివింది ఇంటర్మీడియట్.. చేసేది వెబ్ డెవలపర్ పని.. కానీ ఖరీదైన కార్లంటే, అందులోనూ బిఎండబ్ల్యూ కార్లంటే ఎంతో ఇష్టం. ఇష్టమైన కారులో తిరిగి, ఇష్టం తీరాక అమ్మేందుకు కార్ల దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. లగ్జరీ కారు యజమానినని చెప్పి ఓ కారును, వాలెట్ పార్కింగ్ పేరుతో మరోకారును చోరీ చేసి చివరికి పోలీసులకు పట్టుబడ్డాడు. బిఎండబ్ల్యూ కార్లను చోరీ చేస్తున్న నిందితుడిని గచ్చిబౌలి క్రైమ్, సిసిఎస్ మాదాపూర్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 1.70కోట్ల రూపాయల విలువైన రెండు కార్లను స్వాధనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం గచ్చిబౌలి డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి శిల్పావల్లి వెల్లడించారు. కొత్తగూడెం జిల్లా శ్రీనగర్ కాలనీకి చెందిన బైరెడ్డి అరుణ్‌రెడ్డి(29) ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. నగరానికి వచ్చి గచ్చిబౌలి టిఎన్‌జిఒ కాలనీలో నివాసం ఉంటూ వెబ్ డిజైనింగ్ శిక్షణ తీసుకొని కొంత కాలం వెబ్ డెవలపర్‌గా పనిచేసి తాజాగా ఉద్యోగం మానేశాడు. కాగా అరుణ్‌రెడ్డికి లగ్జరీ కార్లలో తిరుగడం, అందులోనూ బిఎండబ్ల్యూ కార్లంటే ఎంతో ఇష్టం. తనకు లగ్జరీ కార్లలో తిరిగే స్థోమత లేకపోవడంతో చోరీ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా గత సంవత్సరం మే నెలలో గచ్చిబౌలిలోని జిరో-40 పబ్‌కు అరుణ్‌రెడ్డి వెళ్లాడు. అదే రోజు నార్సింగికి చెందిన రాజశేఖర్‌రెడ్డి కుమారుడు సైతం తన కారు బిఎండబ్ల్యూ ఎక్స్5 కారును సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించి పబ్‌లోపలికి వెళ్లాడు. ఈ విషయం గమనించిన అరుణ్‌రెడ్డి కొద్దిసేపటి తరువాత తాను సదరు కారు యజమానికిగా సెక్యూరిటీ సిబ్బందిని నమ్మించి కారు తాళాలు తీసుకొని కారుతో అక్కడి నుంచి ఉడాయించాడు. అనంతరం కారు నెంబర్ ప్లేట్ మార్చి అమ్మేందుకు ప్రయత్నించగా, డాక్యుమెంట్లు లేకపోవడంతో ఎవ్వరూ తీసుకోలేదు. దీంతో అందులోనే తిరుగుతూ జల్సాలు చేశాడు.

ఈ క్రమంలో జూన్ 24వ తేదీన బౌల్డర్ హిల్స్‌లో ఓ బాలివుడ్ సింగర్ మ్యూజికల్ నైట్ ఉండడంతో అక్కడికి సైతం అరుణ్‌రెడ్డి వెళ్లాడు. అదే కార్యక్రమానికి కొండాపూర్‌కు చెందిన మనోజ్ఞ సైతం తన బిఎండబ్ల్యూ జెడ్4లో వచ్చింది. పార్కింగ్ వద్ద వాలెట్ పార్కింగ్ సిబ్బంది అంటూ మనోజ్ఞను నమ్మించిన అరుణ్‌రెడ్డి అమె వద్ద నుంచి కారు తీసుకొని ఉడాయించాడు. అనంతరం సదరు కారును గచ్చిబౌలి షెరటాన్ హోటల్ పార్కింగ్‌లో పార్కింగ్ చేశాడు. కాగా కారు కనిపించకుండా పోవడంతో మనోజ్ఞ గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు షెరటాన్ పార్కింగ్‌లో కారును గుర్తించారు. రెండు రోజుల తరువాత కారును తీసుకునేందుకు వచ్చిన అరుణ్‌రెడ్డిని పట్టుకున్న పోలీసులు కారును స్వాధీనం చేసుకోగా, విచారణలో రాజశేఖర్‌రెడ్డి కారును సైతం దొంగిలించినట్లు వెల్లడించాడు. దీంతో సదరు కారును సైతం అరుణ్‌రెడ్డి ఇంటి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో మాదాపూర్ అడిషనల్ డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి, క్రైమ్ అడిషనల్ డిసిపి నరసింహారెడ్డి, ఏసిపి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి శిల్పావల్లి

# ఆధార్-పాన్ లింక్ గడువు పూర్తి

### నగదు చెల్లింపు పూర్తయితే పరిగణనలోకి తీసుకుంటామన్న కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** పాన్-ఆధార్ లింక్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిసింది. అనుసంధానం కోసం చెల్లింపు చేసిన తర్వాత చలాన్ డౌన్‌లోడ్ చేసుకోవడంలో కొంతమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి వచ్చినట్లు ఐటీ శాఖ తెలిపింది. ఈ మేరకు ఓ కీలక ప్రకటన చేసింది. చెల్లింపులు చేసిన తర్వాత ఐటీ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఈ-పే ట్యాక్స్ సెక్షన్‌లో చెల్లింపు పూర్తయిందా? లేదా? అనేది తెలుసుకోవచ్చు. అలాగే,పాన్-ఆధార్ లింక్ కోసం చలాన్ డౌన్‌లోడ్ చేసుకోలేకపోయిన అవసరం లేదు. చెల్లింపు అయిన వెంటనే పాన్‌కార్డు హోల్డర్స్ రిజిస్టర్డ్ మెయిల్‌కు చెల్లింపులకు సంబంధించిన రశీదు కాపీ వస్తుంది. నగదు చెల్లింపు పూర్తయిన తర్వాత కూడా ఆధార్-పాన్ లింక్ ప్రక్రియ పూర్తి కానప్పటికీ...అలాంటి వాటినీ పరిగణనలోకి తీసుకుంటాం' అని ఐటీ శాఖ ప్రకటనలో పేర్కొంది.

**ఆధార్‌తో పాన్ లింక్ చేయకపోతే పాన్‌కార్డు ఇన్‌యాక్టివ్**

ఆధార్ నంబర్ పాన్ కార్డును లింక్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు శుక్రవారం ముగిసింది. ఆధార్‌తో పాన్ లింక్ చేయకపోతే పాన్ కార్డు ఇన్ యాక్టీవ్ అవుతుంది. ఎలాంటి ఆర్థిక లావాదేవీలకు దీన్ని ఉపయోగించలేరు. ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. గతంలో పాన్ ఆధార్‌తో అనుసంధానం చేయడం మార్చి 31 వరకు గడువు ఇచ్చింది కేంద్రం, ఆ తర్వాత జూన్ 30 వరకు పొడిగించింది. అయితే ఇప్పుడు గడువు ముగిసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ గణాంకాల ప్రకారం జారీ చేసిన పాన్ కార్డులకు,ఆధార్‌తో అనుసంధానమైన వాటి సంఖ్యకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. దీంతో ఆధార్,పాన్ లింకింగ్‌ను కేంద్రం తప్పనిసరి చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం దేశంలో మొత్తం 61 కోట్ల పాన్‌కార్డులు జారీ కాగా, వాటిలో 48 కోట్ల పాన్‌కార్డులు మాత్రమే ఆధార్‌తో అనుసంధానమై ఉన్నాయి. ఇంకా ఇంకా 13 కోట్ల పాన్ కార్డులు ఆధార్‌తో లింక్ కాలేదని తెలుస్తోంది. ఆధార్,పాన్ లింక్ చేయకపోతే జూలై 1 నుంచి ఐటీఆర్ కూడా ఫైల్ చేయలేరు. టాక్స్ రీఫండ్ పొందలేరు. లింక్ చేయని పాన్‌కార్డులన్నీ ఇన్‌యాక్టీవ్ అవుతాయి. ఫలితంగా ఎలాంటి లావాదేవీ జరిపేందుకు కూడా అవకాశం ఉండదు. అసోం, జమ్ముకశ్మీర్, మేఘాలయ రాష్ట్రాల నివాసితులు,ఐటీ చట్టం 1961 ప్రకారం నాన్‌రెసిడెంట్స్, 80 ఏళ్ల దాటిన వారు ఆధార్,పాన్ లింక్ చేయాల్సిన అవసరం లేదు.

# నరేంద్రమోడీ అమెరికా పర్యటన చరిత్రలో భాగం

### కేంద్ర శాస్త్ర, సాంకేతిక సహాయమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికా పర్యటన ఇటీవల ముగిసినప్పటికీ అప్పుడే అది చరిత్రలో భాగమైపోయిందని కేంద్ర శాస్త్ర-సాంకేతిక శాఖ(ఇన్‌చార్జి) సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అభిప్రాయపడ్డారు. రాబోయే కాలంలో భారతదేశాన్ని ఒక ప్రధాన అంతర్జాతీయ శక్తిగా ప్రపంచం ముందు నిలిపిందని పేర్కొన్నారు. సాంకేతిక జరిజ్ఞానం చోదిత నవశకానికి భారత్ -అమెరికా సమాన సహకారంతో నాంది పలికినప్పటికీ దీనికి అకాశం హద్దు కాబోదన్న ప్రధాని నరేంద్ర మోడీ మాట ఎంతయినా సముచితమన్నారు. వాస్తవానికి గడిచిన తొమ్మిదేళ్లలో అనేక వినూత్న,మార్గనిర్దేశిక నిర్ణయాలు తీసుకున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడికే చెందుతుందన్నారు. పర్యవసానంగా భారతదేశం అనేక కీలక రంగాల్లో భారీ హంగులతో ముందడుగు వేయడం సాధ్యమైందన్నారు. అంతరిక్ష రంగంలో మనకన్నా అనేక ఏళ్ల ముందున్న అమెరికా, ఇవాళ తన భవిష్యత్ కృషిలో భారతదేశానికి సమాన భాగస్వామ్యం కల్పించడమే ఇందుకు నిదర్శనమన్నారు.ఈ మేరకు జూన్ 21న వాషింగ్టన్‌లోని విల్లార్డ్ ఇంటర్-కాంటినెంటల్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'ఆర్టెమిస్ అకార్డ్స్‌పై సంతకం చేసిన 27వ దేశంగా భారత్ అవతరించిందన్నారు. ప్రపంచ దేశాల మధ్య శాంతియుత ప్రయోజనాలు లక్ష్యంగా పౌర అంతరిక్ష పరిశోధనల్లో సహకారానికి మార్గనిర్దేశం చేసే ఆచరణాత్మక సూత్రాల రూపకల్పనకు' ఆర్టెమిస్ అకార్డ్స్' దోహదం చేస్తాయన్నారు. ఈ మేరకు చంద్రుడు సహా ఇతర ఖగోళ అంశాల అన్వేషణలో అమెరికా నేతృత్వంలోని' ఆర్టెమిస్' కార్యక్రమంలో భారత్‌కు భాగస్వామ్యం లభిస్తుందన్నారు.

అంతరిక్ష రంగంలో ప్రత్యేకించి ఎలక్ట్రానిక్స్‌లో కీలక సాంకేతిక పిరిజ్ఞానాల దిగుమతిపై పరిమితుల సడలింపునకు ఈ ఒప్పందం బాటలు వేస్తుందన్నారు. వ్యవస్థల అభివృద్ధితో పాటు అమెరికా మార్కెట్ల కోసం ఆవిష్కరణల దిశగానూ భారతీయ కంపెనీలకు ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చగలదన్నారు. ఇది మరిన్ని సంయుక్త,శాస్త్రీయ కార్యక్రమాలలో భారత భాగస్వామ్యాన్ని సులభతరం చేస్తుందన్నారు. మానం అంతరిక్ష ప్రయాణ కార్యక్రమాలు, మైక్రో-ఎలక్ట్రానిక్స్ క్వాంటం,అంతరిక్ష భద్రత వగైరా మరిన్ని వ్యూహాత్మక రంగాల్లో అమెరికాతో బలమైన బంధం నెలకొంటుందన్నారు. 'అర్టెమిస్ అకార్డ్స్' అనేది



ఎలాంటి ఆర్థిక షరతుల్లేని కట్టుబాటు ఒప్పందం,దీనిపై 8 వ్యవస్థాపక దేశాలు- ఆస్ట్రేలియా, కెనడా, ఇటలీ, జపాన్, లక్సెంబర్గ్, యుఏఈ, యుకె, అమెరికా 2020 అక్టోబర్ 13న సంతకాలు చేశాయని వివరిం చారు. అటుపైన జపాన్,ఫ్రాన్స్ ,న్యూజీలాండ్,యుకె,కెనడా,దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా,స్పెయిన్ తదితర సంప్రదాయ అమెరికా మిత్ర దేశాలతో పాటు రువాండా,నైజేరియా వంటి ఆఫ్రికా దేశాలు కూడా సభ్యత్వం పొందాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భారతదేశం 'అర్టెమిస్ అకార్డ్స్'లో భాగస్వామి కావడం ద్వారా పొందే ప్రయోజనాలేమిటో ఓసారి పరిశీలిద్దాం. ఒక అంచనా ప్రకారం అంతరిక్ష కార్యక్రమాల కోసం ప్రభుత్వాల పరంగా ప్రపంచ వ్యాప్త వ్యయం నిరుడు రికార్డు స్థాయిలో దాదాపు 103 బిలియన్ డాలర్లుగా నమోదైందని తెలిపారు.ఇందులో సగానికిపైగా అంటే రమారమి 62 బిలియన్లతో అమెరికా అత్యధికంగా ఖర్చు చేసిందని, కూటమిలో భాగస్వామి కానీ చైనా సుమారు 12 బిలియన్ల వ్యయంతో రెండో స్థానంలో ఉండగా, 3.4 బిలియన్ల వ్యయంతో రష్యా 5వ స్థానంలోనూ, 1.93 బిలియన్ల వార్షిక బడ్జెట్‌తో భారత్ 7వ స్థానంలో ఉన్నాయని తెలిపారు. కృతిమ మేధస్సు పై భారత అంతర్జాతీయ భాగస్వామ్య నేతృత్వానికి అమెరికా మద్దతిస్తుందని అధ్యక్షుడు బైడెన్ హామీ ఇచ్చారని తెలిపారు. ఇండియా డిజిటలీకరణ నిధి ద్వారా ఆరంభ దశలోని భారతీయ అంకుర సంస్థలు సహా దేశంలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడిని కొనసాగించాలని దిగ్గజ సంస్థ 'గూగుల్ నిర్ణయించడాన్ని అధినేతలిద్దరూ ప్రశంసించారు. అమెరికాలో అతిపెద్ద అంతర్జాతీయ పరిశోధన కేంద్రం లాంగ్ బేస్‌లైన్ న్యూట్రినో ఏర్పాటుకు 'ప్రోటాన్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్-2 యాక్సిలేటర్' సంయుక్త రూపకల్పన దిశగా అమెరికా ఇందన శాఖకు చెందినో ఫెర్మీ నేషనల్ లాబోరేటరీకి భారత అనుఇంధన శాఖ 140 మిలియన్లను వస్తు రూపంలో అందిస్తుందని తెలిపారు. ఆరోగ్య రంగానికి సంబంధించి కేన్సర్ నిర్ధారణ,స్థాయి అంచనా కోసం కృతి మేధ ఆధారిత ఉపకరణాల రూపకల్పన సహా మధుమేహంపై పరిశోధన కోసం సౌలభ్యం సాంకేతిక కార్యక్రమాల్లో రెండు దేశాల పరిశోధన సంస్థల మధ్య సహకారం ఉంటుందన్నారు. భారత పౌర విమానయాన రంగానికి రెక్కలు తొడిగే దిశగా ఎయిర్ ఇండియా 220 బోయింగ్ విమానాలను 34 బిలియన్ డాలర్లతో కొనుగోలు చేయనుందని తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు సదా అత్యున్నతంగా ఉన్నాయని అమెరికాకాంగ్రెస్‌లో ప్రధాని మోడీ ప్రసంగం స్పష్టం చేసిందని తెలిపారు. ఈ మేరకు భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగానేగాక రక్షణ రంగ సహకారంలోనూ అమెరికాతో విశ్వసనీయ సంబంధాలే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారని గుర్తు చేశారు.

# దేశంలో మిగులు విద్యుత్.. ఉత్పత్తి సామర్థ్యం పెంపు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** దేశంలో విద్యుత్ కొరత అధికమించడమే కాకుండా మిగులులోకి వచ్చింది. ఉత్పత్తి క్రమేపీ పెరుగుతోంది. విద్యుత్ ఉత్పత్తి స్థాపిత సామర్థ్యం ప్రస్తుతం గరిష్ట డిమాండ్ కంటే రెట్టింపు స్థాయికి చేరుకుంది. దేశ వ్యాప్తంగా మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 416 గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లో సైతం ఇప్పటి వరకూ గరిష్ట డిమాండ్ 221 గిగావాట్లు మాత్రమే కావడం విశేషం. ఈ నేపథ్యంలో భరత్ పొరుగు దేశాలకు విద్యుత్‌ను ఎగుమతి చేసే స్థాయికి చేరింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం దేశంలో ఇప్పుడు వాస్తవంగా ఇంధన కొరతకు ఆస్కారం లేకుండా ఉత్పత్తి సమర్థ్యం పెరుగుదల చోటు చేసుకుంది. దేశంలో మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 416 గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లో సైతం ఇప్పటి వరకూ గరిష్ట డిమాండ్ 221 గిగావాట్లు మాత్రమే అనేది కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. డిమాండ్ కంటే ఉత్పత్తి పెరగడం వల్ల విద్యుత్ మిగులు ఏర్పడింది. దీంతో 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశం నుండి 2.4 బిలియన్ యూనిట్లను ఎగుమతి చేసింది. అదేవిధంగా కేంద్రం తీసుకున్న చర్యల కారణంగా ఆయా రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కాంలు) ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయి.

ఇందుల్లే వివిధ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ కొనుగోలు నిమిత్తం ఉత్పత్తి సంస్థలకు పడిన బకాయిలను చెల్లించడంతో అవి తగ్గుముఖం పట్టాయి.

**13.5 శాతానికి తగ్గిన సాంకేతిక, పంపిణీ నష్టాలు**

**విదేశాలకు 2.4 బిలియన్ యూనిట్ల ఎగుమతి**

**బలోపేతమవుతున్న విద్యుత్ పంపిణీ సంస్థలు**

ఇదే సమయంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సాంకేతిక, వాణిజ్య (ఎటి అండ్ సి) నష్టాలు 13.5 శాతానికి తగ్గుదల నమోదైంది. 2021-22 సంవత్సరంలో ఈ నష్టం 22.3 శాతంగా ఉండగా, ప్రస్తుతానికి ఇది దాదాపు 9 శాతం తగ్గింది. దశాబ్దాలుగా సమస్యగా ఉన్న దేశంలో సాంకేతిక, వాణిజ్య నష్టాలు తగ్గుముఖం పట్టడం ఇది వరుసగా మూడో ఆర్థిక సంవత్సరంగా పేర్కొన్నారు. కాగా రుణాల నిమిత్తం సవరించిన ప్రుడెన్షియల్ నిబంధనలు, పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం, తప్పనిసరి ఇంధన అకౌంటింగ్, ఆడిటింగ్, ఆలస్యమైన చెల్లింపు సర్‌చార్జి వంటి చర్యల ఫలితంగా విద్యుత్ రంగంలో సాంకేతిక, వాణిజ్య నష్టాలు తగ్గేందుకు కారణమయ్యాయని అధికారవర్గాలు వెల్లడించాయి. దీంతో విద్యుత్ పంపిణీ సంస్థల నుండి 1,39,747 కోట్ల రూపాయల మేర బకాయిలకు గాను 13 రాష్ట్రాల 64,196 కోట్ల రూపాయల మేర వాయిదా సొమ్ము బకాయిలను చెల్లించాయి. మరోపక్క దేశంలో దాదాపు 27 గిగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్లు నిర్మాణంలోనూ, మరో 24 గిగావాట్లు నిర్మాణ పూర్వ దశలో ఉన్నాయి. అలాగే పునరుత్పాదక శక్తిలో దాదాపు 120 గిగావాట్ల సామర్థ్యం బిడ్డింగ్ దశలో లేదా క్రియా శీల నిర్మాణ దశలో ఉంది. దేశంలోని సోలార్ మాడ్యుల్ తయారీ సామర్థ్యం 25 గిగావాట్లుగా ఉండగా, ఇది 2030 నాటికి 100 గిగావాట్లకు పెరుగుతుందని అంచనా. దీనికి తగినట్లుగా సౌర ఫలకాల తయారీ సామర్థ్యం కూడా 55 గిగావాట్లుగా ఉంటుందని లెక్కకడుతోంది.

# వివేకా హత్య కేసు దర్యాప్తునకు ముగిసిన 'సుప్రీం' కోర్టు గడువు

### నాంపల్లి కోర్టులో అదనపు ఛార్జిషీట్ దాఖలు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణకు సిబిఐకి సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు శుక్రవారంతో ముగిసింది. ఇప్పటికే రెండు దఫాలు గడువును పొడిగించిన సుప్రీం కోర్టు చివరగా జూన్ 30వ తేదీలోగా వివేకా హత్య కేసుపై విచారణను పూర్తి చేయాలని ఆదేశించడం తెలిసిందే. ఈ గడువు శుక్రవారంతో ముగియడంతో మరింత సమయం కావాలని సిబిఐ అధికారులు సోమవారం నాడు సుప్రీం కోర్టును కోరాలని భావిస్తున్నట్లు సమాచారం. దీంతో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు వున్న పురోగతిని కూడా వివరించనున్నట్లు తెలిసింది. అయితే ఈసారి ఎంత గడువు కావాలని సిబిఐ కోరేది తెలియరావడం లేదు. మ రోవైపు వివేకా హత్య కేసుకు సంబంధించి సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో శుక్రవారం నాడు అదనపు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు మూడు ఛార్జిషీట్‌లు దాఖలు చేయడం జరిగింది. ఇదే సమయంలో తాజాగా దాఖలు చేసిన అదనను ఛార్జిషీట్‌లో ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు, ఎంత మంది అరెస్టయ్యింది? నిందితుల నుంచి సేకరించిన వాంగ్మూలం వివరాలను కోర్టుకు వివరించారు. ఇదే సమయంలో ఈ కేసులో నిందితులుగా వున్న భాస్కర్ రెడ్డి, శివశంక ర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల రిమాండు గడువు ముగియడంతో అధికారులు చంచల్‌గూడ జైలు నుంచి భద్రత మ ధ్య కోర్టులో హాజరు పరచగా దీనిపై విచారించిన కోర్టు వారి రిమాండును జూలై 14వ తేదీ వరకు పొడిగించింది. దీంతో వీరిని మళ్లీ చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**వివేకా తనయ పిటిషన్‌పై జూలై 3న విచారణ**

ఇదిలా ఉండగా వివేకా హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో జూలై మూడవ తేదీన విచారణ జరగనుంది. అవినాష్ రెడ్డికి లభించిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సునీతా రెడ్డి మొదటి నుంచి డిమాండ్ చేస్తుండడం తెలిసిందే. దీనిపై సుప్రీం కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందనేది సోమవారం తేలిపోనుంది.

# తెలంగాణకు వర్ష సూచన

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలకు తోడు ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రానున్న 12 గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావారణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఒక మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కూడా కొన్ని చోట్ల కురిసే చాన్స్ ఉందని ఒక ప్రకటనలో వెల్లడించింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మరోపక్క నైరుతి దిశగా ఉపరితల గాలులు గంటకు 10 నుండి 12 కిలోమీటర్ల వేగంతో వీచే వీలుందని తెలియచేసింది.

### కెసిఆర్, కెటిఆర్ పర్యటనల సందర్భంగా

# విద్యార్థి సంఘాల నేతల ముందస్తు అరెస్టు

### తీవ్రంగా ఖండించిన విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శుక్రవారం వివిధ జిల్లాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పర్యటన సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. సీఎం, మంత్రుల పర్యటన సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

రాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు పర్యటనల సందర్భంగా మహబూబాబాద్, కోమురం భీమ్ ఆసిఫాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమంగా అరెస్టు చేయడాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తీవ్రంగా ఖండించారు. మంత్రులు ఎక్కడ పర్యటించినా అర్ధరాత్రి పోలీసులు ఇండ్లపై దాడి చేసి అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి, మంత్రుల రాష్ట్ర పర్యటన సందర్భంగా అక్రమంగా అర్ధరాత్రి ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేయడాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు. మంత్రుల పర్యటనలో అడ్డుకుంటారనే భయంతో ఇలా అక్రమ అరెస్టులను చేస్తున్నారని మండిపడ్డారు. సమస్యలను పరిష్కరిస్తే తాము మంత్రులను, ముఖ్యమంత్రిని అడ్డుకోవల్సిన అవసరం రాదని విద్యార్థి సంఘాల నేతలు చెబుతున్నారు.

# శీతల్‌బన్సల్‌కు సీనియర్ డిఎంఇగా అదనపు విధులు

**గుంతకల్లు రైల్వే, జూన్ 30 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజినల్ సీనియర్ డీఎంఈ (సీ అండ్ డబ్ల్యూ)గా శీతల్ బన్సల్‌కు అదనపు విధులను కేటా యిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఈ పదవి లో పనిచేస్తున్న పుష్పరాజ్ శుక్రవారం ఉద్యోగ విరమణ గావించారు. దీంతో ప్రస్తు తం గుంతకల్లు సీనియర్ డివిజినల్ పర్యావరణ, గృహసంరక్ష అధికారిగా పని చేస్తున్న, స్వతహాగా యాంత్రిక విభాగం డైరెక్ట్ ఐఆర్ఎస్‌యంఇ అధికారి శీతల్ బన్సల్‌ను తదుపరి ఆదేశాలు జారీచేసే వరకు గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సీని యర్ డీఎంఈ (సీ అండ్ డబ్ల్యూ) అదనపు విధులను నిర్వహించాల్సిందిగా ఉన్నతా ధికారులు తమ ఆదేశాల్లో పేర్కొన్నారు.

### సికిందరాబాద్ పాట్ మార్కెట్ నగల దుకాణం లూటీలో

# మరో నలుగురు అరెస్టు.. రూ.45 లక్షల చోరీ సొత్తు జప్తు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** గత మే నెలలో సికింద్రాబాద్‌లోని పాట్ మార్కెట్‌లో గల సిద్ధి వినాయక నగల దుకాణంలో ఐటి అధికారుల ముసుగులో వచ్చి 60 లక్షల రూపాయల బంగారు బిస్కట్లను లూటీ చేసిన ఘటనలో మరో నలుగురిని టాస్క్‌ఫోర్స్, ఉత్తర మండల పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వ ద్ద నుంచి 45 లక్షల రూపాయల చోరీ సొత్తును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి శనివారం మీడియాకు వెల్లడించా రు. మే నెల 27వ తేదీన పాట్ మార్కెట్‌లో గల సిద్ధి వినాయక నగల దుకాణంలో ఐటి అధికారుల ముసుగులో వచ్చి 60 లక్షల రూపాయల బంగారు బిస్కట్లను లూటీ చేసిన ఘటన సంచలనం రేపడం తెలిసిందే. ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు భిన్న కోణాల్లో విచారించి ఈ లూటీకి ఉత్తరాది నేరగాళ్లుగా తేల్చడం విదితమే. ఈ కేసులో ఇప్పటికే రహమాన్ గఫూర్ అతర్, జకీర్ ఘని అతర్, ప్రవీణ్ యాదవ్, ఆకాష్ అరుణ్ హోవిల్, అభిజిత్ కుమార్ గోడికెలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 30 తులాల బంగారు బిస్కట్లను జప్తు చేశారు. కాగా ఇదే కేసులో తాజాగా ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు మహంకాళి పోలీసులు సం యుక్తంగా నిర్వహించిన దాడిలో అమూల్ గణపతిరావ్ జాదవ్ (30) (ఇతని స్వస్థలం బంగ్లాదేశ్‌లోని రాయ్‌పూర్, వుండేది మహారాష్ట్రలోని సంగ్లి ప్రాంతం), గోవాకు చెందిన రిషికేష్ వినోద్ జాదవ్ (25), గోవాకే చెందిన శుభం వినోద్ జాదవ్ (28), కర్నాటకలోని బెల్గాంకు చెందిన సంజయ్ పరశురాం జాదవ్ (27)లు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 715 గ్రాముల బంగారు బిస్కట్లతో పాటు చోరీ సమయంలో వాడిన మహింద్రా వ్యాన్‌ను జప్తు చేశారు. వీటి విలువ 45 లక్షల రూపాయలు వుంటు ంది. కాగా ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంలో కృషి చేసిన ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు మహంకాళి పోలీసులను డిసిపి చందనా దీప్తి అ భినందించారు. ఈ సమావేశంలో మహంకాళి ఎసిపి రమేష్‌తో పాటు మార్కెట్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**సికిందరాబాద్ పాట్ మార్కెట్ నగల దుకాణం లూటీ కేసులో నిందితుల నుంచి జప్తు చేసిన బంగారు బిస్కట్లను మీడియాకు చూపుతున్న ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి. ఫొటోలో మహంకాళి ఎసిపి రమేష్ తదితరులున్నారు**


# ఎపి సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన డాక్టర్ మిద్దే శాంతిరాముడు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:**సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో నంద్యాలకు చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు ఆర్జీఎం విద్యాసంస్థలు, శాంతిరాం హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మిద్దే శాంతిరాముడు,ఆయన కుమారుడు శివరామ్‌లు చేరారు.సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో శాంతిరాముడు, శివరామ్ లను ముఖ్యమంత్రి జగన్ తమ పార్టీ కండువా కప్పారు.వారిని పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు.నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మందరెడ్డి,వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి,నంద్యాల ఎంఎల్ఏ శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మీడియాతో డాక్టర్ మిద్దే శాంతిరాముడు,ఆయన కుమారుడు శివరామ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వేగవంతంగా నాలుగేళ్ళ వయస్సులో జరిగిన అభివృద్ధిని గమనిస్తే సీఎం జగన్ ఎంత పట్టుదలగల వ్యక్తినో అర్థమవుతుందన్నారు.

# ముస్లిం కుటుంబాలపై దాడులు, అక్రమ కేసులు

### మాచర్ల టిడిపినేత అన్వర్‌బాషా అరెస్టుపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు: టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా పాలనలో 50 ముస్లిం కుటుంబాలపై దాడి జరిగిందని, 10 మందిని అన్యాయంగా హతమార్చారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. ముస్లింలపై దాడులు జరుగుతున్నా సిఎం, ప్రభుత్వం స్పందిం చటంలేదని ఆయన విమర్శించారు. పల్నాడుజిల్లా మాచర్లలో అన్వర్‌బాషా అరెస్టుపై మానవహక్కుల కమిషన్‌కు, మైనారిటీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. శుక్ర వారం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నసీర్ మీడియాతో ఆయన మా ట్లాడుతూ, పల్నాడుజిల్లా మాచర్లలో టిడిపి మైనారిటీ నాయకుడు సయ్యద్ అన్వర్ బాషాను బక్రీద్ పండగకు ముందు రోజు అక్రమంగా అరెస్టు చేయటం, పోలీసులే దొంగల్లాగా విద్యుత్ లేకుండా చేసి, బాషాను అదుపులోకి తీసుకోవటం ఎంత వరకు సరైందని అన్నారు. అన్వర్‌బాషా అరెస్టుపై సిఎం నోరువిప్పాల్సిం దేనని డిమాండ్ చేశారు. మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి స్థానిక పోలీసులు తొత్తులుగా మారి గులాంగిరీ చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి చుట్టాలుగా మారి దళితులు,బిసిలు, మైనారిటీలపై అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. కారంపూడిలో 20వతేదీన జరిగిన సంఘటనకు అన్వర్‌బాషాను బాధ్యుడిని చేస్తూ పోలీసులు అదుపులోకి తీసుకోవటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అన్వర్‌బాషా ఇటీవల పార్టీలో ఉత్సాహంగా పాల్గొంటూ వాటిని విజయవంతం చేస్తున్నాడనే అక్కసుతోనే ఎమ్మెల్యే పిన్నెల్లి అతన్ని అరెస్టు చేయించారని దుయ్య బట్టారు. సిఎం జగన్ ఫ్యాక్షనిస్టుపాలనను ముస్లింలు అర్థంచేసుకున్నారని, కేసులు, వేధింపులు,దాడులతో ముస్లింలను భయపెట్టాలని చూస్తే సిఎం ఇంతకింత మూ ల్యంచెల్లించుకుంటారని హెచ్చరిస్తున్నా మన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలు ఒకేతాటిపై ఉండి చంద్రబాబును సిఎంను చేయాలని టిడిపి ప్రభుత్వమే ముస్లింమైనారిటీల మనోభావాలు గౌరవించి, వారికి రక్షణగా నిలుస్తుందని అన్నారు.



# హైదరాబాద్‌లో ఆగని ఉగ్రమూకల ఆగడాలు

### మొన్న ఐఎస్ఐ నిన్న ఐసిస్ నేడు ఐఎస్‌కెపి నిఘా విభాగాల అప్రమత్తతతో ముందస్తు చర్యలు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** దశాబ్దాలు గడుస్తున్నా హైదరాబాద్‌లో ఉగ్రమూకల కార్యకలాపాలు మాత్రం ఆగడంలేదు. ఉగ్రవాదులపై కేంద్రంతో పాటు రాష్ట్రం కూడా కఠినంగా వ్యవహరిస్తున్నా అనేకరూపాల్లో ఉగ్రమూకలు తమ కార్యకలాపాలను సాగిస్తూనే వుండడం ఆందోళన కలిగించే పరిణామంగా చెప్పాలి. ఇస్లామిక్ స్టేట్స్‌కు అనుబంధంగా భారత్‌లో విస్తరించేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్న ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఖోరాసన్ ప్రావిన్స్ ఐఎస్‌కెపికి చెందిన ముగ్గురు నగరంలో పట్టుబడడం, వీరంతా గుజరాత్, జమ్మూకాశ్మీర్‌లోని తమ అనుచరులతో మాట్లాడుతూ నగరంలో విధ్వంసాలకు కుట్రలు రచించడాన్ని నిఘా వర్గాలు రట్టు చేయడం ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది. హైదరాబాద్‌లో ఉగ్రవాదుల కదలికలను పరిశీలిస్తే మొన్నటి వరకు పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐ ఉగ్రవాదులు, ఆ తరువాత ఐసిస్ తమ కార్యకలాపాలు సాగించగా తాజాగా ఐసిస్‌కు అనుబంధంగా వున్న ఐఎస్‌కెపి పాగా వేసేందుకు యత్నించడం పోలీసు లకు సవాల్ విసిరిందని చెప్పాలి.

ప్రపంచ దేశాలలో మారణహోమం, వరుస విధ్వంసాలు సృష్టించి ఆయా దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేసి, అమెరికా దాడులతో దాదాపు అంతరించిపోయిన ఐసిస్ ఇప్పుడు భారత్ సహా పలు ఆసియా దేశాలలో పాగాకు యత్నిస్తున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. వాస్తవానికి ఐఎస్ఐ తరహాలో ఇండియాలో వరుస దాడులకు, భారీ పేలుళ్లకు, అంతకు మించిన మారణ హోమాన్ని సృష్టించేందుకు ఐసిస్ అనేక రకాల కుట్రలు చేసిందని చెప్పాలి. ఇందుకోసం ఇక్కడి యువతనే సాధనాలుగా ఎంచుకోవడం విశేషం. ఐసిస్ మాయలోపడి పలు నగరాలకు చెందిన వెయ్యి మంది వరకు యువతీయువకులు ఐసిస్‌లో చేరేందుకు సిరియా వెళ్లారని నిఘా వర్గాలకు అందిన సమాచారంలో వుంది. ఇందులో కొందరు సిరియా అం తర్యుద్ధంలో మరణించగా ఇంకొందరు అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లో జరిగిన పోరులో చనిపోయారు. ఇలా చనిపోయిన వారిలో హైదరాబాద్, కేరళ, ముంబయికి చెందిన వారు వున్నట్లు తేలింది. ఇదే సమయంలో కొందరు యువకులను ఐసిఎస్ లో చేరేందుకు వెళుతుండగా దేశంలోని పలు ప్రాంతాల్లో గల విమానాశ్రయాలలో పట్టుకుని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇలా తిరిగి వచ్చిన వారిలో కొందరు తల్లిదండ్రులకు చెప్పకుండా మళ్లీ ఐసిస్‌లో చేరడం గమనార్హం. ఇతర దేశాలతో పోలిస్తే ఇండియాలో వేరే దేశాలకు చెందిన వారిచేత ఉగ్రవాద దాడులు చేయించడం అంత సులువైనది కాదని ఐసిస్ గతంలోనే గ్రహించింది. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడిలో పెద్ద ఎత్తున పోలీసులను బలిగొనాలని లష్కర్ ఏ తోయిబా భావించగా పోలీసుల అప్రమత్తత వల్ల ఒక హోంగార్డు తన బలిదానంతో ఈ దాడిని నిలువరించాడు. ఇండియాలో ఐఎస్ఐ అనుబంధ సంస్థ లష్కర్ ఏ తోయిబా జరిపిన తొలి ఆత్మాహుతి దాడి ఇదే కావడం గమనార్హం. భారత్‌లో జరిగిన అనేక బాంబు పేలుళ్లలో ఇక్కడి యువకులే నిందితులుగా వుండడం ఇందుకు ఉదాహరణ. కాగా ఇదే వ్యూహాన్ని అమలు చేయాలని ఐసిస్ భావిస్తూ ఇక్కడి యువతను ఆకర్షించేం దుకు సరికొత్త ఎత్తుగడలను అనుసరించసాగింది. ఈ క్రమంలోనే ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలను తనకు అనుకూలంగా ఐసిస్ మలచుకోసాగింది. ఇంటర్నెట్ ద్వారా కొందరు యువకులు ఐసిస్‌లో చేరేందుకు ప్రయత్నించి పోలీసులకు దొరికిపోగా ఇంకొందరు చివరి నిమిషంలో పారిపోయారు. ఇలా దొరికిపోయిన వారిలో హైదరాబాద్, ముంబాయి, కేరళకు చెందిన వారు వున్నారు. ఇప్పటి వరకు కొన్ని ప్రాంతాల యువకులే ఐసిస్ వైపు ఆకర్షించబడగా తాజాగా ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌కు చెందిన యువత కూడా చేరింది. మూడేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఓ ఘటనలో ఐసిస్ హస్తం వెలుగు చూడగా దీనికి కారకుడైన ఆ సంస్థ ఉగ్రవాది పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఆ తరువాత మధ్యప్రదేశ్‌లో ఓ రై లులో సంభవించిన బాంబు పేలుడుకు కూడా ఐసిస్ ఉగ్రవాద సంస్థ కారణమని తేలింది.

**ఐఎస్‌కెపి సానుభూతిపరుల అరెస్టుతో మరోమారు కలకలం**

ఇక తాజా ఘటనను పరిశీలిస్తే నిషిద్ధ ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఖోరాసన్ ప్రావిన్స్ ఐఎస్‌కెపి ఉగ్రవాదులతో చాటింగ్ చేస్తున్న ఆ సంస్థ సానుభూతిపరులు ముగ్గురు నగరంలో పట్టుబడడం కలకలం రేగింది. ఐసిస్‌కు అనుబంధంగా భారత్‌లో పనిచేస్తున్న ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఖోరాసన్ ప్రావిన్స్‌కు చెందిన ఐదుగురు ఉగ్రవాదులను గుజరాత్ ఎటిఎస్ పోలీసులు ఇటీవల గుజ రాత్‌లో అరెస్టు చేశారు. ఈ కేసులో మొదట సూరత్‌లో నివాసం వుంటున్న సమేరా బాను అనే మహిళను అరెస్టు చేయగా ఆమె వద్ద ఈ సంస్థకు సంబంధించిన సాహిత్యం, ఎలక్ట్రానిక్ వస్తువులు లభించగా వాటిని జప్తు చేశారు. ఆమెను విచారించగా వెలుగు చూ సిన సమాచారం ఆధారంగా కశ్మీర్‌కు చెందిన ఉబెద్ నజీర్ మీర్, హనన్ హయత్ షోబ్, హాజీం షోహ్‌లను అరెస్టు చేశారు. ఈ ఐదుగురు గుజరాత్ నుంచి సముద్ర మార్గం ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌కు పారిపోవాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో బోనాల వేళ ముగ్గురు ఉగ్ర వాద సానుభూతిపరుల అరెస్టు కలకలం రేపింది.

# ఆకట్టుకునే 70 అడుగుల పోస్టర్‌తో 'బేబీ' రిలీజ్ డేట్ అనౌన్స్

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్యలు నటించిన మూవీ బేబీ .. సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ సినిమానునిర్మిస్తున్నారు.. ఈ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే.. ఈసినిమా నుంచి మొదటి వీడియో గ్లిమ్స్ వచ్చిన దగ్గర నుంచి ఈ చిత్రంపై ప్రేక్షకులందరికీ ఆసక్తి కల్గించింది.. ఆ తర్వాత వచ్చిన ప్రతిసాంగ్



తెలుగు సినీ ప్రియులను బాగా ఆకట్టుకుంటూ వచ్చింది. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంఇ.. జూలై 14న విడుదల కానుంది.. ఇదే విషయాన్ని ఐమాక్స్ వద్ద దాదాపు 70 అడుగుల విడుదల తేదీ పోస్టరతో ప్రకటించారు. ఈచిత్రం టీజర్, సాంగ్స్ లాగానే కొత్త పోస్టర్ డిఫరెంట్‌గా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది.. కార్యక్రమంలో ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్యతోపాటు చిత్ర దర్శకుడు సాయి రాజేష్, సినిమా నిర్మాత ఎస్‌కెఎన్, కోప్రొడ్యూసర్ ధీరజ్ హాజరయ్యారు.. ఇంటెన్స్ లవ్‌స్టోరీతో అందరినీ నచ్చేఅంశాలతో జూలై 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకురాబోతోంది.

# అల్లరి నరేష్ ఎన్62 మూవీ ముచ్చట్లు

హీరో అల్లరి నరేష్ వెరైటీ సబ్జెక్టు లను ఎంచుకుంటున్నారు. తాజా గా ఆయన 62వ ప్రాజెక్టును అఫీషి యల్‌గా అనౌన్స్‌చేశారు. ఎన్62 చిత్రానికి సుబ్బు మంగదేవి దర్శ కత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించనున్నారు. నరేష్ పుట్టినరోజు సందర్భంగా యూనిట్ స్టైల్ కాన్సెప్ట్ వీడియో ద్వారా చేసినఅనౌన్స్‌మెంట్ ఆకట్టుకుంది.. దర్శకుడు, అల్లరి నరేష్‌కి ఫోన్‌చేసికథ చెప్పటాఇనకి మాస్ బార్‌ను సెలెక్ట్



చేసుకుంటాడు.. లవ్, ఎమోషన్, యాక్షన్, డ్రామా అంశాలతో కూడిన కథ నరేష్‌ని మెప్పించిన తర్వాత సినిమాకు పనిచేసే సాంకేతిక నిపుణులను పరిచయం చేశారు. ఈ కథ చాలాయూనిక్‌గా ఉంటుంది. ఇందులో నరేష్ డిఫరెంట్ పాత్రలో కన్పించనున్నారు.. ఈచిత్రానికి సీతారామం ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తు న్నారు. దర్శకుడు సుబ్బు స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు..హీరో భావోద్వేగ ప్రయా ణంలో సాగే కథ 1990 నేపథ్యంలో ఉంటుంది.సెప్టెంబర్ చివరి నుంచి షూట్‌ను ప్రారంభిం చనున్నారు.

# 'సాక్షి' మూవీ రిలీజ్ డేట్ పోస్టర్

సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ నుంచి మరో హీరో శరణ్‌కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన హీరోగా పరిచయం కాబోతున్న చిత్రం 'సాక్షి'.. శివ కేశనకుర్తి దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాను ఆర్‌యు రెడ్డి అండ్ బేబీ లాలిత్య సమర్పణలో రూపొందిస్తు న్నారు.. శ్రీ వెన్నెల క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.3గా మునగాల సుధాకర్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నా రు. ఇదివరకు విడుదల చేసిన సినిమా పోస్టర్, హీరో ఫస్ట్ లుక్ పోస్టర్, విలన్‌గా నటించిన



నాగబాబు పాత్రకు సంబంధించిన పోస్టర్ సినిమా టీజర్‌లకు సోషల్‌మీడియాలో మంచి స్పందన వచ్చింది.. తాజాగా రిలీజ్ డేట్‌పోస్టర్‌ను మాస్ డైరెక్టర్ వివి వినాయక్ విడుదల చేశారు.విజయనిర్మల గారి ఫ్యామిలీ నుంచి శరణ్ హీరోగా వస్తున్నాడని, ఈ సినిమాను సుధాకర్‌రెడ్డి నిర్మిస్తున్నారని అన్నారు. దీనికి వెనుక ఉండి ఆర్‌యురెడ్డి ఎంతగానో సపోర్ట్‌చేస్తున్నారని అన్నారు. ఈమూవీతో శరణ్‌కు మంచి పేరు రావాలని, కొత్త దర్శకుడిగా పరిచయం కాబోతునన శివకు ఈసినిమా హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఆర్ యురెడ్డి, నిర్మాత సుధాకర్‌రెడ్డి, హీరో శరణ్, దర్శకుడు శివ మాట్లాడారు. ఈచిత్రంలో హీరోయిన్‌గా జాన్వీర్‌కౌర్ నటిస్తోంది.. నాగబాబు మెయిన్ విలన్‌పాత్రలో కన్పించనున్నారు.

# 'సిద్ధార్థ్‌రాయ్' టీంకు సుకుమార్ అభినందన

'సిద్ధార్థ్ రాయ్' చిత్రం టాక్ ఆఫ్‌ది టౌన్‌గా హెడ్‌లైన్స్‌లో నిలిచింది. పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు దీపక్ సరోజ్ హీరోగాపరిచయం అవుతున్న చిత్రమిది.. వి.యశస్వీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా స్టార్ డైరెకటర్ సుకుమార్ సిద్ధార్థ్‌రాయ్ టీంను అభినందించారు.. దీపక్ సరోజ్, దర్శకుడు వి.యశస్విని పుష్ప2 సెట్స్‌కి ఆహ్వానించిన సుకుమార్ తన బెస్ట్ విషెస్ అందించారు టీజర్ తనకి చాలా నచ్చిందన్నారు. కంటెంట్ యూనిక్‌గా ఉందని ప్రశంసించారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్, విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్‌నెం1గా జయ అడపాక, ప్రదీప్ పూడి , సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మించారు.. రథన్ సంగీతం అందిస్తున్నారు.




# 'రుద్రంగి' లాంటి సినిమాలు అరుదుగా వస్తాయి: బాలకృష్ణ

సినిమాల్లో విలన్ పాత్రలు, క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలతో సెకండ్ ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టి కెరీర్‌లో బాగానే ముందుకు దూసుకు పోతున్న జగపతిబాబు ఇపుడు మళ్లీ హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. రుద్రంగి అనే సినిమాతో జగపతిబాబు త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబో తున్నారు.. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. మమత మోహన్‌దాస్ , విమలారామన్ ఈసినిమాలో హీరోయిన్లుగానటిస్తున్నారు. జూలై7న సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి ప్రముఖ హీరో నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజర య్యారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. తనకు, రస్మయి గారికి రాజకీయాలు తెలియవు అని, కానీ మా నాన్నగారి ఇన్స్పిరేషన్‌తో వచ్చామన్నారు.. రుద్రంగి లాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయన్నారు. మా నాన్నగారు అలాంటి సినిమాలు చాలా చేశారన్నారు.. ఇపుడు జగపతిబాబు అలాంటి సినిమా చేస్తూ ఉండటం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఏదైనా పాత్ర చేసేట పుడు అందులో నటించటం కంటే జీవించటం గొప్ప అన్నారు.. అలాంటి నటుడే జగపతిబాబు అన్నారు.. సినిమా ఇండస్ట్రీ సర్వై వల్ కోసమే మేం ఇంకా పని చేస్తు న్నామని అన్నారు. మమతా మోహన్‌దాస్ ఒక వీర వనిత అన్నారు. క్యాన్సర్ హాస్పిటల్ చైర్మ న్‌గా నాకు తెలుసు అన్నారు.. వాళ్లు ఎంత క్షోభ పడతారు అని కానీ, ఆమె చాలా ధైర్యంగా ఉండే ఎందరిక ఇన్స్పిరేషన్‌గా నిలిచా రన్నారు. ఈచిత్రం హిట్



అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జగపతి బాబు మాట్లాడుతూ, బాలకృష్ణగారి లెజెండ్ సినిమానే నాకు మళ్లీ ప్రాణంపోసిం దన్నారు. ఇక హీరోగా మళ్లీ నామూడవ ఇన్నింగ్స్‌కు కూడ బాలయ్యగారు నన్ను సపోర్ట్ చేస్తా రని అనుకుంటు న్నానని అన్నారు. సినిమా కథ అన్నీబావున్నా యని,కానీ బడ్జెట్‌కి నేను సరిపోను అని చెబుతూ వచ్చానని అన్నారు.. కానీ డైరెక్టర్, నిర్మాత చాలా నమ్మకంతో చేశార న్నారు.. ఈసినిమాతో మళ్లీ తనకు మంచి గుర్తింపు వస్తుందని అనుకుంటున్నానని అన్నారు. తెలంగాణ సినిమా అని, అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. ఆశిష్ గాంధీ, చిత్ర హీరోయిన్ గాహ్నవి, దివి, చరిష్మా, మమత మోహన్ దాస్,దర్శకుడు అజయ్ సామ్రాట్, చిత్ర నిర్మాత రస్మయి తదితరులు మాట్లాడారు.




# నా కెరీర్‌లో హయ్యస్ట్ ఓపెనింగ్స్ మూవీ 'స్పై': నిఖిల్

యంగ్ హీరో నిఖిల్ కథానాయకుడిగా ప్రేక్షకులకు మందుకు వచ్చిన చిత్రం స్పై... ప్రముఖ ఎడిటర గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రాజశేఖరరెడి భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది.. తాజాగా విడుదలైన ఈచిత్రంప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరోనిఖిల్ మాట్లాడుతూ, ఈచిత్రానికి వరల్డ్‌వైడ్ యునానిమస్‌గా అద్భుతమైన స్పందన



వసో్తందన్నారు. నా కెరీర్‌లో హయ్యస్ట్ ఓపెనింగ్స్ వచ్చాయన్నారు. సినిమాను ఇంతగా ఆదరించిన ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. నా కెరీర్‌ని మరో మెట్టుపైకి ఎక్కిస్తూ ఓపెనింగ్ కలెక్షన్లు ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అనానరు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మున్ముందు మరిన్నిచిత్రాలు ఇస్తానని ప్రామిస్ చేస్తున్నానని అన్నారు. దర్శకుడు ఈసినిమాను చాలా కొత్తగా ప్రజెంట్ చేశారన్నారు. అందరూ మంచి చిత్రంగా అభినందిస్తున్నారని అన్నారు. శ్రీచరణ్ సంగీతం బాగుందన్నారు. ప్రేక్షకులకు మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. కార్యక్ర మంలో చరణ్‌తేజ్, గ్యారీ బిహెచ్, ఐశ్వర్యమీనన్ తదితరులు మాట్లాడారు.

# రికార్డుల వేటలో బాలీవుడ్ బాద్షా!
## అధికమొత్తంలో 'జవాన్' మ్యూజిక్ రైట్స్

బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ టైటిల్‌పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ 'జవాన్'.. బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 7న ఈచిత్రం రిలీజ్‌కాబోతోంది.. ఈ సినిమా మ్యూజిక్ రైట్స్‌ను రూ.36 కోట్లకు ప్రముఖ సంస్థ టిసిరీస్ సొంతం చేసుకోవటం టాక్ ఆఫ్ ఆది మూవీ ఇండస్ట్రీగా మారింది.. జవాన్ సినిమా మ్యూజిక్ రైట్స్ సొంత చేసుకోవ టానికి చాలా మంది పోటీపడ్డారు.. అయితే టిసిరీస్ సంస్థ రూ.36 కోట్ల భారీమొత్తాన్ని చెల్లించి హక్కులను



సొంతం చేసుకోవటం విశేషం.. జవాన్ చిత్రం మ్యూజిక్ రైట్స్ కోసం రూ.36 కోట్లు రావటం, సరికొత్త రికార్డు.. దీంతో షారూక్‌ఖాన్ మరోసారి తన స్టార్‌పవర్‌ను ప్రూవ్ చేసుకున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్‌మీడియా వేదికగా 'మెగా ఎక్స్‌క్లూజివ్, జవాన్ సినిమా మ్యూజిక్ రైట్స్‌ను రూ.36 కోట్లకు టిసిరీస్ సొంతం చేసుకుంది. ఇది ఆల్ టైమ్ రికార్డు.. మరోసారి షారూక్ ఖాన్ తన ఆధిపత్యాన్ని చూపించారు.' ..అని తెలియజేశారు. పఠాన్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత షారూక్‌ఖాన్ చేస్తున్న సినిమా కావటంతో జవాన్ మూవీపై భారీగా అంచనాలున్నాయి.. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఇంత భారీ మొత్తానికి మ్యూజిక్ రైట్స్ అమ్ముడుపోవటం మరోసారి సినీ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారింది.

# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' ఫస్ట్‌లుక్

నేషనల్ అవార్డు విన్నర్, సూపర్‌స్టర్ ధనుష్ భారీ పీరియాడికల్ మూవీ 'కెప్టెన్ మిల్లర్' 1930–40 నేపథ్యం లోప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం సత్యజ్యోతి ఫిలింస్ పతాకంపై టిజి త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగ రాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. తాజాగా మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు.. ఫస్ట్‌లుక్‌లో మొదటి



ప్రపంచ యుద్ధం సమ యంలో ఉపయోగించిన లూయిస్‌మెషిన్ గన్‌ని చేతిలో పట్టు కుని యుద్ధభూమిలో కన్పించారు ధనుష్.. పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో ఇంటెన్స్‌లుక్‌లో ఆయన లుక్ టెర్రిఫిక్‌గా ఉంది.. ఈచిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, సందీప్ కిషన్, ప్రియాంక అరుళ్‌మోహన్, నివేదితా సతీశ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తు న్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది..

# వందల ఎకరాల్లో సుగంధ పంటల సాగు..



చదివిన చదువుకు తగ్గ ఉద్యోగం చేయాలనుకునే తరం మారింది. ఇప్పుడు ఇంజినీరైనా, డాక్టరైనా.. మనసుకి నచ్చిన పని చేయడంలోనే తమ విజయం దాగుదని నమ్మే రోజులివి. దాన్నే ఫాలో అయిపోయారు. నాగ్‌పుర్‌కి చెందిన అర్చన ముకుల్ అగర్వాల్. వందల ఎకరాల్లో సుగంధ పంటల సాగు.. వాటితో తయారు చేస్తోన్న ఎసెన్షియల్ ఆయిల్స్‌తో వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. ఆమె స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం..

సొంతంగా వ్యాపారం చేయాలన్న కల, వరుసకష్టాలతో సతమతమవుతోన్న అన్నదాతలకు చేయూతగా ఉండొచ్చన్న ఆలోచనే తనని సాగు, వ్యాపార రంగంలోని వచ్చా అంటారు అర్చన . ఆమెది నాగ్‌పుర్. ఇంజినీరింగ్ చదవగానే పెళ్లయ్యింది. ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే తన కాళ్లపై తాను నిలబడాలని అనుకునేవారామె. ఆ విషయాన్ని భర్త, అత్తింటివారికి చెబితే.. నీ ఇష్టమేనన్నారు. అయితే, ఎలాంటి ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలో తెలుసుకునేందుకు మాత్రం కాస్త సమయం పట్టింది. ఆ కాలంలోనే ఆ ప్రాంతంలోని రైతులు పంటలు సరిగా పండక, చేతికొచ్చిన పంటకు సరైన మద్దతు ధర దక్కక విలవిల్లాడటం గమనించారు. అప్పుడో ఆలోచన వచ్చి బంజరు భూముల్లో సైతం పండగలిగేవి ఏమున్నాయో తెలుసుకోవడం మొదలుపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా సుగంధ పరిమళాల మొక్కలకు, వాటి నూనెలకు ఉన్న డిమాండ్ గురించి అప్పుడే తెలిసింది అర్చనకు. దాంతో వాటి సాగు చేయాలనుకున్నారు. వినియోగదారుల అవసరాలను గుర్తించి సంబంధిత ప్రొడక్ట్‌లనూ మార్కెట్‌లోకి తీసుకురావాలనుకున్నారు. అలా 2014లో మంగళం ఆగ్రో సంస్థను ఏర్పాటు చేశారు. దీని కింద తీసుకొచ్చిన మొదటి ప్రొడక్ట్ సిట్రనెల్లా ఎసెన్షియల్ ఆయిల్. దోమలకు ఆరికట్టడానికి ఎక్కువమంది రసాయన ఉత్పత్తులను వాడటం, వాటివల్ల మనుషులకూ హాని జరగుతోందన్న పరిశోధనలతో ప్రత్యామ్నాయంగా ఈ నేచురల్ రిపల్లెంట్ తయారీ చేపట్టారు.

**హాడావుడిగా పేరు పెట్టి...** సుగంధ పంటల సాగులో నిమ్మగడ్డిదే మొదటి ప్రాధాన్యం. తమకున్నఎనిమిదెకరాల బీడుభూముల్లోనే ఈపంట వేశారు. ఆపై దాన్నుంచి నూనె తీసి.. మస్కిటో రిపల్లెంట్ ఆయిల్‌ని తయారుచేశారు. దీన్ని తెలిసివారందరికీ వాడి చూడమని ఇస్తే.. ప్రభావవంంగా పనిచేస్తుందన్న ఫీడ్‌బ్యాక్‌తో దాన్ని బ్రాండింగ్ చేయాలనుకున్నారు. ఇందుకోసం జేబులోనైనా, బ్యాగులోనైనా సులువుగా వెంట తీసుకెళ్లేలా ఈ తైలాన్ని పెన్ ఆకృతిలో గల స్ప్రే సీసాలో నింపి అమ్మకానికి తీసుకొచ్చారు. అయితే, ఈ లోగా ఓ సేంద్రియ ఉత్పత్తుల సెమినార్‌లో ప్రసంగించడానికి అర్చనకు ఆహ్వానం అందింది. దాంతో ఆవిడ సిట్రనెల్లా స్ప్రేయర్‌లకు హడావుడిగా సిట్‌స్ప్రే అనే పేరుని పెట్టేశారు. ఆ వేదికపై ఈ ఉత్పత్తులను ప్రదర్శించడంతో.. మంచి ఆదరణా లభించింది. దాంతో చుట్టుపక్కల గ్రామాల రైతులను ప్రోత్సహించి మరిన్ని ఎకరాల్లో వ్యవసాయం మొదలుపెట్టారు. క్రమంగా దేశవిదేశాల్లో దీనికి డిమాండ్ పెరగడం, మరిన్ని ఉత్పత్తుల అవసరం గుర్తించడంతో కాంట్రాక్ట్ వ్యవసాయ ఒప్పందాలు చేసుకోవడం ప్రారంభించారామె. అలా ప్రస్తుతం 500 ఎకరాల్లో గులాబీ, యూకలిప్టస్, నిమ్మగడ్డి.. వంటి సుగంధ పంటలెన్నో పండిస్తున్నారు. వీటి నుంచి గులాబీనీరు, నూనె, నిమ్మ, యూకలిప్టస్ ఆయిల్స్, ఫ్లోరల్ వాటర్స్, పెర్‌ఫ్యూమ్ సోపులు, క్యాండిల్స్, డిటర్జెంట్‌లు, బేబీరోల్స్ వంటి ఉత్పత్తులెన్నింటినో తయారు చేస్తున్నారు. కొవిడ్ కాలంలో డిస్‌ఇన్‌ఫెక్షన్ స్ప్రేలు, హెర్బల్ శానిటైజర్లూ తీసుకొచ్చారు. ఆపై సుగంధ నూనెలు, సహజ పరిమళ ద్రవ్యాలు, ఎయిర్ ఫ్రెషనర్లు, అరోమా డిఫ్యూజర్‌లు, ఇండస్ట్రియల్ ఫ్రాగ్రెన్స్ ప్రొడక్ట్స్ వంటి వందల రకాల తయారీ చేపట్టారు. ఇలా సేంద్రియ ఉత్పత్తులను మార్కెట్‌లోకి తేవడమే కాదు.. వాటిని అందరికీ అందుబాటు ధరల్లోకి తీసుకురావాలన్నది అర్చన ఆలోచన. తక్కువ సమయంలోనే సిట్రనెల్లా ఆయిల్ ఉత్పత్తితో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది సంస్థ. కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడమే కాదు. మరెన్నో కొత్త ఉత్పత్తులు తీసుకురావడం, మరిన్ని ప్రాంతాలకు విస్తరించడమే ల్యోంగా సాగుతున్నారామె. 'పెళ్లయితే మన అభిరుచుల్నీ, ఆసక్తుల్నీ వదిలి పెట్టేయక్కర్లేదు. పట్టుదలతో ముందుకెళ్తే ఏమీ లేదు' అంటారు అర్చన. ❑

## కలిసి నడవండి !

పనిలో పడితే ఆయనకు నేనొకదాన్ని ఉన్నానన్నదే గుర్తుండదు అన్నది ఆమె ఫిర్యాదు. మరి ఆయనా? పిల్లలుంటే చాలు నా ఊసే ఉండదు అనుకుంటారు. ఇద్దరూ ఒకరిమీద మరొకరు ఫిర్యాదు చేసుకుంటూ కూర్చొంటే దూరం తగ్గేదెలా? అందుకే.. రోజూ కాసేపు కలిసి నడిస్తే చాలు అన్యోన్యత పెరగడం ఖాయమంటున్నారు నిపుణులు.

- ఉదయమో, సాయంకాల వేళో.. ఓ 20 నిమిషాలు కేటాయించుకోండి. కలిసి ప్రకృతి లోనో, వాహనాల రొద లేని ప్రదేశంలోనో నడక ప్రారంభించండి. ఓ అధ్యయనం ప్రకారం భాగస్వామితో నడక కార్టిసాల్ స్థాయులు తద్వారా ఒత్తిడి తగ్గేలా చేయగలదట.
- ఇంట్లో అయితే టివి, పిల్లలు, పనులు, ఫోన్.. సరిగా మాట్లాడాలనుకున్నా దాన్ని కొనసాగనివ్వని అవాంతరాలెన్నో. ఈ సమయం మనసు విప్పి మాట్లాడుకోవడానికీ సాయపడుతుంది. అయితే ఫోన్‌ని మాత్రం వెంట తీసుకెళ్లొద్దు. మనస్తత్వ శాస్త్ర నిపుణుల ప్రకారం. ఈ సమయంలో మాట్లాడే ఏ అంశమైనా.. మనసు లోతుల్లోంచి వస్తుంది. అది బంధం బలపడేలా చేస్తుంది.
- నడక శరీరం, మనసు రెంటినీ ఉత్తేజితం చేస్తుంది. తెలియకుండానే మనసు కుదుటపడేలా చేస్తుంది. అందుకే భార్యాభర్తల మధ్య ఏదైనా వివాదం తలెత్తితే ఆలిగి కూర్చోక కలిసి నడవమంటారు.



- మాట్లాడటం ఇష్టం లేదా.. మౌనంగా కలిసి సాగినా మంచిదేనట. ఎలాగంటే.. సాధారణంగా ఆడవాళ్ల కంటే మగవాళ్లు వేగంగా నడుస్తారు. కలిసి వెళ్లేప్పుడు దాన్ని గమనించుకొని వేగం తగ్గించడం, ఇబ్బందిని కనుక్కోవడం వంటివీ సానుకూలాంశాలే. ఇద్దరూ ఇలా ఒకరినొకరు తెలియకుండానే గమనించుకుంటారట. దానికి తగ్గట్టుగా ప్రవర్తిస్తారట. ఇది ఇతర అంశాల్లోనూ కొనసాగి బంధం బలపడేలా చేస్తుంది. తగ్గట్టుగా ప్రవర్తిస్తారట. ఇది ఇతర అంశాల్లోనూ కొనసాగి బంధం బలపడేలా చేస్తుంది. ❑





# కలువ డిజైన్ల పూల కళ !

దుస్తుల స్టైల్ విషయంలోనే కాదు.. రంగులూ, డిజైన్ల ఎంపికలోనూ ఈ తరం ఆధునికంగా ఆలోచిస్తుంది. సంప్రదాయ శైలికి మోడర్న్ మెరుపులద్ది మెరిసిపోతుంది. అలా ఇప్పుడు కలువపూల ప్రింట్లదే సందడంతా. చీరలూ, కుర్తీలూ, బ్లవుజులూ, లెహెంగాలు.. ఇలా ఒకటేమిటి అన్నింటిపైనా వీటిదే హవా. మధుబనీ, పిచ్వాయీ చిత్ర కళా నైపుణ్యంతో చూపరులను ఆకట్టుకుంటోన్న ఇవి అమ్మాయిల సొగసునీ రెట్టింపు చేస్తున్నాయంటే నమ్మండి.









## చెలి చిట్కా



మీ డ్రెసింగ్ టేబుల్ సొరుగులో చిన్న అయస్కాంతం పడేయండి. పిన్నీసుల కోసం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో చెవినొప్పి



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

చిన్న పిల్లల్లో చెవినొప్పి రావడం సర్వసాధారణం. దీన్నే ఇయర్‌ఏక్ ఓటైటిస్ మీడియా అని అంటారు. ఇది 3 నెలల పసి పిల్లలనుండి మూడేళ్ళ పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. 8 సంవత్సరాల వరకు పిల్లల్లో చెవినొప్పి వచ్చే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 25% పిల్లలు చెవినొప్పితో బాధపడుతున్నారు. తల్లిపాలు త్రాగే పిల్లల కన్నా పోతపాలు త్రాగే పిల్లల్లో చెవినొప్పి రెండు రెట్లు ఎక్కువగా వస్తుంది. తల్లిపాలు త్రాగే పిల్లల్లో 6-12 నెలల వరకు, తల్లిపాలలోని సహజ సిద్ధమైన ఆంటిబాడీస్ వల్ల చెవి సమస్యలు రావు.

**కారణాలు :** పిల్లలు పడుకొని బాటిల్‌తో పాలు త్రాగడం వల్ల పాలుపొర పోయి చెవికి ఇన్ఫెక్షన్స్ వచ్చిచెవినొప్పి వస్తుంది. చెవిలోని యుస్టేషియన్ ట్యూబ్ చిన్నదిగా ఉండి సరిగా వృద్ధి చెందకపోవడం వల్ల, ముక్కు, గొంతు, చెవికి యుస్టేషియన్ ట్యూబ్ ద్వారా దగ్గరిగా ఉండడం వల్ల త్వరగా చెవి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పిల్లలకి స్నానం చేయించేటప్పుడు చెవిలోకి నీరు లేదా షాంపూ లేదా సబ్బు నీరు పోయినా, చెవుల్ని శుభ్రం చేయకపోయినా, ఎప్పుడూ తడిగా ఉండడంవల్ల, చల్లగాలిలో పడుకో బెట్టడం వల్ల, ఇరిటెంట్స్, ఎలర్జీ వల్ల, క్రిమి కీటకాలు దూరడం వల్ల, చెవిలో సెబాషియస్ గ్రంథులు ఉత్పత్తి చేసే గుబిలి గట్టిగా పేరుకుపోవడం వల్ల చెవి నొప్పి వస్తుంది.




**వెలుపలి చెవి సమస్యలు :** సెగ్గడ్డలు, సెల్యూలైటిస్, సెభాషియస్ గ్రంథుల వాపు, తామర, ఎరిసిపిలస్, హెర్పిస్ వంటి చర్మ వ్యాధుల వల్ల, వాతావరణంలోని మార్పుల వల్ల, గాలికి డ్రైవింగ్ చేసిన, చెవిలో పెన్సిల్, బలపాలు, పుల్లలు, పిన్నీస్‌లు, పెన్నులు, పెట్టి త్రిప్పడం వల్ల, చెవిలో అన్య పదార్థాలు ఇరుకున్నప్పుడు చెవుల్ని శుభ్రం చేయడానికి తరుచు ఇయర్ బడ్స్‌తో త్రిప్పడం పేలుళ్ను, పెద్ద శబ్దాలు, చెవి మీద కొట్టడం, ఆడుకునేటప్పుడు కింద పడినా చెవినొప్పి వస్తుంది.

**మధ్య చెవి సమస్యలు :** గుబిలి ఎక్కువగా చేరడం, స్టఫలో కాకస్, సూడొమొనాస్, కాండిడా, ఆస్పెర్‌జిల్లస్ నైసర్ వంటి బాక్టీరియా, వైరస్, ఫంగస్ సూక్ష్మజీవుల వల్ల చెవినొప్పి వస్తుంది. బిగుతుగా ఉండే హెడ్‌ఫోన్స్, సరిగా అమర్చని ఇయర్‌ఫోన్స్, హెడ్‌ఫోన్స్ వల్ల, గట్టిగా ఉన్న చోట, మురికిగా ఉన్న నేలపై పడుకోవడం, దంతాలు వచ్చేటప్పుడు ఇరిటేషన్ వల్ల పళ్ళు కొరకడం నీళ్ళలో మునగడం, ఎక్కువగా స్విమింగ్ చేయడం వల్ల, నోరు అపరిశుభ్రత, చిగుళ్ళు, దంత, శ్వాసకోశ సమస్యల వల్ల, వేడ కండరాల వాపు ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్స్, ఎడినాయిడ్స్, టాన్సిలైటిస్ వల్ల, ఫ్లూ జ్వరం, మీజిల్స్, డిఫ్తీరియా, గవద బిళ్ళల వాపు, మెడ, మధ్య చెవి వ్యాధులు, ట్రైజెమినల్ న్యూరాల్జియా మస్టాయిడైటిస్, మెనింజైటిస్ వ్యాధులు, విమాన ప్రయాణంలో గాలి పీడనంలో మార్పుల వల్ల, చెవినొప్పి వస్తుంది. చలికాలంలో, వర్షాకాలంలో చెవి ఇన్ఫెక్షన్స్ త్వరగా వస్తాయి దీని వల్ల కర్ణభేరి వెనుకల ద్రవం చేరి చెవి లోపల ఉబ్బిపోయి నొప్పి వస్తుంది.

**లోపలి చెవి సమస్యలు :** లాభిరింథైటిస్, స్వరపేటిక వ్యాధులు, కోలీస్టయటోమా, న్యూరోమా, ల్యూపస్, కేన్సర్ వ్యాధులు, ఆక్సిడెంట్స్ దెబ్బల వల్ల లోపలి చెవిలోని ఎముకలు దెబ్బ తినడం, కర్ణభేరికి రంధ్రం పడడం వల్ల చెవి నొప్పి వస్తుంది. ❑


# ఆకలి తీరింది



పళని సుబ్రహ్మణ్య స్వామి కొండకు దిగువలో ఒక పండ్ల వ్యాపారి అంగడి ప్రారంభించాడు. కొండ పైకి వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేని కాలమది. వ్యాపారికి స్వామి పట్ల అపార భక్తి. పళని సుబ్రహ్మణ్య స్వామి కొండకు దిగువలో ఒక పండ్ల వ్యాపారి అంగడి ప్రారంభించాడు. కొండ పైకి వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేని కాలమది. వ్యాపారికి స్వామి పట్ల అపార భక్తి. అందుకే తనవద్ద పనిచేసే కూలీతో రోజూ బుట్టెడు పండ్లను నైవేద్యం కోసం పంపించే వాడు. కూలీ కూడా మహా భక్తుడే. ఒక్క పండు కూడా తినకుండా దైవాన్ని స్మరిస్తూ కొండమెట్లు ఎక్కి స్వామివారికి సమర్పించి వచ్చిన తర్వాత భోజనం చేసేవాడు. ఇలా కొన్నాళ్లు గడిచాయి. ఒకరోజు ఎప్పట్లాగే యజమాని ఇచ్చిన పండ్లను తీసుకెళ్తుండగా నీరసంతో కళ్లు తిరిగి పడి పోయాడు. కొద్ది సేపటికి తేరుకొని, స్వామిని స్మరించి, క్షమాపణ చెప్పుకుని నాలుగు పండ్లు భుజించి మిగిలినవి సమర్పించి వచ్చేశాడు. ఈ సంఘటన గురించి యజమానికి చెప్పలేదు. ఆ రోజు రాత్రి స్వామివారు వ్యాపారికి కలలో సాక్షాత్కరించి, నువ్వు రోజూ బుట్ట నిండా పండ్లు పంపుతున్నావు. నిజానికి ఈ రోజు మాత్రమే నాలుగు పండ్లు నాకు అందాయి. నా ఆకలి తీరింది అంటూ అంతర్ధానమయ్యారు. ఆశ్చర్యపోయిన వ్యాపారి మర్నాడు కూలీని పిలిచి తన స్వప్నాన్ని ప్రస్తావించి నిజం చెప్పు, ఇన్నాళ్లుగా పండ్లన్నీ దేవాలయంలో ఇస్తున్నావా? లేక దుర్వినియోగం చేస్తున్నావా? అని గదమాయించాడు. దాంతో కూలీ ముందురోజు ఏమైందో పూసగుచ్చినట్లు చెప్పాడు. వ్యాపారి విస్మయం చెందాడు. యదార్థం బోధపడింది. పేదలకు ఇచ్చే ఆహారం పరమాత్మకు చేరుతుందనే సత్యాన్ని గ్రహించాడు. నాటి నుంచి కొండకు వెళ్లే పేదల ఆకలి తీరుస్తూ వారి సంతోషంలో భగవంతుణ్ణి దర్శిస్తూ ధన్యుడయ్యాడు. ❑

ఆధ్యాత్మికం

# ఎక్కువగా ఆలోచిస్తుంటే..



ఆలోచించడం, బాధ పడటం మానవ సహజం. కానీ కొంతమంది అతిగా ఆలోచిస్తుం టారు. చిన్నచిన్న వాటికే ఎక్కువ గా ప్రభావితమవు తుంటారు. ఆ సునామీలో కొట్టుకు పోతుంటారు. వాటి నుంచి బయటపడలేక ఒత్తడికి లోనవుతుంటారు. మానసిక సంతులతను దెబ్బతీసే ఈ సమస్యల నుంచి బయటపడటానికి నిపుణులు కొన్ని చిట్కాలు చెబుతున్నారు. అవేంటో చూసేద్దామా.

**కారణం తెలుసుకోండి..** అతిగా ఆలోచించడానికి కారణం తెలుసుకోండి. మిమ్మల్ని ఎక్కువగా బాధించే విషయాన్ని పదేపదే గుర్తుచేసుకోడానికి ప్రయత్నించకండి. ఆ విషయంలో మీకు తప్పు చేసిన భావన ఉంటే దాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయండి. సరిదిద్దలేనిది అయితే బాధపడినా లాభం లేదని తెలుసుకోండి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడండి.

**మనసు మళ్లించండి..** ఆలోచనలకు తావు లేకుండా మనసును మళ్లించండి. పాటలు వినడం, వంట చేయడం, పెయింటింగ్స్ వేయడం, డ్యాన్స్, సన్నిహితులతో గడపడం, విహారయాత్రలు, మొక్కలను పెంచడం, సామాజిక సేవ, అనాథ లేదా వృద్ధాశ్రమాలు సందర్శించడం వంటివి అతి ఆలోచనల నుంచి విరామాన్ని ఇస్తాయి.

**వ్యాయామాలు :** శ్వాస మీద ధ్యాస ఉంచే వ్యాయామాలు చేయండి. మీ మీద మీరు నియంత్రణ సాధించేందుకు ఇవి సహాయపడతాయి. జిమ్‌కు వెళ్లండి ఫిట్‌నెస్‌మీద దృష్టి పెట్టండి. శారీరక శ్రమ మానసిక సమస్యల నుంచి దూరం చేయడానికి ఉపయోగపడుతుంది. ఉత్తేజపరుస్తుంది.

**సహాయం చేయండి..** వీలైనంత మేరకు ఇతరులకు సహాయం చేయండి. ధార్మిక, సామాజిక సేవల్లో పాల్గొండి. రోజులో కొంత సమయం దీనికి కేటాయించండి. **ఇతరులకు** ఇతరుల సమస్యలను దగ్గర నుంచి చూసే వీలుంటుంది. కనుక మనం ఎంత ఉన్నతమైన జీవన శైలిని పొందామో అర్థం అవుతుంది. చిన్న చిన్న నిరాశలు దరిచేరకుండా ఉండటానికి ఇది ఉపయోగపడుతుంది. ❑

# బీట్‌రూట్ బజ్జీ

వర్షాకాలంలో బీట్‌రూట్ బజ్జీ ఇలా ఇంట్లోనే తయారు చేసుకుని ఎంచక్కా తినేయండి.

**కావలసినవి :** బీట్‌రూట్-3 (పెద్దవి, పైతొక్క తొలగించి.. గుండ్రటి చక్రాల్లా కట్ చేసుకోవాలి). శనగపిండి-1 కప్పు, ఉప్పు-కారం-సరిపడా, కార్న్ పౌడర్-పావు కప్పు. బేకింగ్ సోడా-కొద్దిగా, నీళ్లు-కావల్సినన్ని, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ.....** ముందుగా ఒక బౌల్‌లో శనగపిండి, కార్న్ పౌడర్, ఉప్పు, కారం, గరం మసాలా, బేకింగ్ సోడా వేసుకోవాలి. కొద్ది కొద్దిగా నీళ్లు పోసుకుంటూ తోపులా చేసుకోవాలి. అందులో బీట్‌రూట్ ముక్కల్నిన ఒకదాని తర్వాత ఒకటి ముంచి.. నూనెలో డీప్ ఫ్రై చేసుకుంటే సరిపోతుంది. ఈ బజ్జీలను వేడి వేడిగా ఉన్నప్పుడే సాస్ లేదా చట్నీల్లో నంజుకుని తింటే భలే రుచిగా ఉంటాయి. ❑



# రెండో టెస్టులో ఇంగ్లండ్ 325 పరుగులకు ఆలౌట్




## యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియాదే పైచేయి

**లండన్:** యాషెస్ సిరీస్‌లోభాగంగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండోటెస్టులో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్‌స్కోరు 278/4స్కోరుతో మూడోరోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ మరో 47 పరుగులు మాత్రమే జతచేసి మిగతా ఆరువికెట్లను కోల్పోయింది. దీనితో ఆసీస్‌కు 91 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించినట్లయింది. ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో బెన్‌డకెట్ 98 పరుగులుచేసి రెండు పరుగుల తేడాతోసెంచరీ మిస్ అయ్యాడు. హ్యారీ బ్రూక్ 50, జాక్‌క్రాలీ 48, ఒలిపోప్ 42 పరుగులుచేసారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్‌స్టార్క్ మూడు వికెట్లుతీస్తే ట్రావిస్‌హెడ్ హాజిల్‌వుడ్ చెరొక రెండు వికెట్లు తీసారు. పాట్ కమిన్స్, నాథన్‌లియోన్, కామెరాన్ గ్రీన్ తలోవికెట్ సాధించారు.

రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా లంచ్ విరామానికి ఆరు ఓవర్లలో వికెట్ నష్టపో కుండా 12 పరుగులుచేసింది. ఆసీస్‌ప్రధాన స్పిన్నర్ నాథన్ లియోన్ సేవలను కోల్పోయినా ట్రావిస్ హెడ్‌సహా పేస్‌బౌలర్లు ఇంగ్లండ్‌ను ఆలౌట్‌చేయడంలో కీలకంగా వ్యవహరించారు. మూడోరోజు ఆటముగిసేసరికి ఆస్ట్రేలియా 176 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.




## విదేశీ ఆటగాళ్లకు పంజాబ్‌కింగ్స్ గుడ్‌బై

**మొహాలి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో పంజాబ్‌కింగ్‌స దారుణంగా విఫలం కావడంతో వచ్చే సీజన్‌కోసం ఇప్పటినుంచే ప్రక్షాళన ప్రారంభించింది. 14 మ్యాచ్‌లో ఆరుమాత్రమేగెలిచిన పంజాబ్ కనీసం ప్లేఆఫ్స్ చేరకుండానే ఇంటికి చేరింది. కెప్టెన్‌శిఖర్‌ధావన్ గాయంతో కొన్ని మ్యాచ్లకు దూరం కావడం స్టార్ బ్యాటర్ల వైఫల్యం పంజాబ్‌కింగ్స్‌ను దెబ్బతీసింది. 16 ఏళ్లుగా ఆడుతున్న పంజాబ్ ఒకే ఒక్కసారి ఫైనల్‌కు చేరింది. తర్వాతపేరు మార్చినా కొత్తకోచ్‌లను తెచ్చినా కెప్టెన్లను మార్చినా ఫలితం రాలేదు. రానున్న ఐపిఎల్ సీజన్‌కోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నది. జట్టు వర్గాల కథనం ప్రకారం వచ్చేసీజన్ మినీ వేలంలో 18.5 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన శామ్‌కరన్‌ను వదులుకునేందుకు సిద్ధం అవుతోంది. ఆతనితోపాటు నాథన్ ఎల్లిస్, మాథ్యూషార్ట్ వంటి విదేశీ ఆటగాళ్లను వదిలేయాలని చూస్తోంది. డిసెంబరులో ఐపిఎల్ 2024 మినీవేలం జరగనుండగా జట్టుకుభారంగా మారిన ఆట గాళ్లను పంజాబ్‌సిద్ధంచేసింది. భారీ ధరకు కొనుగోలుచేసిన శామ్‌కరన్ దారుణంగా విఫలం అయ్యాడు. ధావన్ స్థానంలో జట్టును నడిపించడంలోకూడా శామ్‌కరణ్ తడబడ్డాడు. మాథ్యూషార్ట్ ఆరుమ్యాచ్‌లకు 117 పరుగులేచేసి విఫలం కాగా నాథన్ ఎల్లిస్ 10 మ్యాచ్‌ల్లో 13 వికెట్లే తీసాడు. ఈ వైఫల్యం నేపథ్యంలో ఈ ముగ్గురు ఆటగాళ్లను వదులుకునేందుకు పంజాబ్‌సిద్ధం అవుతోంది.

### ఆసియా ఛాంపియన్‌షిప్

# భారత్ కబడ్డీ జట్టుదే




**న్యూఢిల్లీ:** ఆసియా కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2023 టైటిల్‌ను భారత్ సాధించింది దక్షిణ కొరియాలోని బుసాన్ వేదికగా శుక్రవారం ఇరాన్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ 42-32 తేడాతో ఓడించింది. భారత్‌కు ఆసియా కప్ టైటిల్ రావడం ఇది ఎనిమిదోసారి. జూన్ 27న ప్రారంభం అయిన టోర్నీలో మూడురోజులపాటు ఆరుమ్యాచ్‌లు జరిగాయి. టాప్2లో నిలిచిన భారత్ ఇరాన్‌లు ఫైనల్‌లో పోటీపడ్డాయి.

భారత్ కెప్టెన్ పవన్ షెహ్రావత్ 10 పాయింట్లతో సత్తాచాటాడు. ఇక ఈ మ్యాచ్ తొలి ఐదునిమిషాలు వెనకబడిన టీమిండియా తర్వాత సత్తాచూపించింది. పదోనిమిషంలో పవన్ ఇనాందార్ సక్సెస్‌ఫుల్‌రైడ్‌లతో మ్యాచ్‌భారత్‌వైపు మళ్లింది. అప్పటినుంచి టీమిండియా చెలరేగిపోయింది. ఫస్టాఫ్ ముగిసేసరికే భారత్ 23-11 ఆధిక్యంతో ఉంది. తర్వాత పోరు హోరాహోరీగా సాగింది. ఓదశలో పాయింట్లు 38-31కి చేరాయి. అయితే మళ్లీ భారత్ పుంజుకుని 43-32 తేడాతో మ్యాచ్‌ను కైవసంచేసుకుని ఆసియన్ ఛాంపియన్ షిప్ టైటిల్‌నుదక్కించుకుంది. ఇకభారత కబడ్డీ జట్టుకు తదుపరి ఆసియాగేమ్స్ కీలకంగా ఉంది. సెప్టెంబరు 23నుంచి చైనాలోని హాంగ్‌జవు వేదికగా ఆసియా గేమ్స్ స్పోర్ట్స్ ఈవెంట్ జరగనుంది.




## సొంతగడ్డపై సిరీస్‌కు విండీస్ జట్టు ఖరారు


**న్యూఢిల్లీ:** సొంతగడ్డపై టీమిండియాతో రెండుటెస్టుల సిరీస్‌కోసం ఆడే జట్టును క్రికెట్ వెస్టిండీస్‌బోర్డు ప్రకటించింది వెటరన్ బ్యాటర్ క్రెగ్ బ్రాత్‌వైట్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసిన విండీస్‌బోర్డు మొత్తంయువ ఆటగాళ్లకే అవకాశం కల్పించింది. జులై 9నాటికి తొలిటెస్టు జరిగే డొమినికాకకు విండీస్‌జట్టు చేరుకుంటుందని తెలిపింది. ప్రస్తుతం వెస్టిండీస్ ఐసిసి వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో ఆడుతుండటంతో సీనియర్ ఆటగాళ్లంతా ఈ టెస్ట్ సిరీస్‌కు దూరం అయ్యారు. జాసన్ హోల్డర్ అల్జారీ జోసెఫ్, కేల్ మేయర్స్ స్థానంలో కొత్త ఆటగాల్లు కావెమ్ హోడ్గే, ఆలిక్ అతానాజ్, జైయిర్ మెక్ ఆలిస్టర్‌లు ఛాన్స్ అందుకున్నారు. అయితే వెస్టిండీస్‌పర్యటన ఏమాత్రం మేలుచేయదని, వ్యక్తిగత ప్రదర్శనలు, సెంచరీలుచేయడం మినహా ఈ పర్యటన ఎందుకూ పనికిరాదన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. సీనియర్లకు బదులు యువకులను పంపించి టీమిండియా వన్డేప్రపంచకప్‌పై ఫోకస్‌పెంచాలని సునీల్ గవాస్కర్ వంటివారు సూచించారు. కాగా వెస్టిండీస్ టీమ్‌లో కెప్టెన్‌గా క్రెగ్ బ్రాత్‌వైట్, ఆలిక్ అతానాజ్, బ్లాక్‌వుడ్, బోనేర్, టాగెనరైన్, చంద్రపాల్, రహ్‌కీమ్‌చంద్రపాల్, జాషువా సిల్వా, గాబ్రియల్, కావెమ్ హోడ్గే అకీమ్ జోర్డాన్, జైయర్, కిర్క్ మెకెన్జీ, మిండ్లే, ఆండర్సన్ ఫిలిప్ రీఫెర్ కీమర్‌రోచ్, జయదేవ్ సీల్స్ వారికన్ తదితరులు ఉంటారని వెల్లడించింది.

## పాక్ యువ స్నూకర్ ప్లేయర్ ఆత్మహత్య

**ఇస్లామాబాద్:** మానసిక ఒత్తిడికి లోనయిన పాకిస్తాన్ యువ స్నూకర్ ప్లేయర్ మజీద్ ఆలీ(28) ఆత్మహత్యచేసుకుని మృతిచెందాడు. పాక్‌లోని పంజాబ్‌లోని తన స్వస్థలం సాముంద్రిలో బలవన్మరణానికి పాల్పడినట్లు ఆతడి కుటుంబసభ్యులు వెల్లడించారు. ప్రొఫెషనల్ స్నూకర్‌గా మారినప్పటినుంచే ఆతడు మానసికంగా ఇబ్బంది పడ్డాడని మజీద్ ఆలీ సోదరుడు ఉమర్ తెలిపారు. ఆతడు ఇలాచేస్తాడని ఊహించలేదని మాకుటుంబానికి ఇదొక భయంకరమైన విషాదంగా చెప్పాడు.

## ఔను.. పది వేలమందితో శృంగారం నిజమే..!

### ఫ్రాన్స్ ఫుట్‌బాల్ ఆటగాడు బెంజమిన్ మెండీ



**పారిస్:** ఫ్రెంచ్ ఫుట్‌బాల్‌ప్లేయర్ బెంజమిన్ మెండీ కేసులో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 24 ఏళ్ల యువతిని సెయింట్ ఆడ్రూలోని తన మాన్షన్‌లోని లాకర్‌రూమ్‌కు తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు రావడంతో మెండీని అదుపులోకితీసుకుని కేసునమోదుచేసారు. ఈకేసు అప్పటినుంచి పలుదఫాలుగా చెస్టర్‌టౌన్‌కోర్టులో విచారణకు వస్తూనే ఉంది. ఈకేసు విచారణలో బాధితురాలు బెంజమిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను రికార్డుచేసిన టేప్‌ను కోర్టుకు అందించింది. ఆ టేప్‌లో బెంజిమిన్ బాధితురాలితో ఇదేమీ కొత్తకాదు నేను పదివేలమంది మహిళలతో శృంగారంచేసానని చెప్పాడు. ఇదే విషయమై జడ్జి బెంజమిన్‌ను ప్రశ్నించాడు. బాధితురాలిపై లైంగికచర్య నిజమేనని, 29 ఏళ్ల మహిళ నాపై దాడిచేసేందుకు యత్నిస్తే ఆమెపై కూడా లైంగిక దాడిచేసానని అన్నాడు. తాను పదివేలమంది మహిళలతో శృంగారంచేసినట్లు మేజిస్ట్రేట్ ముందుకూడా అంగీకరించాడు. నిజానిజాలు తేల్చేందుకు ఆరుగురు మహిళలు, ఆరుగురు పురుషులతో ఏర్పాటయిన జ్యూరీని వీలైనంత సత్వరమే నివేదిక ఇవ్వాలని ఇవిచారణ జడ్జి ఆదేశించారు. 2017నుంచి 2019వరకూ ఫ్రాన్స్ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అంతేకాకుండా 2018లో ఫిఫా వరల్డ్‌కప్ గెలిచిన ఫ్రాన్స్ జట్టులో ఆతడు సభ్యుడిగా ఉన్నాడని అన్నాడు.

# నేటి నుంచే అమల్లోకి కొత్త రూల్స్

**ముంబై, జూన్ 30:** జులై నెల మొదటి తారీఖు నుంచి అనేక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ముందుగా ప్రతీ నెల మాదిరిగా దేశంలోని చమురు కంపెనీలు నెల ప్రారంభం రోజున ఎల్‌పిజిగ్యాస్ సిలిండర్ల ధరల ను ప్రకటించనున్నాయి. గత నెలలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ల ధరను కంపెనీలు రూ.83.50 మేర తగ్గించగా, డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పులు లేకుండా స్థిరంగా కొనసాగించాయి. అలాగే సిఎన్‌సి-పిఎన్‌జి ధరల్లో మార్పులు ఉండవచ్చని తెలుస్తోంది. జులై 2023లో బ్యాంకు సెలవుల జాబితాను ఇప్పటికే ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం దేశంలోని వివిధ ప్రాంతాల్లోని బ్యాంకులు మొత్తంగా 15 రోజుల పాటు సెలవులో ఉండనున్నాయి. స్థానిక పండుగలకు అనుగుణంగా సెలవుల్లో కొన్ని మార్పులు ఉంటాయి. అందువల్ల బ్యాంకుకు సంబంధించి ఏదైనా ముఖ్యమైన పని ఉంటే, వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవడం మంచిది. ఈ నెలలో ముఖ్యంగా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల్సిన పని ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్. ఎందుకంటే ఇందుకోసం జులై 31 వరకు మాత్రమే గడువు ఉంది. ఇప్పటి వరకు ఐటిఆర్ దాఖలు చేయకపోతే దానిని గడువులోగా పూర్తి చేయండి. విఫలమైన పక్షంలో పెనాల్టీతో పన్నును చెల్లించాల్సి ఉంటుంది. నేటి నుంచి దేశంలో నాణ్యతలేని పాదరక్షల తయారీ, విక్రయాలను కేంద్రప్రభుత్వం నిషేధించింది. ఈ క్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసిఒ) అమలు చేయాలని పాదరక్షల యూనిట్లను ప్రభుత్వం ఆదేశించింది. దీని కింద పాదరక్షల కంపెనీలకు క్యూసిఒ తప్పనిసరి చేయబడింది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా తాజా మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇకపై కంపెనీలు ఈ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చెప్పులు, బూట్లు వంటివి తయారు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం 27 పాదరక్షల ఉత్పత్తులను క్యూసిఒ పరిధిలో ప్రవేశపెట్టారు.




## బాహుబలిగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు..

**ముంబై, జూన్ 30:** భారతదేశంలో దిగ్గజ బ్యాంకుగా కొనసాగుతున్న ప్రైవేట్ రుణ దాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు. హెచ్‌డిఎఫ్‌సి-హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కలయికతో ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద బ్యాంకుగా అవతరిస్తోంది. విలీనం పూర్తైన తర్వాత స్వదేశీ కంపెనీ మొట్టమొదటిసారిగా ప్రపంచంలోని అత్యంత విలువైన బ్యాంకుల్లో ర్యాంక్‌ను పొందుతుంది. అమెరికా, చైనాలకు చెందిన బ్యాంకుల సరసన నిలిచి కొత్త చరిత్ర సృష్టించింది. 172 బిలియన్ డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్‌తో జెపి మోర్గాన్, కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా, బ్యాంకు ఆఫ్ అమెరికా తర్వాత నిలిచింది. హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్ప్‌ను తాజా చర్యతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ తనలో విలీనం చేసుకుంటోంది. ఇది అధికారికంగా జులై 1, 2023 అంటే నేటి నుంచే అమల్లోకి వస్తోంది. అంటే నేటి నుంచి రెండూ కలిపి ఒక్కటే కంపెనీగా కొనసాగను న్నాయి. రెండు కంపెనీలు కలిసిన తర్వాత ఏర్పడే కొత్త హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంటిటీకి దాదాపు కోటి 20 లక్షల మంది కస్టమర్లు ఉండనున్నారు. ఇది మొత్తం జర్మనీ జనాభా కంటే ఎక్కువని తెలుస్తోంది. దీంతో బ్రాంచ్ నెట్‌వర్క్ సంఖ్య 8,300కి, ఉద్యోగుల సంఖ్య 1,77,000 కంటే ఎక్కువకు చేరుకోనుంది. ప్రస్తుతం విలీనం వల్ల బ్యాంకు కస్టమర్ల సంఖ్య పెరగవచ్చని తెలుస్తోంది. ఈ కలయిక సమీప భవిష్యత్తులో బ్యాంకు స్టాక్ పెరుగుదలకు దారితీయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాబోయే నాలుగేళ్లలో శాఖలను రెట్టింపు చేయడం ద్వారా 18-20 శాతం వృద్ధిని సాధించాలని ప్రైవేట్ బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది. హెచ్‌డిఎఫ్‌సి వంటి విజయవంతమైన ప్రైవేట్ బ్యాంకులు దేశంలో బ్యాంకుల జాతీయీకరణ వెనక తప్పును నిరూపించాయి. ప్రస్తుతం ప్రైవేటీకరణపై ప్రభుత్వం కాస్త నిదానంగా వ్యవహరిస్తోంది.




## మహారాష్ట్రలో 'గొగోరో' భారీ పెట్టుబడులు

**ముంబై, జూన్ 30:** మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ కంపెనీ 'గొగోరో' భారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ ఒప్పందంలో భాగంగా బ్యాటరీ స్వాప్ స్టేషన్‌లను ఏర్పాటు చేసేందుకు 'అల్ట్రా మెగా ప్రాజెక్ట్' ప్రారంభించనుంది. దీని కోసం దాదాపు 1.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు తెలిసింది. అల్ట్రా మెగా ప్రాజెక్ట్‌లో భాగంగా కంపెనీ ఈ యేడాది చివరి నాటికి రాష్ట్రంలో ఓపెన్ అండ్ యాక్సెస్ చేయగల బ్యాటరీ మార్పిడి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. దీనికి మహారాష్ట్ర రాష్ట్ర మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది.




దేశంలో ఎలక్ట్రిక్ వాహన వినియోగంలో రాష్ట్రం అగ్రగామిగా కావాలనే లక్ష్యంతో ఈ ఒప్పందం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీని ద్వారా దాదాపు 10వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న చాలా ఎలక్ట్రిక్ వెహికల్స్ రిమూవబుల్ బ్యాటరీ కలిగి ఉన్నాయి. కావున ఛార్జింగ్ సమయాన్ని ఆదా చేయడానికి స్వాపబుల్ స్మార్ట్ బ్యాటరీ స్టేషన్‌లు చాలా సహాయ పడతాయి. ఇది ఎలక్ట్రిక్ వాహన వినియోగాన్ని పెంచడంలో కూడా సహాయపడే అవకాశం ఉందని భావిస్తున్నాయి. తైవాన్‌లో మల్టిపుల్ వెహికల్ తయారీదారులకు మద్దతు ఇచ్చే ఓపెన్ బ్యాటరీ స్వాపింగ్ నెట్‌వర్క్‌ను గొగోరో విజయవంతంగా అమలుచేసింది. ఇప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వంతో చేతులు కలిపి భారతదేశంలో కూడా తన ఉనికిని చాటుకోనుంది.

# వాణిజ్యం

## ఆన్‌లైన్ షాపింగ్‌లో నంబర్ వన్ బెంగళూరు

**బెంగళూరు, జూన్ 30:** భారత్‌లో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య బాగా పెరిగింది. అయితే మన ఐటి హబ్ బెంగళూరు వాసులు దీనిలో ముందున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫాం అమెజాన్‌లో అత్యధిక సమయం గడిపే నగరాల జాబితాలో బెంగళూరు అగ్ర స్థానంలో నిలిచింది. ఆన్‌లైన్ షాపింగ్‌లో సైబర్ మీడియా రీసెర్చ్ ఆసక్తికరమైన విషయాలు వెల్లడించింది. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే బెంగళూరు వాసులే అమెజాన్‌లో అధిక సమయం వెచ్చిస్తున్నారని పేర్కొంది. ఈ నగర ప్రజలు సగటున వారానికి నాలుగు గంటల రెండు నిమిషాలు దీనికి కేటాయిస్తున్నారని తన పరిశోధన ద్వారా వెల్లడించింది. ఇక ద్వితీయ శ్రేణి నగరాల విషయానికి వస్తే గౌహతి, కోయంబత్తూర్, లఖ్‌నవు నగరవాసులు కూడా ఆన్‌లైన్ షాపింగ్‌కు అధిక సమయం వెచ్చిస్తున్నారు. వీరు సగటున రెండు గంటల 25 నిమిషాలు గడుపుతున్నారు. ఈ సమయంలో వారు తమ ఆదాయంలో 16శాతం వరకు ఇక్కడ ఖర్చు చేస్తున్నట్లు తేలింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, టాటా, రిలయన్స్ ప్లాట్‌ఫాం లు ఆన్‌లైన్ షాపింగ్‌లో కీలక పాత్ర పోషిస్తున్నా యి. ఇక ఎక్కువ సంఖ్యలో వినియోగదారులను పెంచు కోవడంలో అమెజాన్ ముందంజలో ఉన్న ట్లు ఒక నివేదిక వెల్లడించింది. తర్వాత స్థానం లో ఫ్లిప్‌కార్ట్ నిలిచింది. మహిళా వ్యాపారవేత్తల తో సహా ఇతరులూ ఇ-కామర్స్ సైట్లు, యాప్స్‌లో యేడాదికి సుమారు 149 గంటలు వెచ్చిస్తున్న ట్లు తెలిపింది. వీరిలో 29శాతం మంది ఆన్‌లైన్‌లో రూ.15వేల నుంచి 20వేల ధరల శ్రేణిలో స్మార్ట్‌ఫోన్‌లు కొనుగోలు చేస్తున్నారు. టైర్-2 నగరాల్లోని ప్రజలు గత ఆరు నెలల్లో సగటున రూ.20,100 ఆన్‌లైన్ షాపింగ్‌కే ఖర్చు చేస్తుంటే, టైర్-1 నగరాల్లోని కొనుగోలుదారులు రూ.21,700 ఖర్చు చేస్తున్నారు. ఇక ఉత్పత్తుల విషయానికి వస్తే, దుస్తులు, యాక్సెసరీస్‌ను ఎక్కువ మంది ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ మూడో స్థానంలో నిలిచాయి. ఇక ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో స్మార్ట్‌ఫోన్లు, హెడ్‌ఫోన్లు, స్మార్ట్ బ్యాండ్స్ ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. విద్యుత్తు ఉపకరణాలు ఎక్కువగా కొంటున్న నగరాల్లో నాగ్‌పూర్ మొదటి స్థానంలో ఉంది.



## ట్విట్టర్‌కు రూ.50 లక్షల జరిమానా

**బెంగళూరు, జూన్ 30:** కర్ణాటక హైకోర్టులో ట్విట్టర్ సంస్థకు షాక్ తగిలింది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ట్విట్టర్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరిం చింది. కొన్ని ఖాతాలను నిలిపివేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తూ ట్విట్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ కొట్టివేసింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా సోషల్ మీడియా సంస్థ కోర్టును ఆశ్రయించిందని న్యాయమూర్తి కృష్ణ దీక్షిత్ అన్నారు. ఇందుకు ట్విట్టర్‌పై రూ.50 లక్షలు విధించారు. 45 రోజుల్లోగా కర్ణాటక లీగల్ సెల్ సర్వీసెస్‌కు ఈ మొత్తం చెల్లించాలని కోర్టు ట్విట్టర్‌ను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎటువంటి వివరణను ట్విట్టర్ సంస్థ ఇవ్వలేదని న్యాయమూర్తి దీక్షిత్ తెలిపారు. తన తీర్పులో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను సమర్థించారు. ట్వీట్లను, అకౌంట్లను బ్లాక్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.